S TV SAMAYAM

epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుక.. మన పత్రిక

తెలుగు దినపత్రిక



విలేకరులు కావలెను

ఫోన్ నెం : 99483 13985/ 89789 80131



సంపుటి: 18 | సంచిక: 343 | ఎడిటర్ : విక్రం కుమార్ | బుధవారం 27 ఆగస్టు 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 12 | వెల:రూ.5 |




## భారత ఎగుమతులపై 50శాతం సుంకాలు

### సవాళ్లకు సిద్ధంగా ఉన్నామన్న ఆర్‌బీఐ

### నేటి నుంచే అమల్లోకి రానున్న ట్రంప్ ఆదేశాలు

అమెరికాలోని డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం భారతదేశం నుండి దిగుమతి చేసుకునే అనేక వస్తువులపై 50 శాతం కొత్త సుంకం విధిస్తూ అధికారిక నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ టారిఫ్ ఆగస్టు 27, 2025 అర్ధరాత్రి 12:01 నుండి అమల్లోకి రానుందని యుఎస్ అధికారిక నోటీసు విడుదల చేసింది. కాగా రష్యా నుండి చమురు కొనుగోలు చేయడం ద్వారా భారత్ ఉక్రెయిన్ యుద్ధంలో మాస్కోకు పరోక్షంగా ఆర్థిక సహాయం అందిస్తున్నదని అమెరికా ఆరోపణలు గుప్పిస్తున్న సంగతి విదితమే. 2





## వినాయక చవితి శుభాకాంక్షలు



పాఠకులు, ప్రకటనకర్తలు, శ్రేయోభిలాషులకు వినాయక చవితి శుభాకాంక్షలు. పండుగ సందర్భంగా నేడు మా కార్యాలయానికి సెలవు. గురువారం పత్రిక వెలువడదు. పునర్దర్శనం శుక్రవారం.

- చీఫ్ ఎడిటర్

# స్థానిక ఎన్నికలకు కసరత్తు

వచ్చే నెల 2న ఓటర్ల తుది జాబితా విడుదల

పోలింగ్ కేంద్రాలు, నిర్వహణపై ఆదేశాలు

28లోపు ముసాయిదా జాబితా ప్రకటన



**హైదరాబాద్, ఆగస్ట్ 26:** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తును ముమ్మరం చేసింది. అందులో భాగంగా మంగళవారం గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం పోలింగ్ కేంద్రాలు, తుది ఓటర్ల జాబితా విడుదలకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆ క్రమంలో నోటిపై చేయబడిన అన్ని గ్రామ పంచాయతీల్లోని ఫోటో ఓటర్ల జాబితాను తయారు చేసి ప్రచురించాలని పంచాయతీ అధికారులను రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. గ్రామ పంచాయతీల ఓటర్ల జాబితా తయారీ ప్రచురణ కోసం షెడ్యూల్ సైతం విడుదల చేసింది. ఆగస్టు 28వ తేదీ లోపు గ్రామ పంచాయతీల ముసాయిదా ఓటర్ల జాబితా తయారీ చేసి గ్రామ పంచాయతీ, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వార్డుల

మిగతా 2 లో



# సకాలంలో రుణాలివ్వకపోతే ఎలా?

## బ్యాంకర్లు కాలానుగుణంగా మారాలి

- రుణ దరఖాస్తులను త్వరితగతిన ఆమోదించాలి
- బలహీన వర్గాలకు బాసటగా బ్యాంకులు ఉండాలి
- నైపుణ్యాభివృద్ధి కోసం ఆర్థిక తోడ్పాటునివ్వండి
- ఎస్ఎల్బీసీ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

**అమరావతి:** "ఖరీఫ్ సీజన్ ఇప్పటికే సగం గడిచిపోయింది. ఈ పాటికే రైతులకు రుణాలు ఇవ్వాల్సి ఉంటుంది. సీజన్ ఆఖరులో రుణాలు ఇవ్వటం వల్ల రైతులకు ఎలాంటి ఉపయోగం ఉండదు. ప్రస్తుతం ప్రపంచం అంతా వేగంగా మారిపోతోంది. బ్యాంకర్లూ మారాలి" అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో 232వ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశం

మిగతా 5 లో

## అత్యాచార నిందితుడికి 51ఏళ్ల జైలు

- నల్లగొండ పోక్సో కోర్టు సంచలన తీర్పు
- బాధితురాలికి 7 లక్షల పరిహారానికి ఆదేశం
- బలమైన సాక్ష్యాధారాలు దాఖలు చేసిన పోలీసులు

2



## 30 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

- కాళేశ్వరం కమిషన్‌పై చర్చించే అవకాశం
- 29వ తేదీన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం
- స్థానిక ఎన్నికల నిర్వహణపై కీలక నిర్ణయం

2



## ఏపీఎస్ఆర్టీసీలో పదోన్నతులకు సీఎం గ్రీన్ సిగ్నల్

5

## నన్ను ఫుట్ బాల్ ఆడుకుంటున్నారు

### బీజేపీ సంస్థాగత కార్యదర్శికి ఫుట్‌బాల్ ఇచ్చి ఎంపీ కొండా నిరసన

2



బీజేపీ ఆఫీసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. బీజేపీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జి చంద్రశేఖర్ తివారికి చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఫుట్ బాల్ ను గిఫ్ట్ గా పంపి వినూత్న రీతిలో నిరసన తెలిపారు. పార్టీలో తనను ఫుట్ బాల్ ఆడుకుంటున్నారని ఆవేదనన వ్యక్తం చేశారు.

## తిరుమల పవిత్రతలో రాజీలేదు



### భూమన తీరుపై మండిపడ్డ టిటిడి చైర్మన్

తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను కాపాడేందుకు చిత్తశుద్ధితో పని చేస్తున్నామని టిటిడి చైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. ముంతాజ్ హోటల్ వ్యవహారంపై ఆయన మాట్లాడారు. 3

## వర్షాలు.. విషాదాలు..

- క్లౌడ్‌బరస్ట్‌తో కశ్మీర్‌లో నలుగురు మృతి
- ఛత్తీస్‌గఢ్‌లో వరదల్లో కొట్టుకపోయిన నలుగురు
- కొండచరియలు విరిగిఐదుగురు దుర్మరణం

వివరాలు లోపలి పేజీల్లో

## మాది దేవుళ్ల పార్టీ

### కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రావడం కల్ల



- ఇచ్చిన హామీలు నిలుపుకోలేక నానా తంటాలు
- ఓట్ చోరీ అంటూ ప్రజలను అవమానిస్తున్న కాంగ్రెస్
- ఓట్ చోరీ జరిగితే బిజెపి 16 సీట్లు గెలిచేది
- టీపీసీసీ చీఫ్ వ్యాఖ్యలకు బండి సంజయ్ కౌంటర్

3



5

## ఆమె ఓ అవినీతి అనకొండ

డబ్బు సంపాదనే ధ్యేయంగా పరిపాలన

ఓ ఐఎఎస్ అధికారి అంటూ భూమన వీడియో



## 30 నుంచి అసెంబ్లీ సమావేశాలు

### కాళేశ్వరం కమిషన్‌పై చర్చించే అవకాశం

**హైదరాబాద్, ఆగస్టు 26 :** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఆగస్టు 30వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. అంతకు ముందు రోజు అంటే 29వ తేదీన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నిర్వహించనున్నారు. ఈ కేబినెట్ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. అలాగే బిసి రిజర్వేషన్లపై ఎలా ముందుకు వెళ్లాలన్న అంశంపై మరోమారు చర్చించే అవకాశం ఉంది. అసెంబ్లీ సమావేశాల్లో కాళేశ్వరం కమిషన్ నివేదికపై చర్చించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు- తెలుస్తోంది. ఈ సమావేశాల్లోనే సభ్యులందరికీ కమిషన్ రిపోర్ట్‌ను ప్రభుత్వం అందించనుంది. కాగా, అసెంబ్లీ సమావేశాలు 5 రోజుల పాటు- నిర్వహించే అవకాశం ఉన్నట్లు- తెలుస్తోంది. అయితే దీనిపై అధికార ప్రకటన వెలువడాల్సి ఉంది.

## అత్యాచార నిందితుడికి 51 ఏళ్ల జైలుశిక్ష

### పోక్సో కేసులో నల్లగొండ కోర్టు సంచలన తీర్పు

**నల్గొండ, ఆగస్ట్ 26:** బాలికపై అత్యాచారం కేసులో నల్గొండ పోక్సో కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. నిందితుడికి 51 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ కోర్టు ఇన్‌ఛార్జి జడ్జి రోజారమణి తీర్పు వెలువరించారు. బాలికపై అత్యాచారానికి పాల్పడ్డాడన్న ఆరోపణలపై 2021లో తిప్పర్తి పీఎస్‌లో మహ్మద్ ఖయ్యూమ్ అనే వ్యక్తిపై పోక్సో కేసు నమోదైంది. 2022 నుంచి జిల్లా కోర్టులో వాదనలు కొనసాగగా.. తాజాగా తీర్పు వెల్లడైంది. అంతేకాదు.. 85 వేలు జరిమానా విధిస్తూ బాధితురాలికి 7 లక్షల పరిహారం అందించాలని నల్గొండ జిల్లా కోర్టు ఆదేశించింది. నల్గొండ జిల్లా తిప్పర్తి మండలానికి చెందిన బాలికపై అత్యాచారం చేసిన కేసులో నిందితుడు ఖయ్యూంకి ఈ కఠిన కారాగార శిక్షను కోర్టు విధించింది. తిప్పర్తి గ్రామం, మండలానికి చెందిన నిందితుడు ఖయ్యూంను ఎస్సీ ఎస్టీ కోర్ట్ జడ్జి రోజా రమణి దోషిగా తేల్చారు. నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి ఆధ్వర్యంలో బలమైన సాక్ష్యాధారాలను తిప్పర్తి ఎస్ఐ శంకర్ దాఖలు చేశారు. జడ్జి రోజా రమణి ఈ తరహా తీర్పును వెలువరించడం ఈ నెలలో ఇది రెండోసారి. బాలికను అత్యాచారం చంపేసిన వ్యక్తికి నల్గొండ పోక్సో కోర్టు ఉరి శిక్ష విధిస్తూ సంచలన తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. 2013లో ఈ ఘటన జరిగింది. నల్గొండ హైదర్ఖాన్ గూడలోని ఓ ఇంట్లో ఒంటరిగా ఉన్న 11 ఏండ్ల బాలికపై మాన్యం చెల్కకు చెందిన మహ్మద్ ముక్రం అత్యాచారం చేశాడు. రేప్ చేసిన విషయం ఎక్కడ బయటపడుతుందో అన్న భయంతో బాలిక మెడకు చున్నీ బిగించి హత్య చేశాడు. తర్వాత డెడ్ బాడీని డ్రైనేజీలో పడేశాడు. ఈ ఘటన 2013, ఏప్రిల్ 28న జరిగింది. బాలిక కనిపించకపోవడంతో పేరెంట్స్ నల్గొండ వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశాక విచారించిన పోలీసులు.. 2015లో చార్జిషీట్ దాఖలు చేశారు. పదేండ్ల పాటు సుదీర్ఘ వాదనలు, వాయిదాలు కొనసాగాయి. నిందితుడు ముక్రంను పోక్సో కోర్టు దోషిగా తేల్చింది. దీంతో నిందితుడు ముక్రంకు ఉరిశిక్ష విధిస్తూ పోక్సో కోర్టు ఇన్‌చార్జి జడ్జి జస్టిస్ రోజా రమణి తీర్పు వెలువరించారు. దీంతో పాటు రూ.1.10 లక్షల జరిమానా విధించారు. బాలిక ఫ్యామిలీకి 10 లక్షలు పరిహారం అందించాలని తీర్పులో పేర్కొన్నారు.

## గవర్నర్లకు విచక్షణాధికారం

### ఆర్థిక బిల్లులును కూడా అడ్డుకోవచ్చు

### ఇది సమస్యాత్మ అంశమని సుప్రీం అభిప్రాయం

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 26:** గవర్నర్ అధికారాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఆర్టికల్ 200 ప్రకారం బిల్లులను ఆపే అధికారం గవర్నర్‌కు ఉంటే.. మనీ బిల్లులను ఆపే అధికారం కూడా గవర్నర్‌కు ఉంటుందని అత్యున్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. ఈ అంశం కొంత సమస్యాత్మకమనేనని రాజ్యాంగ ధర్మాసనం పేర్కొంది. బిల్లులకు గవర్నర్లు ఆమోదం ఇవ్వకుండా వీటో చేస్తే.. వారు మనీ బిల్లులను కూడా అడ్డుకోవచ్చని అభిప్రాయం వ్యక్తం చేసింది. సుప్రీం ధర్మాసనం అభిప్రాయంతో సీనియర్ న్యాయవాది హరీష్ సాల్వే ఏకీభవించారు. బిల్లుల ఆమోదం అంశంలో గవర్నర్లు, రాష్ట్రపతికి కాలపరిమితి విధించడంపై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం విచారణ జరుపుతోంది. బిల్లులను 3 నెలల గడువులోగా గవర్నర్లు, రాష్ట్రపతి ఆమోదించాలంటూ గతంలో జస్టిస్ పార్థీవాలా ధర్మాసనం ఇచ్చిన తీర్పుపై దుమారం రేగింది. దీంతో రాష్ట్రపతి దౌపది ముర్ము 12 సందేహాలను లేవనెత్తారు. రాజ్యాంగంలో లేని అధికారాలపై సుప్రీంకోర్టు తీర్పులు ఎలా ఇవ్వగలదని అపెక్స్ కోర్టుకు 12 ప్రశ్నలతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము లేఖ రాశారు. ఈ నేపథ్యంలో సీజైఐ బీఆర్ గవాయ్, న్యాయమూర్తులు సూర్యకాంత్, విక్రమ్‌నాథ్, పీఎస్ నరసింహా, ఏఎస్ చందూర్‌కర్‌తో కూడిన రాజ్యాంగ ధర్మసనం మంగళవారం నాడు విచారణ జరుపుతోంది.

## నన్ను ఫుట్ బాల్ ఆడుకుంటున్నారు

### బీజేపీ సంస్థాగత కార్యదర్శికి ఫుట్‌బాల్ ఇచ్చి ఎంపీ కొండా నిరసన



**హైదరాబాద్, ఆగస్ట్ 26:** తెలంగాణలో బీజేపీ వ్యవహారంపై ఆ పార్టీ చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. తనను ఫుట్ బాల్ లా ఆడుకుంటున్నారని నిరసన తెలిపారు. ఇందుకు అనుగుణంగా బీజేపీ రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారీకి కానుకగా ఫుట్‌బాల్ ఇచ్చి నిరసన తెలిపారు. రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో పార్టీ వ్యవహారంపై విశ్వేశ్వర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీలో తనను ఫుట్‌బాల్ ఆడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రశేఖర్ తివారీని కలిస్తే.. రామచందర్ రావును కలవమంటున్నారు. రామచందర్‌రావును కలిస్తే.. అభయ్ పాటిల్‌ను కలవమంటున్నారు. ఒకరిని కలిస్తే మరొకరి పేరు చెబుతున్నారని మండిపడ్డారు. జిల్లా అధ్యక్షుల తీరు, పార్టీ కార్యక్రమాల్లో సమన్వయ లోపంపై తన అసంతృప్తిని వ్యక్తం చేశారు.

# స్థానిక ఎన్నికలకు ఈసీ కసరత్తు

మొదటి పేజీ తరువాయి




వారీగా ఓటర్ల జాబితాలను ప్రదర్శించాలని జారీ చేసిన నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది. ఇక ఆ మరునాడే.. అంటే ఆగస్టు 29వ తేదీన ఎంపీడీవోల ద్వారా మండల స్థాయిలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించనున్నారు. ఆగస్టు 30వ తేదీన ఓటర్ల జాబితాపై అభ్యంతరాల స్వీకరిస్తామని ఎన్నికల సంఘం వెల్లడించింది. అలాగే ఆగస్టు 31వ తేదీన జిల్లా పంచాయతీ అధికారి గ్రామ పంచాయతీల వార్డుల వారీగా ఫోటో ఓటర్ల తుది జాబితాలను ప్రచురణకు ఆదేశించింది. ఇదిలావుంటే తెలంగాణ కేబినెట్ సమావేశం ఆగస్టు 29న మద్యాహ్నం 3:30గంటలకు జరగనుంది. సెక్రటేరియట్‌లో సీఎం రేవంత్ అధ్యక్షతన ఈ భేటీ జరగనుంది. బీసీ రిజర్వేషన్లు, అసెంబ్లీ సమావేశాల తేదీ ఖరారు, సర్పంచ్ ఎన్నికలు, కాళేశ్వరం నివేదికపై ప్రధానంగా ఈ భేటీ-లో చర్చించనున్నారు. ముఖ్యంగా అందరు ఎదురు చూస్తోన్న పంచాయతీ ఎన్నికల నిర్వాహణపై ఈ కేబినెట్ భేటీలో క్లారిటీ రానుంది. సెప్టెంబర్ 30 లోపు పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పంచాయతీ ఎన్నికలపై స్పష్టత కోసం అందరూ ఎదురుచూస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లు, పంచాయతీ రాజ్ చట్ట సవరణ ఆర్డినెన్స్ కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉండటంతో రిజర్వేషన్లపై ఇప్పటికే న్యాయ నిపుణుల సలహా తీసుకుంది సబ్ కమిటీ. ఆగస్టు 28 లోపు ప్రభుత్వానికి రిపోర్ట్ ఇవ్వనుంది. సబ్ కమిటీ- ఇచ్చే నివేదికపై కేబినెట్ లో చర్చించి.. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లపై నిర్ణయం తీసుకోనుంది.

## బీహార్‌లో రాహుల్ ఓటర్ అధికార యాత్ర

### సీఎం రేవంత్, డిప్యూటీ భట్టి, మంత్రులు హాజరు



**పాట్నా, ఆగస్ట్ 26:** బీహార్‌లో ఓటర్ అధికార యాత్ర తిరిగి ప్రారంభమైంది. మంగళవారం బీహార్‌లోని సుపాల్‌లో సాగుతున్న ఓటర్ అధికార్ యాత్రలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీతో కలసి ప్రియాంకగాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సహా పలువురు మంత్రులు ఈ యాత్రలో పాల్గొన్నారు. ఆర్జేడీనేత తేజస్వి యాదవ్, ఇండియా బ్లాక్‌కు చెందిన ఇతర ప్రతినిధులతో పాటు నేతలంతా కారు పైకప్పుపై కూర్చుని ప్రజలకు అభివాదం చేశారు. ఒకరోజు విరామం తీసుకున్న వోట్ అధికార్ యాత్ర మంగళవారం తిరిగి ప్రారంభమైంది. ఆదివారం అరారియాలో జరిగిన విలేకరుల సమావేశంలో రాహుల్ గాంధీమాట్లాడుతూ.. బీహార్‌లోని అన్ని భారత కూటమి నియోజకవర్గాలు రాబోయే అసెంబ్లీ ఎన్నికల కోసం ఐక్యంగా పనిచేస్తున్నాయన్నారు. మంచి ఫలితాలుంటాయని చెప్పారు. ప్రతిపక్ష కూటమిలోని అన్ని నియోజకవర్గాలు ఐక్యంగా పనిచేస్తున్నాయి. మేం సైద్ధాంతికంగా,రాజకీయంగా కలుపుకుపోతున్నామన్నారు. పరస్పరం ఒకరినొకరు గౌరవించుకుంటూ పోతున్నామన్నారు. బీహార్ ఎన్నికల సందర్భంగా ఇండియా కూటమి త్వరలో మేనిఫెస్టోను విడుదల చేస్తుందని రాహుల్ అన్నారు.

## వైష్ణోదేవి యాత్ర నిలిపివేత

### కొండచరియలు విరిగి ఐదుగురు దుర్మరణం

**జమ్మూ, ఆగస్ట్ 26:** భారీ వర్షాలు మాతా వైష్ణోదేవి యాత్రకు ఆటంకంగా నిలిచాయి. సోమవారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండటంతో వైష్ణోదేవి యాత్రను అధికారులు తాత్కాలికంగా నిలిపివేశారు. తొలుత తీవ్రమైన వర్షపాతం కారణంగా హిమకోటి మార్గాన్ని మూసివేశారని, వాతావరణ పరిస్థితిలో మార్పులేకపోవడంతో కొద్ది గంటల సేపు యాత్రను సస్పెండ్ చేయాలని శ్రీమాతా వైష్ణోదేవి ఆలయ బోర్డు నిర్ణయించిందని అధికారులు తెలిపారు. జమ్ముకశ్మీర్ రాష్ట్రంపై వరుణుడు ప్రతాపం చూపిస్తున్నాడు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు తీవ్రంగా కష్టాలు పడుతున్నారు. మంగళవారం కురిసిన వర్షాల కారణంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడు తున్నాయి. ప్రసిద్ధ వైష్ణోదేవి ఆలయానికి వెళ్లే మార్గంలోనూ కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ప్రమాదంలో ఐదుగురు మృతి చెందగా.. 14 మంది తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న రెస్క్యూ సిబ్బంది ఘటనాస్థలికి చేరుకున్నారు. వైష్ణోదేవి ఆలయానికి వెళ్లే మార్గాన్ని మూసివేశారు. ఘటనస్థలిలో అధికారులు సహాయకచర్యలు చేపట్టారు. ఘటనలో గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.



## జగన్ అక్రమాస్తుల కేసులో వాన్‌పిక్‌కు చుక్కెదురు

### ఛార్జిషీటులో పేరును తొలగించాలన్న పిటిషన్ కొట్టివేత

**హైదరాబాద్,ఆగస్ట్26(ఆర్ఎన్ఎ):** జగన్ అక్రమాస్తుల కేసులో సీబీఐ ఛార్జ్‌షీట్ నుంచి తమ సంస్థ పేరును తొలగించాలంటూ వాన్‌పిక్ దాఖలు చేసిన పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. గతంలో వాన్‌పిక్ పేరును సీబీఐ తన ఛార్జ్‌షీట్‌లో చేర్చింది. ప్రస్తుతం ఈ కేసు నాంపల్లి సీబీఐ కోర్టులో విచారణలో ఉంది. అయితే, 2022 జులైలో వాన్‌పిక్ ప్రాజెక్ట్ పిటిషన్‌ను హైకోర్టు అనుమతించింది. ఉన్నత న్యాయస్థానం ఉత్తర్వులను సుప్రీంకోర్టులో సీబీఐ సవాల్ చేసింది. తమ వాదనలను పరిగణనలోకి తీసుకోకుండా వాన్‌పిక్ ప్రాజెక్ట్ పిటిషన్‌ను అనుమతించారని వాదించింది. సీబీఐ వాదనలను పరిగణనలోకి తీసుకున్న సర్వోన్నత న్యాయస్థానం మరోసారి పిటిషన్‌ను విచారించాలని హైకోర్టును ఆదేశించింది. ఈ నేపథ్యంలో మరోసారి వాన్‌పిక్ ప్రాజెక్టుపై వాదనలు విన్న ఉన్నత న్యాయస్థానం.. పిటిషన్‌ను కొట్టివేసింది.

## బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం



**హైదరాబాద్, ఆగస్ట్ 26:** ఉపరితల ఆవర్తన ప్రభావంతో వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడినట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉపరితల ఆవర్తనం పశ్చిమ వాయువ్య దిశలో కదిలి ఉత్తర ఒడిశా దాని సమీపంలోని చత్తీస్‌గఢ్‌ల మీదుగా కదిలే అవకాశం ఉందని పేర్కొంది. రాబోయే రెండు రోజుల్లో అల్పపీడనం మరింత బలపడే అవకాశం ఉందని వివరించింది. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్ లో భారీ వర్షాలు కురువనున్నాయి. శ్రీకాకుళం, విజయనగరం, అనకాపల్లి, విశాఖ, అల్లూరి జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురువనున్నాయి. కాకినాడ, పోలవరం, ఏలూరులో భారీ వర్షాలు, ఉత్తర కోస్తాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు.

## భారత ఎగుమతులపై 50శాతం సుంకాలు

### నేటి నుంచే అమల్లోకిరానున్న ట్రంప్ ఆదేశాలు

### సవాళ్లకు సిద్ధంగా ఉన్నామన్న ఆర్‌బిఐ

**వాషింగ్టన్, ఆగస్ట్ 26:** భారతీయ ఎగుమతులపై 50 శాతం సుంకాలు బుధవారం నుంచి అమల్లోకి రానున్నాయి. ఇప్పటికే 25 శాతం సుంకాలు విధించిన ట్రంప్ సర్కార్.. రష్యా చమురు కొనుగోళ్లను సాకుగా చూపి భారత్‌పై మరో 25 శాతం టారీఫ్‌లు విధించిన విషయం తెలిసిందే. ఆగస్టు 6న ఈ ఎగ్జిటీవ్ ఆర్డర్‌పై 14329పై సంతకం చేసిన ట్రంప్..ఈ నెల 27 నుంచి 50 శాతం టారీఫ్‌లు అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు. దీంతో తాజాగా 25 అదనపు సుంకాలపై అమెరికా అధికారికంగా బహిరంగ నోటీసులు జారీ చేసింది. భారత్ నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై కొత్త సుంకాలు ఆగస్టు 27 తెల్లవారుజాము 12.01 గంటల నుంచే అమల్లోకి వస్తాయని యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ ద్వారా హోమ్‌లాండ్ ఆఫ్ సెక్యూరిటీ విడుదల చేసిన నోటీసుల్లో పేర్కొంది. ఇదిలావుంటే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై విధించిన అధిక సుంకాల్లో మొత్తం ఎగుమతిదారుల గుండెల్లో రైళ్లు పరుగెడుతుంటే.. ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా మాత్రం టారిఫ్‌ల ప్రభావంపై మాట్లాడారు.



యుఎస్ విధించిన 50 శాతం టారిఫ్‌లు ఆగస్టు 27 నుంచి అమల్లోకి రానున్నాయి. యుఎస్ టారిఫ్‌లు దేశీయ ఆర్థిక వృద్ధిని ప్రభావితం చేస్తే ఆర్‌బిఐ తగిన విధాన చర్యలతో స్పందిస్తుందన్నారు. మేము బ్యాంకింగ్ రంగానికి తగినంత నగదు లభ్యతను అందించాము. ముఖ్యంగా ఎక్కువగా ప్రభావితమైన రంగాలకు మద్దతును ఇవ్వడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాము. ఆర్‌బిఐ ద్రవ్యోల్బణాన్ని నియంత్రిస్తూనే మరోవైపు ఆర్థిక వృద్ధిపై దృష్టి కోల్పోలేదని మల్హోత్ర అన్నారు.భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని మల్హోత్ర ఆశాభావం వ్యక్తం చేశారు. భారత్ వద్ద ఇప్పటికే 695 బిలియన్ డాలర్ల విదేశీ మారకద్రవ్య నిల్వలు ఉన్నాయని.. ఇవి 11 నెలల విదేశీ వాణిజ్యానికి సరిపోతాయన్నారు. సుంకాల మొత్తం ప్రభావం తక్కువగా ఉంటు-ందని మల్హోత్ర తెలిపారు. అయితే.. రత్నాలు, ఆభరణాలు, -టె-క్స్-టైల్స్, దుస్తులు, ఎంఎస్ఎంఇ రంగాలపై కొంత ప్రభావం ఉండవచ్చన్నారు. ప్రభుత్వం ఉచిత వాణిజ్య ఒప్పందాలపై కూడా దృష్టి సారిస్తోందన్నారు. వృద్ధికి తమ వంతుగా ఇప్పటికే రెపోరేటు-ను 100 బేసిస్ పాయింట్లు- తగ్గించిందని గుర్తు చేశారు. అభివృద్ధికి అడ్డంకిగా ఉన్న అంశాలను అధిగమించేందుకు తీవ్రస్థాయిలో కృషి చేస్తున్నామన్నారు. బ్యాంక్ రుణాలను విస్తరించేందుకు అవసరమైన చర్యలను తాము పరిశీలిస్తున్నామన్నారు. పెట్టుబడుల సైకిల్‌ను సృష్టించేందుకు వీలుగా కార్పొరేట్‌లు, బ్యాంక్‌లు ఓ తాటి పైకి వచ్చి పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. అప్పుడే దేశాభివృద్ధి ముందు కెళ్తుందని మల్హోత్ర అన్నారు. ధరల స్థిరీకరణ, ఆర్థికవృద్దే లక్ష్యంగా ద్రవ్య పరపతి విధానం కొనసాగుతుం దన్నారు. స్థూలంగా భారత ఆర్థికవ్యవస్థ పునాదులు బలంగా ఉన్నాయన్నారు.

# మాది నిజంగానే దేవుళ్ల పార్టీ

- కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రావడం కల్ల
- హామీలు నిలుపుకోలేక నానా తంటాలు
- ప్రజలను అవమానిస్తున్న కాంగ్రెస్
- ఓట్ చోరీ జరిగితే బిజెపి 16 సీట్లు గెలిచేది
- టీపీసీసీ చీఫ్ వ్యాఖ్యలకు బండి కౌంటర్



**కరీంనగర్, ఆగస్ట్ 26 :** కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తే.. రాజకీయ సన్యాసం తీసుకుంటానని కాంగ్రెస్ ప్రభుత్వంపై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ వాగ్దానాలు అమలుకాలేదని, మోసపూరిత హామీలపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, ఆ పార్టీకి మళ్లీ అధికారం కలేనని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు ఏమయ్యాయో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ చెప్పాలని బండి సవాల్ చేశారు. మంగళవారం కరీంనగర్‌లో బండి సంజయ్ పర్యటించిన సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడారు. ఓట్ల చోరీ అంటూ కాంగ్రెస్ నేతలు చేస్తున్న ఆరోపణలు అర్ధరహితమని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. 30 ఏళ్లుగా తాను ప్రజాప్రతినిధిగా ఉన్నానని చెప్పారు. వార్డు మెంబర్ కానివాళ్లు కూడా విమర్శించడం సరికాదన్నారు. ఇటీవల టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ చేసిన ఆరోపణల నేపథ్యంలో బండి సంజయ్ స్పందించారు. దొంగ ఓట్లు అంటూ కాంగ్రెస్ నేతలు చేసే దుష్ప్రచారం ప్రజలను అవమానించడమేనని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పంచాయతీలకు ఒక్క పైసా అయినా ఇచ్చిందా? కేంద్రం నిధులు ఇస్తుందనే ఇప్పుడు స్థానిక ఎన్నికలు నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ నేతలు రాత్రిపూట యాత్రలు చేయడం ఏమిటో అర్థం కావడం లేదు. కరీంనగర్‌లో ప్రతి ఓటూ పరిశీలించి దొంగ ఓట్ల తీసేయాలి. రెండు చోట్ల ఓటు- వేయడం ఎవరికైనా సాధ్యమా?అవగాహన లేకుండా ఇష్టారీతిన మాట్లాడుతున్నారు. పీసీసీ అధ్యక్షుడు ఓట్ల చోరీ గురించి కాకుండా సీట్ల చోరీ గురించి మాట్లాడాలి. రొహింగ్యాల విషయంలో ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నారు. దేశం ముఖ్యమా? ఓటు- బ్యాంకు ముఖ్యమా? అప్పుడు భారత రాష్ట్ర సమితి.. ఇప్పుడు కాంగ్రెస్.. రెండూ అదే తరహా రాజకీయాలు చేస్తున్నాయని వి మర్శించారు. ప్రజలను కలవకుండా రాత్రి పూట యాత్రలు ఎందుకు చేస్తున్నారని నిలదీశారు. టీపీసీసీ చీఫ్ ఒక గజినీ.. ఆయనను ఎవరైనా గుర్తు పడతారా అని ప్రశ్నించారు. మహేష్ గౌడ్ వార్డు మెంబర్‌గా కూడా గెలిచావా అని బండి సంజయ్ నిలదీశారు. తెలంగాణలో ఓటు చోరీ జరిగితే.. కాంగ్రెస్ ఎనిమిది ఎంపీ సీట్లు కూడా తామే గెలిచే వాళ్లమని చెప్పుకొచ్చారు. ప్రజల ఓట్లతో మహేష్ గౌడ్ ఒక్కసారైనా గెలవాలని ఛాలెంజ్ చేశారు. కర్ణాటక, తెలంగాణలో మీరెలా గెలిచారని ప్రశ్నించారు. టీపీసీసీ చీఫ్ బీఆర్ఎస్ మనిషి అని షాకింగ్ కామెంట్స్ చేశారు. ఆయనకు సెక్యూరిటీ కావాలని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఓటు చోరీ జరిగిందని ప్రజలను మహేష్ గౌడ్ అవమానిస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతలే ఓట్ల బిచ్చగాళ్లు అని విమర్శించారు. టోపీలు పెట్టుకుని ఓట్ల కోసం వెళ్లేది కాంగ్రెస్ నేతలే అని ఆక్షేపించారు. రోహింగ్యాలు వచ్చింది కాంగ్రెస్ హయాంలోనేనని బండి సంజయ్ కుమార్ ఆరోపించారు. కేంద్రం నిధుల కోసమే ఇప్పుడు స్థానిక ఎన్నికలు జరుగుతాయని బండిసంజయ్ తెలిపారు. కాంగ్రెస్ పాలనలో పంచాయితీలకు ఒక్క పైసా ఇచ్చిందా? అని ప్రశ్నించారు. 6 గ్యారెంటీలపై ప్రజలు కొట్టేట్లు ఉన్నారని, కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తే రాజకీయ సన్యాసం చేస్తానని సవాల్ విసిరారు. కరీంనగర్ లో ఒక్కో మైనార్టీ ఇంట్లో 200 ఓట్లున్నాయని పేర్కొన్నారు. కర్ణాటక, తెలంగాణ, హిమాచల్‌లో అధికారం ఎలా వచ్చిందని బండి ప్రశ్నించారు. ఎన్నికలున్నా.. లేకున్నా హిందూ ధర్మం కోసం నిలబెడతాం అని స్పష్టం చేశారు. భైంసాలో హిందువుల ఇళ్లు తగలబెట్టినప్పుడు వాళ్లెక్కడికి వెళ్లారని నిలదీశారు. తమది దేవుళ్ల పార్టీ అని మీది బిచ్చపు బతుకు అని ఎద్దేవా చేశారు. సనాతన ధర్మం కోసం బిజెపి నిలబడుతుందని, యుపిఎ హయాంలోనే రోహింగ్యాలు దేశంలోకి వచ్చారని తెలిపారు. కరీంనగర్ లో హిందూ ఓటు ద్వారానే గెలిచానని బండి సంజయ్ స్పష్టం చేశారు.

## ఓట్ చోరీపై ఎందుకు చర్చించలేదు

**ఆధారాలు చూపినా ఎందుకు తిరస్కరించారు**

**కార్పోరేటర్ లాగా మాట్లాడుతున్న బండి సంజయ్**

**మండిపడ్డ ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి**



**హైదరాబాద్,ఆగస్ట్26:** ఓ కార్పొరేటర్ లా బిజెపి కేంద్రమంత్రి బండి సంజయ్ మాట్లాడుతున్నారని కాంగ్రెస్ ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. ఓటు చోరిపై పార్లమెంట్ లో చర్చకు పట్టుబట్టామని అన్నారు. బండి సంజయ్ వ్యాఖ్యలపై చామల కౌంటర్ ఇచ్చారు. ఓటు చోరీ జరగకపోతే చర్చ ఎందుకు జరపలేదని ప్రశ్నించారు. బిహార్ లో 65 లక్షల ఓట్లు తొలగించారని చెప్పారు. చర్చ జరిగితే ఎవరు దొంగ అనేది తెలుస్తుందని చామల కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఓటు చోరీ గురించి టీ పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ మాట్లాడితే దానికి సంబంధం లేకుండా బండి సంజయ్ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. లోక్‌సభ ప్రతిపక్ష నేత, ఎంపీ రాహుల్ గాంధీ ఓటు చోరీ మీద క్లియర్‌గా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారని గుర్తు చేశారు. బెంగళూరులో దొంగ ఓట్ల గురించి కూడా చెప్పామని పేర్కొన్నారు. దీనిపైన పార్లమెంట్లో చర్చ చేయాలని పట్టుపట్టామని చెప్పుకొచ్చారు. నిజంగా ఓటు చోరీ జరగకపోతే చర్చ జరపాలి కదా.. ఎందుకు జరపలేదని ఆయన ప్రశ్నించారు. మీరు కూడా హౌస్‌లోనే ఉన్నారు కదా అంటూ బండి సంజయ్‌ని నిలదీశారు. ఒకవైపు చర్చ కోసం తాము పట్టుబడుతుంటే.. మరోవైపు స్పెషల్ ఇంటెన్సివ్ రివ్యూ ద్వారా బిహార్లో 65 లక్షల ఓట్లు తొలగించారని చామల ఆగ్రహం వ్యక్తం చేశారు. బిహార్ రాష్ట్రంలో ఎలాంటి ప్రజా లెక్కలు నిర్వహించకుండా.. మైనారిటీ, క్రిస్టియన్ల ఓట్లని తొలగించారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. బీజేపీకి ఆ ఓట్లు పడవనే వాటిని తీసేశారని ధ్వజమెత్తారు. చర్చ చేస్తే దొంగలేవరో బయటపడుతుందని.. కనీసం చర్చ కూడా చేయకుండా ఇలాంటి మాటలు మాట్లాడుతారని మండిపడ్డారు. ఎలక్షన్ కమిషన్ ప్రెస్‌మీట్ పెట్టి కేవలం రాజకీయం మాట్లాడిందని ఆరోపించారు. జర్నలిస్టులు అడిగిన ప్రశ్నలకు ఈసీ సమాధానం ఎందుకు చెప్పలేదని ప్రశ్నించారు. ఓటు చోరీ గురించి చర్చ పెట్టకుండా కరీంనగర్ గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. కేవలం కాంగ్రెస్‌ని ఓడించాలని ఉద్దేశంతోనే న్యూట్రల్ బాడీని కేంద్రం ఆపరేట్ చేస్తోందని తెలిపారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు తొలగించిన 65 లక్షల ఓటర్ల లిస్టుని వెబ్సైట్లో పెట్టాలని చామల డిమాండ్ చేశారు.

## 7న శ్రీవారి ఆలయం మూసివేత

**తిరుమల,ఆగస్ట్26:** చంద్ర గ్రహణం కారణంగా సెప్టెంబరు 7న దాదాపు 12 గంటల పాటు- శ్రీవారి ఆలయం మూసివేయనున్నట్టు- తితిదే ఒక ప్రకటనలో తెలిపింది. సెప్టెంబరు7న రాత్రి 9.50 గంటలకు చంద్రగ్రహణం ప్రారంభమై.. అర్ధరాత్రి 1.31 గంటలకు ముగుస్తుంది. సాధారణంగా గ్రహణ సమయానికి 6 గంటల ముందుగా ఆలయం తలుపులు మూసివేయడం ఆనవాయితీ. సెప్టెంబరు 8న ఉదయం 3 గంటలకు సుప్రభాతంతో ఆలయ తలుపులు తెరిచి శుద్ధి, పుణ్యహవచనం నిర్వహిస్తారు. అనంతరం తోమాల సేవ, కొలువు, పంచాంగ శ్రవణం, అర్చన సేవలు ఏకాంతంగా నిర్వహిస్తారు. 8వ తేదీ ఉదయం 6 గంటల నుంచి శ్రీవారి దర్శనానికి భక్తులను అనుమతిస్తారు. చంద్రగ్రహణం కారణంగా వచ్చే నెల 7ఆదివారం ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను తితిదే రద్దు చేసింది. అదే రోజు సాయంత్రం 3 గంటల నుంచి తిరుమలలో అన్నప్రసాద వితరణ ఉండదు. సెప్టెంబరు 8న ఉదయం 8.30 గంటలకు అన్నప్రసాదాల పంపిణీ పునః ప్రారంభించనున్నట్టు- తితిదే తెలిపింది. భక్తుల సౌకర్యార్థం ముందస్తుగా తితిదే అన్నప్రసాద విభాగం ఆధ్వర్యంలో 30వేల పులిహోర ప్యాకెట్లను సెప్టెంబరు 7న సాయంత్రం నుంచి పంపిణీ చేయనున్నట్టు- అధికారులు తెలిపారు. శ్రీవారి ఆలయం ఎదురుగా ఉన్న వైభోత్సవ మండపం, రామ్ భగీచా, పీఏసీ-1, సీఆర్వో, ఏఎన్సీ ప్రాంతాల్లోని ఫుడ్ కౌంటర్లు, శ్రీవారి సేవా సదన్ వద్ద భక్తులకు అన్నప్రసాదం ప్యాకెట్ల అందించనున్నట్టు- పేర్కొన్నారు.

## తిరుమల పవిత్రతలో రాజీలేదు

**భూమన తీరుపై మండిపడ్డ టిటిడి ఛైర్మన్**

**తిరుపతి,ఆగస్ట్26:** తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను కాపాడేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. ఈ విషయంలో ఎలాంటి సందేహం అక్కర్లేదన్నారు. ముంతాజ్ హోటల్ వ్యవహారంపై పద్మావతి అతిథిగృహంలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కోట్లాది రూపాయల తితిదే నిధులు వైకాపా నేతలు మింగేశారని ధ్వజమెత్తారు. ఏడు కొండలను ఆనుకొని ఉన్న ప్రాంతాన్ని ముంతాజ్ హోటల్‌కు కేటాయించడం వైకాపా చేసిన తప్పు. పవిత్ర తిరుమలలో ముంతాజ్ హోటల్ నిర్మాణం సరికాదని చంద్రబాబు చెప్పారు. యాజమాన్యాన్ని ఒప్పించి మరోచోట 25 ఎకరాలు తీసుకునేందుకు



చంద్రబాబు ఒప్పించారు. తితిదే భూములను ప్రైవేటు సంస్థలకు ఇస్తున్నారని దుష్ప్రచారం చేస్తున్నారు. ఈ అంశంలో సీబీఐ విచారణ జరిపించాలని వైకాపా నేతలు అడగటం హాస్యాస్పదం. వైకాపా నేతలు డబ్బు వెదజల్లి అందరినీ కొనేందుకు అలవాటుపడ్డారు. మేం బోర్డులోకి వచ్చాక అవినీతికి ఆస్కారం లేకుండా పనిచేస్తున్నాం. ముంతాజ్ హోటల్‌కు భూములు ఇచ్చేందుకు అజయ్ అనే వ్యక్తిని బెదిరించారు. సాక్షాత్తూ జగనే.. అజయ్‌కు పాయింట్ బ్లాంక్ రేంజ్‌లో తుపాకి పెట్టి బెదిరించారు. తిరుపతిలో నివసించేందుకు భూమన కరుణాకర్‌రెడ్డి అనర్హుడు. అతన్ని తిరుపతి నుంచి తరిమికొట్టాలని బీఆర్ నాయుడు అన్నారు. తిరుమలపై భూమలన అదేపనిగా అసత్యాలుప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.



## పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతుల పూజ

**సమాచారశాఖ ప్రత్యేక కమిషనర్ ప్రియాంక**

**హైదరాబాద్, ఆగస్ట్ 26:** పర్యావరణాన్ని పరిరక్షించేందుకు మట్టి వినాయక విగ్రహాలనే పూజించాలని సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ సిహెచ్ ప్రియాంక సూచించారు. మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం ప్రాంగణంలోని మీడియా సెంటర్‌లో సుమారు 150 మట్టి వినాయక విగ్రహాలను జర్నలిస్టు సోదరులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణానికి నష్టం జరగకుండా మట్టి వినాయకులనే పూజించాలని, పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని కోరుకుంటూ ప్రజలకు వినాయక చవిత హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు సంచాలకులు డిఎస్ జగన్, జాయింట్్గ ÷ల్గ÷రెక్టర్ కె. వెంకటరమణ, సమాచారశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



## క్లౌడ్ బరస్ట్‌తో నలుగురు మృతి

**కాశ్మీర్‌లో మరోమారు భారీ వర్షాలు**

**శ్రీనగర్, ఆగస్ట్ 26:** జమ్మూకశ్మీర్‌ను భారీ వర్షాలు కుదిపేస్తున్నాయి. స్థానికంగా ఆకస్మిక వరదలు విరుచుకుపడుతున్నాయి. ఈ క్రమంలోనే డోడా జిల్లాలో క్లౌడ్‌బరస్ట్ కారణంగా నలుగురు మృతి చెందారు. కరువా, కిశ్త్‌వాడ్‌లోనూ ఇటువంటి విపత్తులు సంభవించాయి. జమ్మూ రీజియన్‌లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. కరువా, సాంబా, డోడా, జమ్మూ, రాంబన్, కిశ్త్‌వాడ్ జిల్లాల పౌరులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. విపత్కర వాతావరణ పరిస్థితుల కారణంగా విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. భారీ వర్షాలకుతోడు రాంబన్ జిల్లాలోని చందర్‌కోట్, కేలా మోర్, బ్యాటరీ చెష్మా వద్ద కొండచరియలు విరిగిపడటంతో.. ముందు జాగ్రత్త చర్యగా జమ్మూ-శ్రీనగర్ జాతీయ రహదారిపై ట్రాఫిక్‌ను నిలిపేశారు. వరదల ధాటికి కిశ్త్‌వాడ్, డొడా, రాజౌరీ జిల్లాల్లో పలు ఇళ్లు ధ్వంసమయ్యాయి. చీనాబ్, తావి, రావి తదితర నదులు ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయి. ఈ నెల 27వరకు క్లౌడ్ బరస్ట్‌లు, ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరించారు. ముప్పు పొంచి ఉన్న ప్రాంతాల్లో సహాయక బృందాలను అప్రమత్తం చేసినట్లు తెలిపారు. జమ్మూకశ్మీర్ అంతటా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో వాగులు, వంగలు పొంగుతున్నాయి. తావి, రావి వంటి ప్రధాన నదులు ప్రమాదస్థాయికి మించి ప్రవహిస్తున్నాయి. దోడా జిల్లాలో మంగళవారం నాడు మెరుపు వరదల కారణంగా నలుగురు ప్రాణాలు కోల్పోయారు. పదికి పైగా ఇళ్లు దెబ్బతిన్నాయి. జమ్మూలోని కథువా, సాంబ, దోడా, జమ్మూ, రాంబాన్, కిష్త్వార్ జిల్లాలతో సహా పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. వాతావరణ ప్రతికూలత దృష్ట్యా జమ్మూ డివిజన్‌లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు- పాఠశాలలను మూసివేశారు. కొండచరియలు విరిగిపడుతుండటంతో ముందుజాగ్రత్త చర్యగా జమ్మూ-శ్రీనగర్ జాతీయ రహదారి వెంబడి రాకపోకలను నిలిపివేశారు. దోదాలోని కీలకమైన రోడ్డు కొట్టుకుపోయింది. తావి నది పొంగి పొర్లుతోంది. పలు నదులు ఇప్పటికే ప్రమాదస్థాయిని దాటి ప్రవహిస్తున్నట్టు అధికారులు తెలిపారు. జమ్మూ ప్రాంతంలో ఫ్లడ్ అలర్ట్ ప్రకటించారు. ప్రజలు నదీ ప్రవాహలు, కొండచరియలు విరిగిపడే ప్రదేశాలకు దూరంగా ఉండాలని సూచించారు.కాగా, కథువా జిల్లాలో గత 24 గంటల్లో అత్యధికంగా 155.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. దోడాలోని బదెర్వాహ్ 99.9 మి.మీ., జమ్మూలో 81.5 మి.మీ., కాత్రాలో 68.9 మి.మీ. వర్షపాతం నమోదైందని వాతావరణ శాఖ తెలిపింది. ఎత్తైన ప్రాంతాల్లో క్రౌడ్‌బరస్ట్‌లు, మెరుపు వరదలు, కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. కశ్మీర్‌లోని సదరన్ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడుతుండగా, జీలం నదిలో ప్రవాహం పెరగవచ్చని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతానికి ఫ్లడ్ అలర్ట్ ప్రకటించలేదు. సెంట్రల్ కశ్మీర్‌లో చెదురుమదురు వర్షాలు పడుతుండగా, నార్త్ కశ్మీర్‌లో ఓ మోస్తరు వర్షాలు పడుతున్నాయి. ఈ క్రమంలో జమ్మూకశ్మీర్‌లో పలు నదుల్లో నీటిమట్టం పెరుగుతుండటంతో ప్రభుత్వ యంత్రాంగం పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తోంది. హెల్ప్‌లైన్ మెంబర్లను జారీ చేసింది.

## వరదల్లో కొట్టుకుపోయి నలుగురు మృతి



**రాయపూర్, ఆగస్ట్ 26:** ఛత్తీస్‌గఢ్‌లోని బిలాస్‌పూర్ జిల్లాలో వరదల్లో కొట్టుకుపోయి నలుగురు మృతి చెందారు. మృతుల్లో ముగ్గురు చిన్నారులు, ఓ వ్యక్తి ఉన్నారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. దాదాపు 40 మందితో కూడిన ఓ కుటుంబం స్థానికంగా ఓ ఆలయ సందర్శనకు వచ్చింది. తిరుగు ప్రయాణంలో వారు నడుచుకుంటూ వాగు దాటుతుండగా.. భారీ వర్షం కురిసింది. వాగులో అకస్మాత్తుగా వరద ప్రవాహం పెరగడంతో అందులోని నలుగురు కొట్టుకుపోయారు. సహాయక చర్యలు చేపట్టిన అధికారులు.. వారి మృతదేహాలను వెలికితీశారు.

## హిమాచల్‌లో మళ్లీ భారీ వర్షాలు

**ప్రమాదస్థాయిలో బియాస్ నది ప్రవాహం**



**సిమ్లా, ఆగస్ట్ 26:** హిమాచల్ ప్రదేశ్ పై మళ్లీ ప్రకృతి తన ప్రకోపాన్ని చూపించింది. తీవ్ర స్థాయి వర్షాల వల్ల కొండచరియలు విరిగిపడ్డాయి. భారీ వరదల వల్ల కిరాట్పూర్-మనాలీ జాతీయ హైవేపై నష్టం జరిగింది. దీంతో మండీ, మనాలీ లో ట్రాఫిక్ పూర్తిగా స్తంభించిపోయింది. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల .. బియాస్ నది ఉప్పొంగుతున్నది. దాని ఉప నదులు కూడా ఉదృతంగా ప్రవహిస్తున్నాయి. అనేక ప్రాంతాల్లో అత్యవసర సహాయక చర్యలు చేపడుతున్నారు. జాతీయ రహదారి పలు ప్రదేశాల్లో బ్లాక్ అయ్యింది. మనాలీ సమీపంలో ఉన్న బిందు ధంక్ వద్ద బియాస్ నది వరద నీటికి జాతీయ హైవే కొట్టుకుపోయింది. దీంతో మనాలి పర్యాటక కేంద్రానికి రాకపోకలు తెగిపోయాయి. మనాలీలో నది సమీపంలో ఉన్న ఓ హోటల్.. ఆ వరదలో కొట్టుకుపోయింది. మండి, కులు ప్రాంతాల్లో డేంజర్ మార్క్ దాటి నది ప్రవహిస్తున్నది. లోతట్టు- ప్రాంతాల్లో జీవిస్తున్న వారి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నది. బహంగ్, అలూ గ్రౌండ్ ప్రాంతాల నుంచి జనాలను తరలిస్తున్నారు. మరో 24 గంటల పాటు- నది సమీపానికి వెళ్లవద్దు అని పర్యాటకులకు అధికారులు హెచ్చరిక చేశారు.



# భక్తిశ్రద్ధలకు ప్రతీక వినాయక చవితి



## నవరాత్రి ఉత్సవాల పరమార్థమే వేరు

ప్రతి సంవత్సరం భాద్రపద శుద్ధ చతుర్థి రోజు మనం వినాయకచవితి పండుగని జరుపుకుంటామాము. గణపతిని పూజించకుండా ఎలాంటి శుభ కార్యమూ తలపెట్టం. ఎందుకంటే, ఆయన కృపాకటాక్షాలతో సకల కార్యాలు నిర్విఘ్నంగా నెరవేరుతాయని శాస్త్రవచనం. ఏ పండగ రోజు లేని భక్తి శ్రద్దలు వినయక చవితి రోజు ప్రదర్శిస్తారు. వినాయకుడికి కోపం రావద్దన్న స్పృహ చిన్నతనం నుంచే మన పెద్దలు అలవాటు చేశారు. అందుకే వినాయకచతుర్థి రోజు అందరూ ప్రాఃతకాలానే లేచి అభ్యంగన స్నానమాచరించి పట్టుబట్టలు లేదా శుభ్రమైన వస్త్రాలు ధరించి వినాయక పూజకు సిద్ధం అవుతారు. భాద్రపదమాసంలో వానలు పడుతూ, ఎక్కడికక్కడ చిత్తడిగా, బురదగా ఉంటుంది. గుంటల్లో నీళ్ళు నిలిచి సూక్ష్మక్రిములు వ్యాప్తి చెందే అవకాశం ఉంటుంది. ఇలాంటి సమయంలో వినాయకునికి ఔషధ గుణాలున్న పత్రితో పూజ చేయడంవల్ల ఇంట్లో వాతావరణం బాగుండి, సూక్ష్మ క్రిములను నశింపజేస్తుంది. గణపతి నవరాత్రి ఉత్సవాల పేరుతో తొమ్మిది రోజులు పూజ చేయడం ఆనవాయితీ. ఈ తొమ్మిది రోజులు యథావిధిగా వ్రతం చేసే ఆచారం ఇప్పటికీ చాలా ప్రాంతాల్లో ఉంది. కొన్నిచోట్ల రానురాను మరుగున పడుతోంది. కొందరు పూజ ముగిసిన తర్వాత వినాయకుని విగ్రహాన్ని తొలగించినప్పటికీ పత్రిని మాత్రం కనీసం తొమ్మిది రోజులు ఇంట్లోనే ఉంచి తర్వాత నదిలో నిమజ్జనం చేస్తారు. అంటే, పదిరోజులపాటు మనం ఔషధ గుణాలున్న పత్రి నుండి వచ్చే గాలిని పీలుస్తాం. తొమ్మిది రోజుల తర్వాత సమీపంలోని నదిలోనో, చెరువులోనో నిమజ్జనం చేయడం వల్ల కూడా లాభమే చేకూరుతుంది. పత్రిలోని ఔషధ గుణాలలో కొన్నయినా ఆ నీటిలో చేరతాయి. ఆ రకంగా అవి నీటిలోని క్రిములను నశింపజేస్తాయి. ఆ నీటిని తాగినప్పుడు అనారోగ్యాలు కలగవు. తొమ్మిదిరోజులు జరిపే పూజ వల్ల ఆరోగ్యపరంగా సత్ఫలితం కలుగుతుందని నమ్మటం మూఢనమ్మకం కాదు! శాస్త్రీయంగా ఇది నిజమే. వినాయక వ్రతం ఆచారం వెనుక ఉన్న ఆయుర్వేద పరమైన కారణం ఇది. వినాయకుని ఆరాధనలో ఆధ్యాత్మిక రహస్యాలు ఎన్నో ఉన్నాయని చెప్పేందుకు ఓ గొప్ప ఉదాహరణ ఆయన అవతారాలు. ముద్గల పురాణం ప్రకారం వినాయకుడు ఎనిమిది అవతారాలను ధరించాడు. వక్రతుండుడు; ఏకదంతుడు; మహోదరుడు; లంబోదరుడు; గజాననుడు; . వికటుడు; విఘ్నరాజు; . ధూమ్ర పర్ణుడు. ఈ పూజా సామాగ్రినంతా సిద్ధం చేసుకొని, మండపాన్ని ఏర్పరచి మట్టి వినాయకుడి విగ్రహాన్ని ఆవాహన చేసి, శాస్త్రోక్తంగా పూజలు నిర్వహిస్తారు. స్వామికి ఇష్టమైన కుడుములు, అపూపములు, టెంకాయలు, పాలు, తేనె, అరటిపండ్లు, పాయసం, పానకం, వడపప్పు మొదలైన నైవేద్యాలు సమర్పించి, వ్రతకథను చదువుకొని, కథాక్షతలని శిరస్సున ధరించి, బ్రాహ్మణులను సత్కరించి, ఆనందంతో అందరు కలసి ప్రసాదాలని స్వీకరించి, గణేశ భజనలతో, కీర్తనలతో, పురాణశ్రవణంతో ఆయన మీదే మనసు లగ్నం చేసి, ఎంతో భక్తిశ్రద్ధలతో ఈ పండగను జరుపుకుంటామాము. వినాయక చవితి సందర్భంగా ఈ పండుగ ప్రాధాన్యతను, వినాయకుని విశిష్టతను ఏటా ఆచరిస్తుంటాం.


# గణపతి సర్వశక్తులకు అధిపతి


## అందుకే ఆయనకు తొలిపూజ

కాణిపాకం : గణపతి సర్వవిద్యాధి దేవతగా, వేదకాలం నుండి ఆరాధనలందుకుంటున్న దైవం, వేదాలలో స్తుతించబడి, గణాలకు అధిపతియై, శబ్దాలకు రాజుగా, ప్రణవ స్వరూపుడై శబ్దబ్రహ్మగా జ్ఞానానికి ప్రతీకగా నిలిచాడు.సృష్టి ఆదిలో దేవతా గణాల ప్రారంభం కంటే ముందే గణనాథునితో సృష్టి ప్రారంభించినట్లు వినాయక పురాణం తదితర పురాణాలు మనకి సూచిస్తున్నాయి. సృష్టి ప్రారంభానికి ముందు ఒకప్పుడు అమ్మవారు రాక్షసులతో యుద్ధం చేస్తున్నది. ఇంకా మనుషులే పుట్టకముందు అన్నమాట. అమ్మవారు పరమేశ్వరుణ్ణి తలచుకొన్నది. ఆయన అక్కడ ఉన్నారు. వారి చూపులు కలసినవి. ఆ చూపుల కలయికకి విఘ్నేశ్వరుడు పుట్టాడు. అంతటి పూర్వుడాయన. ఆయన పేరు మహాగణపతి. ఆ మహాగణపతి అవతారాలనే ఇప్పుడు మనం ప్రతి కల్పంలోనూ పూజిస్తున్నాం. సమస్త మంత్రాలలోను శక్తికి కారణాలైన బీజాక్షరాలన్నింటిలోకి ముందుగా ఉచ్చరించేదే 'ఓంకారం' అందుచేత ఈ గణపతిని ఓంకార స్వరూపుడిగా వర్ణించారు. విఘ్ననిర్మూలనకై అవతరించి మంగళ స్వరూపుడై సకల మానవాళికి ఆరాధ్యమూర్తియై నిలిచాడు. మహాశక్తి అయిన పార్వతీదేవికి 'ద్వారపాలకుడుగా'గణపతిని పెట్టినట్టు మన పురాణగాథ, దీనిలో అంతరార్థం ఏమిటంటే? మూలాధారంలో కుండలినీశక్తి యోగనిద్రలో ఉంటుంది అని, ఈ కుండలిని శక్తియే మహాశక్తి .అ మూలాధారంలో కుండలిని శక్తిని మేల్కొలపడానికి ప్రవేశించే ద్వారం వద్దనే గణపతి కావలిగా ఉన్నాడు. అంటే గణపతి బీజాక్షరంతో మూలాధారాన్ని చైతన్యవంతం చేస్తే శక్తిని మేల్కొల్పటం సాధ్యపడు తుంది. భక్తులకు సకల శుభాలను చేకూర్చే వినాయకుడు తాను భక్తుల పాలిట కల్పతరువు అని సూచించకనే సూచిస్తూ ఉంటాడు! ఆయన భంగిమలను కాస్త గమనిస్తే అవుననే అనిపిస్తుంది. చాలా ప్రతిమలలో వినాయకుడు తన ఎడమ కాలుని ముడుచుకుని, కుడిపాదాన్ని కిందకి ఉంచి కనిపిస్తాడు. దీనినే యోగ శాస్త్రంలో లలితాసనం అంటారు. సాక్షాత్తూ జ్ఞానానికి ప్రతిబింబమైన లలితాదేవి కూడా ఈ ఆసనంలోనే కనిపిస్తుంది. భారతీయ ప్రతిమలలో ఇది కాస్త అరుదైనప్పటికీ, బౌద్ధానికి సంబంధించిన ఎన్నో శిల్పాలు ఈ ఆసనాన్ని సూచిస్తుంటాయి. ఒక పక్క ప్రశాంతంగా ఉంటూనే అవసరమైనప్పుడు ఎలాంటి కార్యాన్నైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండే తత్వానికి ఈ ఆసనాన్ని ప్రతీకగా భావిస్తారు. కర్మయోగులకు



ఈ రెండూ అవసరమే కదా! ఒక పక్క జీవితంలో ఎదురయ్యే ఒడుదొడుకులను ఎదుర్కొంటూనే, మనసుని స్థిరంగా నిలుపుకోగలడమే మానవులకి నిజమైన సవాలు. తాను అలాంటి స్థితిలో ఉన్నానని గణేశుడు చెప్పకనే చెబుతున్నాడు. తనను కొలిచే భక్తుల విఘ్నాలను తొలగించి వారిని కూడా పరిపూర్ణమైన వ్యక్తులుగా తీర్చిదిద్దుతానని హామీ ఇస్తున్నాడు. అందుకనే భక్తులు ఎక్కువగా లలితాసనంలో ఉన్న వినాయకునికే పూజలు చేస్తుంటారు.








కాణిపాకంలో వరసిద్ది వినాయకుడు
ముంబై సిద్ది వినాయకుడి ఆలయం

# గణపతికి అనేకచోట్ల ప్రత్యేక ఆలయాలు

వినాయకుడు విఘ్నాలను తొలగిస్తాడు కనుక ఆయనకే తొలిపూజ చేయడ ఆచారంగా వస్తోంది. విఘ్నేశ్వరుడు ప్రమథగణాలకు అధిపతి గనుక గణపతి అంటారు. అనేక పేర్లతో అలరారుతున్న గణనాధుడికి ప్రపంచ్యాప్తంగా పూజలు నిర్వహించడం హైందవ సంప్రదాయంలో భాగంగా మారింది. వినాయకుడికి ఎన్నో నామాలు ఉన్నట్లే, ఎన్నో రూపాలు కూడా ఉన్నాయి. వినాయకుడి కథ, వినాయక చవితి పూజావిధానం దాదాపు అందరికీ తెలిసినదే. వివిధ రూపాల్లో కొలువుదీరే వినాయకుడికి ప్రత్యేక ఆలయాలు కూడా ఉన్నాయి. వరసిద్ధి వినాయక ఆలయం చిత్తూరు జిల్లా కాణిపాకం గ్రామంలో ఉంది. వరసిద్ధి వినాయకుడు ఇక్కడ స్వయంభువుగా వెలిశాడు. ఈ ఆలయంలో వినాయకుని విగ్రహం నేటికీ బావిలోనే కనిపిస్తుంది. ఈ ఆలయాన్ని దర్శించుకున్న భక్తులు తమకు ఇష్టమైన పదార్థాన్ని స్వామివారికి వదిలిపెడితే కోరికలు తీరుతాయని నమ్మకం. అలాగే, కాణిపాకం వినాయకుడు సత్య ప్రమాణాల వినాయకుడిగా కూడా ప్రసిద్ధుడు. ఇక్కడ వినాయకుని ఎదుట ప్రమాణం చేసిన వారు సత్యమే పలకాలని, అసత్యం పలికిన వారికి అనర్థాలు తప్పవని కూడా భక్తులు నమ్ముతారు. సికింద్రాబాద్‌లో గణేశ్ ఆలయం ప్రసిద్ధి చెందింది. హైదరాబాద్‌లో అలా నాలుగైదు ఆలయాలు ప్రత్యేకంగా ఉన్నాయి. ఇకపోతే మహారాష్ట్రలోని ముంబైలో వరసిద్ధి వినాయకుడు కూడా బాగా ప్రసిద్ధి. ఇక్కడ వ్యాపారవేత్తలు తమారాధ్య దైవంగా కొలుస్తారు. కేరళలోని మధుర మహాగణపతి ఆలయం ఒకప్పుడు శివాలయం. పరమశివుడు మదరనాథేశ్వరునిగా ఇక్కడ వెలశాడు. స్వయంభువుగా వెలసిన శివలింగానికి తుళురాజులు ఆలయం నిర్మించారు. మదరు అనే వృద్ధురాలు ఈ శివలింగాన్ని కనుగొనడంతో ఆమె పేరిట ఇక్కడి శివుడు మదరనాథేశ్వరునిగా ప్రసిద్ధి పొందాడని ప్రతీతి. మైసూరు రాజ్యాన్ని పరిపాలించిన టిప్పు సుల్తాను చాలా ఆలయాలపై దాడులు చేసినట్లుగానే ఈ ఆలయంపైనా దాడి చేయడానికి వచ్చాడని చెబుతారు. మూషిక వాహనుడైన వినాయకుడు నెమలి వాహనంపై కనిపించే అరుదైన ఆలయం ఇది. అందుకే ఇక్కడ వెలసిన వినాయకుడు మయూరేశ్వరుడిగా ప్రసిద్ధి చెందాడు. స్థానికులు 'మోరేశ్వర్' అని కూడా అంటారు. మయూరేశ్వరుడు వెలసినందున ఈ క్షేత్రానికి 'మోర్గాంవ్' అనే పేరు వచ్చింది. ఇది మహారాష్ట్రలోని పుణె జిల్లాలో ఉంది.మహారాష్ట్రలో ప్రాచీన వినాయక క్షేత్రాలు ఎనిమిది ఉన్నాయి. వీటిని అష్ట వినాయక క్షేత్రాలని అంటారు. అష్ట వినాయక క్షేత్రాలకు తీర్థయాత్రగా వెళ్లేవారు మోర్గాంవ్‌లోని



మయూరేశ్వరుడి దర్శనంతో యాత్రను ప్రారంభించడం ఆనవాయితీ. ఇకపోతే రాజస్థాన్‌లోని రణ్‌థాంబోర్ కోటలో ఉన్న ఈ ఆలయంలోని వినాయకుడిని 'ప్రథమ గణేశ' అని కూడా అంటారు. దేశంలో ఇదే మొట్టమొదటి వినాయక ఆలయంగా భావిస్తారు. ఈ ఆలయంలో వెలసిన త్రినేత్ర గణేశ విగ్రహం దాదాపు ఆరున్నర వేల ఏళ్ల కిందటిదని అంచనా. రుక్మిణీ కృష్ణుల వివాహం జరిగినప్పుడు వారు తొలి ఆహ్వాన పత్రికను ఇక్కడి ప్రథమ గణేశునికే పంపారని స్థలపురాణ కథనం. అప్పట్లో రణ్‌థాంబోర్ కోటపై అల్లాఉద్దీన్ ఖిల్జీ దాడి చేశాడు. మధ్యప్రదేశ్‌లోని పురాతన నగరమైన ఉజ్జయినిలో వెలసిన గణపతి ఆలయం ఇది. శైవక్షేత్రంగా, శక్తిపీఠంగా పేరుపొందిన ఉజ్జయినిలో వెలసిన ఈ గణపతి భక్తుల చింతలను తీర్చుతాడని, అందుకే ఇక్కడి గణపతిని చింతాహరణ గణపతి అని, చింతామణి గణపతి అని కూడా అంటారు. ఈ ఆలయంలోని గణపతి స్వయంభువుగా వెలిశాడు. వృద్ధి, సిద్ధి సమేతంగా భక్తులకు దర్శనమిస్తాడు. ఉజ్జయినిలోని మహాకాలేశ్వ రుడిని, మహాకాళిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులు మహాకాళేశ్వర ఆలయానికి ఆరు కిలోమీటర్ల దూరంలో ఉన్న చింతామన్ గణపతి ఆలయాన్ని కూడా తప్పనిసరిగా దర్శించుకుంటారు. పాండిచ్చేరిలో ఉన్న గణేశాలయం కూడా బాగా ప్రసిద్ధి చెందిందినదే. ఇక్కడ నియ పూజలు జరుపుతుంటారు.

# సకాలంలో రుణాలివ్వకపోతే ఎలా?



మొదటి పేజీ తరువాయి

జరిగింది. వ్యవసాయం, ప్రాథమిక రంగాలు, ఎంఎస్ఎంఈ, డ్వాక్రా గ్రూపులకు రుణ వితరణ లక్ష్యాలు, గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలపై చర్చించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రాధాన్యతలను సీఎం చంద్రబాబు వివరించారు. అలాగే ఏయే రంగాల్లో సహకారం కావాలనే అంశాన్ని సీఎం స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్ పెన్యూయర్ విధానంలో భాగంగా లక్ష మంది మహిళలను పారిశ్రామికవేత్తలను చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. వచ్చే ఏడాది మార్చి 8వ తేదీన జరగబోయే మహిళా దినోత్సవం నాటికి లక్ష మంది పారిశ్రామికవేత్తలను చేసి ప్రకటన చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని... దీనికి బ్యాంకర్లు పూర్తిగా సహకరించాలని సీఎం చంద్రబాబు కోరారు. ”గతంలో వన్ ఫ్యామిలీ... వన్ సాఫ్ట్ వేర్ ఇంజనీర్ అంటూ ప్రమోట్ చేశాం. ఇప్పుడు వన్ ఫ్యామిలీ... వన్ ఎంటర్ పెన్యూయర్ అనే నినాదంతో పని చేస్తున్నాం. దీంట్లో భాగంగా మహిళలకు పెద్ద పీట వేయాలని నిర్ణయించాం. వచ్చే ఏడాది మార్చి 8వ తేదీ నాటికి లక్షల మంది మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేలా కార్యాచరణ సిద్దం చేశాం. దానికి బ్యాంకర్లు సహకరించాలి. బ్యాంకులు అందించే సహకారాన్ని అందుకుని ఏపీ డ్వాక్రా మహిళలు ప్రగతి పథాన నడు- స్తున్నారు. ఇప్పటికే మహిళలు వివిధ రంగాల్లో వ్యాపారాలు చేస్తున్నారు. స్వయం ఉపాధి పొందుతున్నారు. వారికి మరింత తోడ్పాటు ఇచ్చే విధంగా వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్ పెన్యూయర్ విధానాన్ని వారికి వర్తింప చేసి మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇందులో భాగంగా 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నాం. వీటిల్లో వీలైనంత మేరకు మహిళలకు అవకాశం ఇస్తాం. డ్వాక్రా మహిళలకు బ్యాంకర్లు ఏ విధంగా సహకరించారో.. దీనికి బ్యాంకర్లు సహకరించాలి” అని చంద్రబాబు చెప్పారు. “యువత, మహిళ పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించేలా రాష్ట్రంలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభించాం. ఇప్పటికే అమరావతిలో ప్రధాన కేంద్రం పనిచేయడం మొదలైంది. విశాఖ, రాజమండ్రి, విజయవాడ, అనంతపురం, తిరుపతి వంటి చోట్ల ఐదు ప్రాంతీయ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాం. అలాగే వీరికి నాలెడ్జ్, ఎడ్యుకేషన్ పార్టనర్లు ఉంటారు. దీనికి బ్యాంకర్ల నుంచి సహకారం ఉండాలి. ఫలితాలు వచ్చేలా ప్రణాళికలు అమలు చేస్తున్నాం. ఐదు ప్రాంతాల్లో ఏర్పాటు చేయబోయే ఇన్నోవేషన్ హబ్ లకు ఆయా ప్రాంతాల్లో ఉండే బ్యాంకుల ప్రతినిధులను అనుసంధానించాలి. ఇది స్టార్టప్ లకు, నైపుణ్యాభివృద్ధికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు కొత్త ఆవిష్కరణలకు సహకారం అందించే దిశగా ఆలోచనలు చేయాలి. పేద, మధ్య తరగతి విద్యార్థులకు ఉన్నత విద్యను, విదేశీ విద్యను అందించేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నాం. యువత భవిష్యత్తు బంగారుమయం కావాలంటే విద్యకు ప్రాధాన్యమివ్వాలి. నాణ్యమైన విద్యను అందించడంతోపాటు... ఉన్నత విద్య, విదేశీ విద్యను పేద, మధ్య తరగతి ప్రజలకు అందుబాటులోకి తేవాలి. ఉన్నత విద్యకు సహకరించేలా బ్యాంకర్లు తమ వంతు పాత్ర పోషించాలి. తక్కువ వడ్డీలతో రుణాలివ్వడం.. తక్కువ మొత్తాలతో అప్పు తీర్చే వెసులుబాటు కలిగించాల్సిన అవసరం ఉంది” అని సీఎం వివరించారు. “బ్యాంకర్ల సమావేశాలు అర్థవంతంగా జరగాలి. ఫలితాలిచ్చేలా ఉండాలి. రైతులు, ప్రజలు, ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా నిర్ణయాలు ఉండాలి. రొటీన్ సమావేశాల వల్ల ఎలాంటి ప్రయోజనం లేదు. జీఎస్టీలో సంస్కరణల్ని కేంద్రం తీసుకువచ్చింది. నెక్స్ట్ జనరేషన్ ఆఫ్ రిఫార్మ్స్ రావాలి. బ్యాంకులు, పబ్లిక్ పాలసీలు ఎప్పుడూ ప్రజల్ని నియంత్రించేలా కాకుండా... ప్రోత్సహించేలా ఉండాలి. అమెరికా, చైనా లాంటి దేశాలకు సవాలు విసిరేలా మన ఆర్థిక వ్యవస్థ తయారు అవుతోంది. ఫాల్స్ లెండింగ్ చేయాలని ఎవరూ సిఫార్సు చేయరు, ఉత్పాదకత లేని రుణాలు కూడా మంచివి కావు. పేదలు- ధనికుల మధ్య అంతరాలు తగ్గేందుకు అవసరమైన చర్యలనూ చేపట్టాలి. దీంట్లో భాగంగానే ప్రభుత్వం పీ4 కార్యక్రమం చేపట్టింది. ఇందులో బ్యాంకర్లూ భాగస్వాములు కావాలి” అని చంద్రబాబు చెప్పారు. “రాష్ట్రంలో మౌళిక సదుపాయాల ప్రాజెక్టులు వేగంగా చేపడుతున్నాం. పెద్ద ఎత్తున లాజిస్టిక్స్ ప్రాజెక్టులు తెచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నాం. పోర్టులు, ఎయిర్ పోర్టులు, పారిశ్రామిక కారిడార్లు, అన్ని రకాల రవాణా సౌకర్యాలకు సంబంధించిన భారీ ప్రాజెక్టులు చేపట్టబోతున్నాం. దుగరాజపట్నం పోర్టు రాబోతోంది. కేంద్రంతో సంప్రదింపులు జరుపుతున్నాం. ఏపీకి అతి పెద్ద తీర ప్రాంతం ఉంది. లాజిస్టిక్స్ రంగంలో పెట్టుబడులకు అపార అవకాశాలున్నాయి. లాజిస్టిక్స్ సౌకర్యాలను మరింత విస్తరించేందుకు లాజిస్టిక్స్ కార్పోరేషన్ ఏర్పాటు చేస్తున్నాం. లాజిస్టిక్స్ వ్యయం ప్రస్తుతం 14 శాతంగా ఉంది. లాజిస్టిక్స్ వ్యయం సింగిల్ డిజిట్ కు తగ్గించేలా ఇన్ఫ్రా ప్రాజెక్టులు రావాలి. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో మౌళిక సదుపాయల కల్పనలో పీపీపీ పద్ధతిలో పెద్ద ఎత్తున ప్రాజెక్టులు చేపట్టబోతున్నాం. అవసరమైతే దీనికి వయబులిటి గ్యాప్ ఫండింగ్ ఇస్తాం. దీనికి ఐఐఎఫ్సీఎల్ వంటి ఆర్థిక సంస్థలు, బ్యాంకర్లు సహకరించాలి. ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఫండింగ్ ఇవ్వడానికి బ్యాంకులు ముందుకు రావాలి” అని సీఎం కోరారు. “ఏపీ రాజధాని అమరావతిలో బ్యాంకులు తమ ప్రధాన కార్యాలయాలను ఏర్పాటు చేసుకోవాలి. బ్యాంకులన్నీ కలిసి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ను ఏర్పాటు చేయండి. క్వాంటం వ్యాలీ సేవల్ని కూడా వినియోగించుకోండి. ఆర్థిక లావాదేవీల భద్రత ఇప్పుడు కీలకంగా మారింది. ఈ నేపథ్యంలో క్వాంటం వ్యాలీ సేవలు ఉపకరిస్తాయి. అమరావతిలో ఐకానిక్ భవనాలు నిర్మించండి. బ్యాంకులకు అవసరమైన భూమిని కేటాయిస్తాం. రెండేళ్లలో అమరావతిలో బ్యాంకులు తమ కార్యాలయాలను నిర్మించాలి. బ్యాంకుల బ్యాక్ ఎండ్ సర్వీసులను ఇక్కడి నుంచే అందించాలి. అమరావతిలో రైతుల రిటర్నబుల్ ప్లాట్లకు రుణాలిచ్చేందుకు బ్యాంకులు మందుకు రావాలి. వారిని ఎలాంటి ఇబ్బందులు పెట్టొద్దు.” అని చంద్రబాబు సూచించారు. “కౌలు రైతులకు రుణాలివ్వాలి. బడుగులు అన్ని రకాలుగా ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉంటారు. వారికి ఆర్థికపరమైన అండ కూడా తక్కువగా ఉంటుంది. అలాంటి వారికి ప్రభుత్వం అండగా ఉండడంతోపాటు.. బ్యాంకర్లు సహకరించాలి. బీసీ కార్పోరేషన్, ఎస్సీ, ఎస్టీ కార్పోరేషన్ల ద్వారా రుణాల కోసం వచ్చే దరఖాస్తులను త్వరితగతిన క్లియర్ చేయాలి. పీఎం సూర్యఘర్ వంటి పథకాన్ని అత్యంత ప్రాధాన్యతాంశంగా గుర్తించాం. దీనికి ఎలాంటి ఇబ్బంది లేకుండా సహకరించాలి. సిబిల్ స్కోర్ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం లేదని నిబంధనలు చెబుతున్నాయి. దీన్ని బ్యాంకర్లు పరిగణనలోకి తీసుకోవాలి. స్టార్టప్ ఇండియా, ముద్రా యోజన,పీఎంఈజీపీ, ఎఫ్ఎంఈ, స్వానిధి పథకాల్లో బడుగులకు ప్రాధాన్యమివ్వాలి” అని సీఎం కోరారు.




### వివిధ రంగాల్లో రుణాలిలా...

232వ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశంలో వివిధ రంగాలకు బ్యాంకర్లు ఇచ్చిన రుణాలను వివరించారు. పెట్టుకున్న లక్ష్యాలకు అనుగుణంగా ఎంత వరకు పురోగతి సాధించారనే అంశంపై సమీక్షించారు. మొత్తంగా వార్షిక రుణ ప్రణాళికలో భాగంగా అన్ని రంగాలకు కలిపి రూ. 2,47,919 కోట్ల మేర రుణాలను బ్యాంకులు ఇచ్చాయి. ఇందులో వ్యసాయ రంగానికి రూ.94,666 కోట్లు, ఎంఎస్ఎంఈ రంగానికి రూ.49,831 కోట్లు, ఇతర రంగాలకు రూ. 1,00,278 కోట్ల మేర రుణాలను ఇచ్చారు. దీంట్లో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా కౌలు రైతులకు రూ.985 కోట్ల రుణాల్ని మంజూరు చేశారు. ఆర్థిక ప్రమాణాల విషయంలో ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఏపీలో బ్యాంకులు బాగా పని చేస్తున్నాయని కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శి నాగరాజు చెప్పారు.. సేద్యానికి ముందుగానే రైతులకు రుణ వితరణ జరగాలన్న సీఎం అభిప్రాయంతో ఏకీభవిస్తున్నాను. మచిలీపట్నంలో ఆంధ్ర బ్యాంక్ వ్యవస్థాపకులు భోగరాజు పట్టాభి సీతారామయ్య పేరుతో పార్కు, మెమోరియల్ ఏర్పాటు చేస్తాం. ప్రభుత్వం రెండెకరాల భూమి కేటాయిస్తే ఆ పనులు పూర్తి చేస్తామని నాగరాజు ప్రకటించారు.

ఈ సమావేశంలో సీఎస్ విజయానంద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు, ఎస్ఎల్బీసీ ఛైర్మన్ నితీష్ రంజన్, సీడ్బీ సీఎండీ మనోజ్ మిట్టల్, ఎగ్జిమ్ బ్యాంక్ ఎండీ హర్ష బంగారి, కెనరా బ్యాంక్ ఎండీ సత్యనారాయణ రాజు, పంజాబ్ నేషనల్ ఎండీ అశోక్ చంద్ర, ఇండియన్ బ్యాంక్ ఎండీ బినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆమె ఓ అవినీతి అనకొండ

**తాటకిలా అందరినీ తొక్కిపెట్టారు**

**డబ్బు సంపాదనే ధ్యేయంగా పరిపాలన**

**మంత్రులను కూడా లెక్కచేయని వైనం**

**ఓ ఐఏఎస్ అధికారి అంటూ**

**భూమన వీడియో విడుదల**



**తిరుపతి :** తిరుపతిలో టీడీఆర్ బాండ్ల కుంభకోణంపై మంత్రి నారాయణ చేసిన కామెంట్స్ నేపథ్యంలో భూమన కరుణాకర్ రెడ్డి స్పందించారు. ఈ మేరకు ఓ వీడియోను విడుదల చేశారు. సదరు అవినీతి అధికారి గతంలో మంత్రులను సైతం పూచికపుల్లలా చూసిందన్నారు. కనీసం తన శాఖకు సంబంధించిన మంత్రులను కూడా లెక్క చేయదంటూ ఆమె తీరును తప్పుపట్టారు. ఆమెకు డబ్బులు సంపాదించడమే తప్ప ఎలాంటి నైతిక విలువలు లేని అధికారని, తాటకి లాగా కింది స్థాయి అధికారుల పట్ల వ్యవహరించారంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తిరుపతిలో తాము రోడ్లు వేస్తున్న సమయంలో అ అధికారి టీడీఆర్ బాండ్ల ద్వారా వందల కోట్లు కొట్టేయాలనే ప్లాన్ వేస్తే దానిని తాము అడ్డుకున్నామని, ఇది తట్టుకోలేక ఆమె నెల్లూరు జిల్లా నేతలకు తాము రెండు వేల కోట్లు దోచుకున్నా మంటూ ప్రచారం చేయించిందన్నారు. ఆ అధికారి గత 35 ఏళ్లుగా ఎక్కడ పనిచేసినా అవినీతికి పాల్పడుతూ వందల కోట్లు దోచుకుందని ఆరోపించారు. మీ అవినీతి గురించి మాకు బాగా తెలుసు అని అత్యున్నత న్యాయస్థానం సైతం ఆమె గురించి వెటకారంగా చెప్పిందన్నారు. రోజూ ఆమె ధరించే చీర లక్షన్నర రూపాయలు అని.. 50 లక్షల రూపాయలకంటే విలువైన విగ్గులు ఆవిడకు 11 ఉన్నాయి అని.. ఒక్కో రోజు ఒక్కో విగ్గుతో దర్శనమిస్తుంటారంటూ భూమన సంచలన వ్యాఖ్యలు చూశారు. వైకాపా హయాంలో ఆ అధికారిణి పురపాలక శాఖ బాధ్యతలను పర్యవేక్షించారు. తన శాఖ మంత్రులను సైతం లెక్కచేయలేదు. డబ్బు సంపాదించడమే తప్పు.. ఏ నైతిక విలువలూ లేని మనిషి. ఒక్క మాటలో చెప్పాలంటే ఓ తాటకిలా కింది అధికారుల పట్ల ఆమె వ్యవహరించారని భూమన తీవ్ర విమర్శలు చేశారు.

# తిరుమల పవిత్రతలో రాజీలేదు

మొదటి పేజీ తరువాయి

సమావేశంలో ఆయన మాట్లాడారు. కోట్లాది రూపాయల తితిదే నిధులు వైకాపా నేతలు మింగేశారని ధ్వజమెత్తారు. ఏడు కొండలను ఆనుకొని ఉన్న ప్రాంతాన్ని ముంతాజ్ హోటల్‌కు కేటాయించడం వైకాపా చేసిన తప్పు. పవిత్ర తిరుమలలో ముంతాజ్ హోటల్ నిర్మాణం సరికాదని చంద్రబాబు చెప్పారు. యాజమాన్యాన్ని ఒప్పించి మరోచోట 25 ఎకరాలు తీసుకునేందుకు చంద్రబాబు ఒప్పించారు. తితిదే భూములను ప్రైవేటు- సంస్థలకు ఇస్తున్నారని దుష్ప్రచారం చేస్తున్నారు. ఈ అంశంలో సీబీఐ విచారణ జరిపించాలని వైకాపా నేతలు అడగటం హాస్యాస్పదం. వైకాపా నేతలు డబ్బు వెదజల్లి అందరినీ కొనేందుకు అలవాటుపడ్డారు. మేం బోర్డులోకి వచ్చాక అవినీతికి ఆస్కారం లేకుండా పనిచేస్తున్నాం. ముంతాజ్ హోటల్‌కు భూములు ఇచ్చేందుకు అజయ్ అనే వ్యక్తిని బెదిరించారు. సాక్షాత్తూ జగనే.. అజయ్‌కు పాయింట్ బ్లాంక్ రేంజ్‌లో తుపాకి పెట్టి బెదిరించారు. తిరుపతిలో నివసించేందుకు భూమన కరుణాకర్‌రెడ్డి అనర్హుడు. అతన్ని తిరుపతి నుంచి తరిమికొట్టాలని బీఆర్ నాయుడు అన్నారు. తిరుమలపై భూమలన అదేపనిగా అసత్యాలుప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

# చంద్రబాబుతోనే విద్యారంగం అభివృద్ధి

## డీఎస్సీ విజయవంతంపై మంత్రి కొల్లు రవీంద్ర




**అమరావతి:** డీఎస్సీ విజయవంతంపై మంత్రి కొల్లు రవీంద్ర హర్షం వ్యక్తంచేశారు. గత జనగ్ ప్రభుత్వం ఐదేళ్లలో ఒక్కసారి కూడా నిర్వహించలేదన్నారు. సీఎం చంద్రబాబుతోనే విద్యా వ్యవస్థలో సమూల మార్పులు సాధ్యమని అభిప్రాయపడ్డారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నామని కొల్లు స్పష్టంచేశారు. ఐదేళ్లలో జగన్ ఒక్క డీఎస్సీ కూడా ఇవ్వకుండా మోసం చేశారు. కూటమి తొలి సంతకం మెగా డీఎస్సీపై పెట్టి యువతకు అండగా నిలిచింది. ఇప్పటికే సూపర్ సిక్స్ హామీలన్నీ పక్కాగా అమలు చేశాం. నమ్మి ఓట్లు- వేసిన యువతకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటు-ంది. అత్యుత్తమ విద్యా ప్రమాణాల్లో ఏపీని అగ్రగామిగా మార్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నాం. మధ్యాహ్న భోజనంలో సన్నబియ్యంతో స్కూళ్లలో హాజరు శాతం పెరుగుతోంది. డీఎస్సీ విజయవంతం చేసినందుకు డీఎస్సీ అభ్యర్థుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. విద్యారంగం అభివృద్ధికి మంత్రి లోకేశ్ తీసుకుంటున్న చొరవ అభినందనీయమని అన్నారు.

# జగన్ అక్రమాస్తుల కేసులో వాన్‌పిక్‌కు చుక్కెదురు

**హైదరాబాద్ :** జగన్ అక్రమాస్తుల కేసులో సీబీఐ ఛార్జ్‌షీట్ నుంచి తమ సంస్థ పేరును తొలగించాలంటూ వాన్‌పిక్ దాఖలు చేసిన పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. గతంలో వాన్‌పిక్ పేరును సీబీఐ తన ఛార్జ్‌షీట్‌లో చేర్చింది. ప్రస్తుతం ఈ కేసు నాంపల్లి సీబీఐ కోర్టులో విచారణలో ఉంది. అయితే, 2022 జులైలో వాన్‌పిక్ ప్రాజెక్ట్ పిటిషన్‌ను హైకోర్టు అనుమతించింది. ఉన్నత న్యాయస్థానం ఉత్తర్వులను సుప్రీంకోర్టులో సీబీఐ సవాల్ చేసింది. తమ వాదనలను పరిగణనలోకి తీసుకోకుండా వాన్‌పిక్ ప్రాజెక్ట్ పిటిషన్‌ను అనుమతించారని వాదించింది. సీబీఐ వాదనలను పరిగణనలోకి తీసుకున్న సర్వోన్నత న్యాయస్థానం మరోసారి పిటిషన్‌ను విచారించాలని హైకోర్టును ఆదేశించింది. ఈ నేపథ్యంలో మరోసారి వాన్‌పిక్ ప్రాజెక్టుపై వాదనలు విన్న ఉన్నత న్యాయస్థానం.. పిటిషన్‌ను కొట్టివేసింది.

# బార్ లైసెన్స్ గడువు 29 వరకు పొడిగింపు

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్త బార్ పాలసీకి వ్యాపారుల నుంచి పెద్దగా స్పందన రాకపోవడంతో ఎక్సైజ్ శాఖ గడువును పొడిగించింది. బార్ లైసెన్స్ దరఖాస్తుల గడువు ఆగస్టు 29వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు పొడిగిస్తున్నట్లు- ప్రకటించింది. అలాగే, లాటరీ డ్రా ఆగస్టు 30వ తేదీన ఉదయం 8 గంటలకు నిర్వహించబోతున్నట్లు- తెలిపారు. వినాయక చవితి, బ్యాంకు సెలవులు, నిరంతర వర్షాలు వరదల కారణంగా దరఖాస్తుల సమర్పణలో ఇబ్బందులు తలెత్తాయని కమిషనర్ నిశాంత్ కుమార్ వెల్లడించారు. ఈ సందర్భంగా నిశాంత్ కుమార్ మాట్లాడుతూ.. బార్ లైసెన్స్ దరఖాస్తుల గడువు ఆగస్టు 29వ తేదీ వరకు పొడిగించాం.. ఆగస్టు 30 ఉదయం 8 గంటలకు లాటరీ డ్రా తీస్తామన్నారు. వరుసగా పండగలు, వర్షాలతో మరోసారి దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఇచ్చామన్నారు. కొత్త గడువులపై విస్తృత ప్రచారం చేయాలని జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# బంగాళాఖాతంలో అల్పపీడనం

## అధికారులను అప్రమత్తం చేసిన హోంమంత్రి



**విశాఖపట్నం :** బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడటంతో ఏపీ ప్రభుత్వం అప్రమత్తమైంది. భారీ వర్షాలంటే వాతావరణ శాఖ హెచ్చరించింది. ఉత్తరాంధ్రలో పలు చోట్ల ఇప్పటికే వర్షాలు కురుస్తుండటంతో హోం మంత్రి అనిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. అన్ని జిల్లాల్లో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు- చేయాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని, క్షేత్రస్థాయిలో అధికారులు అందుబాటులో దిశా నిర్దేశం చేశారు. సహాయక చర్యలు చేపట్టేందుకు ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది సిద్ధంగా ఉండాలన్నారు. ప్రమాదకర హోర్డింగ్‌లు, కూలిన చెట్లను వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. మరోవైపు ఉత్తరాంధ్ర జిల్లాల్లో భారీ వర్షాలపై మంత్రి అచ్చెన్నాయుడు అధికారులను అప్రమత్తం చేశారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడం కారణంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలపై శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ మహేశ్వర్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడారు. వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేనందున సముద్రంలో వేటకు వెళ్లొద్దని మత్స్యకారులకు సూచించారు. ఎలాంటి పరిస్థితులను ఎదుర్కొనేందుకైనా అధికారులు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. కాల్వలు, చెరువులకు గండ్లు పడకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. భారీ వర్షాల దృష్ట్యా రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వ్యవసాయ శాఖ అధికారులకు మంత్రి దిశానిర్దేశం చేశారు.

# ఏపీఎస్ఆర్టీసీలో పదోన్నతులకు సీఎం చంద్రబాబు గ్రీన్ సిగ్నల్

**డ్రైవర్లు, కండక్టర్లు సహా 3,000 మందికి లబ్ధి**

**సిబ్బంది చిరకాల కోరిక నెరవేర్చిన ప్రభుత్వం**

**సీఎం, రవాణా మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన ఉద్యోగ సంఘాలు**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్ఆర్టీసీ) ఉద్యోగుల చిరకాల స్వప్నం నెరవేరింది. ఎంతోకాలంగా పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్న సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఉద్యోగుల ప్రమోషన్లకు సంబంధించిన దస్త్రానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోదముద్ర వేశారు. ప్రభుత్వ తాజా నిర్ణయంతో సంస్థలో పనిచేస్తున్న దాదాపు 3,000 మంది అర్హులైన ఉద్యోగులకు పదోన్నతులు లభించనున్నాయి. ఈ నిర్ణయంతో డ్రైవర్లు, కండక్టర్ల నుంచి మొదలుకొని గ్యారేజీ సిబ్బంది, సూపర్‌వైజర్ల వరకు వివిధ కేడర్లలో అర్హులైన సిబ్బందికి ప్రయోజనం చేకూరనుంది. చాలా ఏళ్లుగా పదోన్నతులు లేక ఒకే హోదాలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఇది ఎంతో ఊరటనిచ్చే అంశమని కార్మిక సంఘాలు పేర్కొంటున్నాయి. ప్రభుత్వ నిర్ణయం తమ కుటుంబాల్లో సంతోషాన్ని నింపిందని ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి పదోన్నతులకు పచ్చజెండా ఊపడంపై ఉద్యోగ సంఘాల నేతలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి నేషనల్ మజ్దూర్ యూనియన్ (ఎన్ఎంయూ), ఎంప్లాయీస్ యూనియన్ ప్రతినిధులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## అసోసియేషన్ ఆఫ్ కన్సల్టింగ్ సివిల్ ఇంజనీర్స్ (ఇండియా) ఎన్నికలు విజయవంతంగా ముగిసాయి.



ఇందుకు సంబంధించిన ఫలితాలను ప్రకటించడం జరిగింది. ఇందులో ఎ సి సి ఈ(ఇండియా) నేషనల్ జనరల్ సెక్రటరీగా కాశీరామ్ ఆడెపు,మరియు జే బీమ్ రావు హైదరాబాద్ సెంటర్ కు చైర్మన్ గా ఎన్నిక కావడం పట్ల హైదరాబాద్ సెంటర్ సభ్యులు వారికి శుభాకాంక్షలు తెలియజేసారు.

## వినాయక శోభాయాత్ర మార్గంలో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలి



**కామారెడ్డి ఆగస్టు 23 (సమయం న్యూస్)**కామారెడ్డి జిల్లాబాన్సువాడలో వినాయక శోభాయాత్ర మార్గంలో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర సూచించారు బాన్సువాడ పట్టణంలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర రూట్ మ్యాప్ ను మంగళవారం సబ్ కలెక్టర్ కిరణ్మయితో కలిసి పరిశీలించారు వారి వెంట డీఎస్పీ విఠల్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు విద్యుత్ శాఖ అధికారులు గ్రామ పెద్దలు ఉన్నారు

### బాన్సువాడ కల్కి చెరువు పరిశీలన

కల్కి చెరువు పరిసరాలను ఎస్పీ రాజేష్ చంద్ర పరిశీలించారు ఈ సందర్భంగా అధికారులు విద్యుత్ తీగలు వీధిదీపాలు తదితర అంశాలను సమీక్షించారు ప్రజలు శాంతియుతంగా నిమజ్జన ఉత్సవాలను నిర్వహించుకోవాలని సూచించారు భద్రతాపరంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శోభాయాత్రలో పోలీసులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు శోభాయాత్రలో పాల్గొనేవారు అధికారులతో సహకరించి పండుగను విజయవంతం చేయాలని కోరారు .కార్యక్రమంలో సీఐ అశోక్ మాసాని శ్రీనివాస్ రెడ్డి, గడమల లింగమేశ్వర్, దాసరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## ఓటరు జాబితాపై నియోజకవర్గ స్థాయి రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం




**కొడంగల్, ఆగస్టు 26(సమయం న్యూస్) :** కొడంగల్ పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బి. విజయ్ కుమార్ ఓటరు జాబితాపై నియోజకవర్గ స్థాయి రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఓటరు జాబితా,నూతన ఓటర్ల నమోదు తదితర అంశాలపై చర్చించారు. రాజకీయ నాయకులు పోలింగ్ బూత్ ల వారీగా బీఎల్ఏ లను నియమించుకోవాలని సూచించారు. సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ అనిత, రెవిన్యూ అధికారులు,సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## వెలుగులు జిమ్మిన వీధి లైటు.



**రాయపోల్, ఆగస్టు 25:** కొన్ని రోజులుగా పనిచేయకపోయిన వీధి లైటును పంచాయతీ సిబ్బంది సోమవారం మరమ్మతు చేసి మళ్లీ వెలిగించారు.గత కొద్ది రోజుల క్రితం మండల కేంద్రం రాయపోల్ ఎస్సీ కాలని 4వ వార్డులో విదిలైటు వెలుగక పోవడం తో సమయం న్యూస్ లో వెలగని విధి లైటు అని వార్త కథనం వచ్చింది.ఆలస్యంగా స్పందించిన పంచాయితీ సిబ్బంది విధి లైటు వేయడం తో చీకటిలో ఇబ్బందులు ఎదుర్కొన్న స్థానికులు ఇప్పుడు ఉపశమనం పొందారు.

రాత్రి వేళల్లో చీకటితో సమస్యలు ఎదుర్కొంటున్న ప్రజలు, లైటు వెలగడంతో సంతోషం వ్యక్తం చేశారు. సమస్యను వెంటనే పరిష్కరించిన పంచాయితీ సిబ్బంది పై ప్రశంసలు కురిపించారు.స్థానికులు మాట్లాడుతూ ఇకపై రాత్రి వేళల్లో ఎలాంటి ఇబ్బందులు ఉండవని స్పందించి లైటు మరమ్మతు చేసిన పంచాయితీ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో కారొబార్ ప్రసాద్, హెల్పర్ రాములు తదితరులు ఉన్నారు.

## సీజ్ చేసినా దర్జాగా తరగతులు

# విద్యాశాఖ మౌనం వెనక మర్మమేమిటి?

**నియమ నిబంధనలు**

**కార్పొరేట్ విద్యాసంస్థకు వర్తించవా?**

**విద్యార్థి సంఘాలు డబ్బుకు దాసోహమయ్యాయా?**



**కామారెడ్డి, ఆగస్టు 26(సమయం న్యూస్) :** కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలోగుర్తింపు లేకుండా తరగతులు నడపకూడదని స్పష్టమైన నిబంధనలు ఉన్నా, కార్పొరేట్ విద్యాసంస్థ బహిరంగంగానే ఉన్నత తరగతులు నడుపుతున్న విషయం పట్టణం లో చర్చనీయాంశం గా మారింది. డీఈవో కార్యాలయం పలుమార్లు అనుమతులు నిరాకరించినా, ఎంఈఓ సీజ్ చేసినా %-% మరుసటి రోజే తరగతులు తిరిగి ప్రారంభం అవుతున్నాయి. ఈ ధైర్యం వీరికి ఎక్కడి నుంచి వస్తోందని ప్రజల్లో ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి.ఇంత దర్జాగా తరగతులు నిర్వహించడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేస్తోంది.ప్రతి విషయానికి నియమనిబంధనలు కొన్ని ఉంటాయి వందశాతం నియమాల ప్రకారం లేకపోయినా కనీసం కొన్నయినా పాటించాలి..అలా చూడాల్సిన బాధ్యత సంభందిత అధికారులది.కానీ బాన్సువాడ పట్టణం లోని ఓ కార్పో "రేటు" విద్యా సంస్థకు అవేమి పట్టవు.తమకు నచ్చినట్లు చేసుకుంటాం.ఏమైనా చేసుకోండి అనే రీతిలో వ్యవహరిస్తున్నారు.

**ఎప్పుడు అప్పై చేశాయి - ఎన్ని సార్లు నిరాకరణలు?**

కార్పొరేట్ సంస్థ 06 జూన్ 2025న గుర్తింపు కోసం దరఖాస్తు చేశాయి. డీఈవో అనుమతులు నిరాకరించాడు.

**హైకోర్టుకు వెళ్ళినా కూడా ఫలితం రాలేదు.**

04 జూలై 2025న మళ్లీ దరఖాస్తు చేసుకున్నా, డీఈవో మరోసారి నిరాకరించాడు.రెండు నెలల్లో రెండుసార్లు నిరాకరణలు వచ్చినా, ఈ సంస్థ తరగతులు యథాతథంగా కొనసాగించడం చట్టవ్యతిరేకం అని ప్రజలు మండిపడుతున్నారు.

**సీజ్ చేసినా మరుసటి రోజు క్లాసులు**

ఎంఈఓలు రెండుసార్లు సీజ్ చేసిన తరగతులు, మరుసటి రోజే తిరిగి తెరచబడ్డాయి. "సీజ్ చేసిన తర్వాత కూడా క్లాసులు నడిస్తే అధికారులు ఏం చేస్తున్నారు?" అన్న ప్రశ్న గట్టిగా వినిపిస్తోంది.

**కోచింగ్ సెంటర్ అనే ముసుగు**

యాజమాన్యం "ఇది పాఠశాల కాదు, కోచింగ్ సెంటర్ మాత్రమే" అని తప్పించుకోవడానికి ప్రయత్నిస్తోంది. కానీ ఉదయం నుంచి సాయంత్రం వరకు క్లాసులు, డ్రెస్ కోడ్, టైమ్ టేబుల్, ఫీజులు అన్నీ పాఠశాల తరహాలోనే ఉండడంతో ప్రజలు దీన్ని ప్రచ్ఛన్న పాఠశాల నిర్వహణగా అభివర్ణిస్తున్నారు.

**ప్రభుత్వ అనుమతులు లేకుండా తరగతులు నడిపితే అధికారుల బాధ్యత**

విద్యా చట్టాల ప్రకారం -

గుర్తింపు లేకుండా తరగతులు నడపడం నేరం.


అలాంటి సంస్థలపై డీఈవో లేదా కలెక్టర్ తక్షణమే కేసు నమోదు చేయాలి.

CrPC 188 కింద FIR పెట్టాలి.

అవసరమైతే పోలీసు బలగాల సహాయంతో పాఠశాలను పూర్తిగా మూసివేయాలి.

సంబంధిత సంస్థను బ్లాక్‌లిస్ట్ చేసి, భవిష్యత్తులో ఎలాంటి అనుమతులు ఇవ్వకూడదు.





అక్కడ చదువుతున్న విద్యార్థులను ఇతర గుర్తింపు ఉన్న పాఠశాలలకు మారుస్తూ రక్షణ చర్యలు చేపట్టాలి.

కానీ ఇవన్నీ చేయకుండా అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరించడం ప్రజల్లో అసహనానికి దారితీస్తోంది.

**నియమ నిబంధనలు చిన్నవారికేనా?**

చిన్న ప్రైవేట్ స్కూళ్లలో పత్రాలు పూర్తి కాకపోతే వెంటనే సీజ్ చేస్తున్నారు. కానీ కార్పొరేట్ విద్యాసంస్థల విషయంలో మాత్రం అధికారులు కళ్ళు మూస్తున్నారు. "నియమ నిబంధనలు అందరికీ వర్తించాలి. పెద్దలకి మినహాయింపులు ఎందుకు?" అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**విద్యార్థి సంఘాల మౌనం వెనక?**

...చిన్న సమస్యలపైనా ఆందోళనలు చేసే విద్యార్థి సంఘాలు, ఈసారి మాత్రం పూర్తిగా నిశ్శబ్దం వహించడం అనుమానాలకు తావిస్తోంది. "నోట్ల కట్టలే వీరి నోర్లు మూయిస్తున్నాయా?" అని ప్రజల్లో చర్చ సాగుతోంది.

**నిరుద్యోగుల డిమాండ్...** స్థానిక నిరుద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తూ ,కార్పొరేట్ విద్యాసంస్థలు అనుమతులు లేకుండా క్లాసులు నడపగలిగితే మేమెందుకు కాదు? మాకూ అదే హక్కు ఇవ్వాలి. మేమూ ప్లే స్కూల్స్ పెట్టుకుంటాం అని డిమాండ్ చేస్తున్నారు.

మొత్తానికి, డీఈవో నిరాకరణలు, ఎంఈఓ సీజ్ చర్యలు, కోర్టు ఆదేశాలు ఉన్నా %-% కార్పొరేట్ విద్యాసంస్థ బహిరంగంగానే తరగతులు నడుపుతున్నాయి. విద్యాశాఖ మౌనం వెనక పెద్ద లావాదేవీలున్నాయా? విద్యార్థి సంఘాలు డబ్బుకు దాసోహమయ్యాయా? నియమ నిబంధనలు అందరికీ సమానమా లేదా కార్పొరేట్లకు వేరే రాయితీలా? అన్న ప్రశ్నలు జిల్లాలో హాట్ టాపిక్‌గా మారాయి.

**సబ్ కలెక్టర్ కు,మండల విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు.....**బాన్సువాడ పట్టణంలో ఎటువంటి అనుమతులు లేకుండా కోచింగ్ సెంటర్ పేరుతో తరగతులను నిర్వహించడం పై స్థానిక ట్రస్మా ప్రతినిధులు ఇటీవల విద్యాశాఖ అధికారికి స్థానికగా ఉండే సబ్ కలెక్టర్ గారికి ఫిర్యాదు చేయడం జరిగింది. ఒక సంస్థకు అనుమతులు లేకుండా తరగతులు నిర్వహించడానికి అనుమతులు ఇచ్చినట్లయితే మిగిలిన పాఠశాలకు కూడా అదే నియమాన్ని వర్తింపజేయాలని వారు కోరుతున్నారు. ఏడవ తరగతిలో ఉన్న పాఠశాల లో 8వ తరగతి నడుపుకోవడానికి, పదవ తరగతి ఉన్న పాఠశాలలో ఇంటర్మీడియట్ నడపడానికి తమకు కూడా అనుమతులు ఇవ్వాలని ఈ సందర్భంగా ప్రశ్నా ప్రతినిధులు కోరారు.అడ్మిషన్స్ ఏదో ఒక దగ్గర చేర్పించి తాము కూడా కోచింగ్ సెంటర్ పేరుతో తరగతులను నిర్వహించుకుంటామని ట్రస్మా సభ్యులు కోరారు.

# వలస సహాయ కేంద్రం సేవలు సద్వినియోగం చేసుకోవాలి

**● కోస్గిలో ఎంఆర్ సీని ప్రారంభించిన కలెక్టర్**



**కోస్గి, ఆగస్టు 26(సమయం న్యూస్) :** కొడంగల్ నియోజకవర్గంకోస్గి పట్టణంలో ఏర్పాటు చేసిన వలస సహాయ కేంద్ర సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. అంతర్జాతీయ వలస సంస్థ, ఆహార వ్యవసాయ సంస్థ సంయుక్తంగా కలిసి మైగ్రేషన్ మల్టీ పార్ట్ నర్ ట్రస్టు ఫండ్ అలాగే రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో నేషనల్ వర్కర్స్ వెల్ఫేర్ ట్రస్ట్, వాసన్ సంస్థ ఆధ్వర్యంలో కోస్గి పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయ ఆవరణలోని నమూనా ఇందిరమ్మ గృహంలో( మోడల్ ఇందిరమ్మ ఇల్లు) ఏర్పాటు చేసిన వలస సహాయ కేంద్రాన్ని, కేంద్రానికి సంబంధించిన మొబైల్ వ్యాన్ ను మంగళవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ.. నేషనల్ వర్కర్స్ వెల్ఫేర్ ట్రస్ట్, వాసన్ సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని నిజామాబాద్, నారాయణ పేట జిల్లాలలో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ వలస సహాయ కేంద్రాలను ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ ప్రాజెక్టులో భాగంగా వాతావరణ మార్పుల వల్ల కలిగే వైపరిత్యాలను తట్టుకునేందుకు, గ్రామాలలోని వలస కుటుంబాలకు, ఆయా కుటుంబాల మహిళలు, యువతకు వ్యవసాయ,వ్యవసాయేతర జీవనోపాధులను మెరుగుపర్చుకునేందుకు అవసరమైన శిక్షణలు, నైపుణ్యాలు ఇవ్వడం జరుగుతుందని, అలాగే సురక్షితమైన క్రమబద్ధమైన వలసల గురించి వారి మానసిక శ్రేయస్సు గురించి అవగాహన, మార్గదర్శకం, సలహాలు సంప్రదింపుల సేవలను వలస సహాయ కేంద్రం ద్వారా పొందవచ్చని కలెక్టర్ వివరించారు. వలస సహాయ కేంద్రానికి అనుబంధంగా వలస సహాయ కేంద్రం( మారుమూల గ్రామాలకు సమా చారం, అవగాహన కోసం) మొబైల్ వ్యాన్ ఉపయోగ పడుతుందన్నారు. వలస సహాయ కేంద్రం, మొబైల్ వ్యాన్ సేవలతో పాటు కేంద్రానికి అనుబంధంగా ప్రవాసీ కౌన్సిలింగ్ సెంటర్ కు టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ 1800- 599-1393 పని చేస్తుందని ఆమె తెలిపారు. జిల్లాలోని కోస్గి మండలంలో ఎంపిక చేసిన గ్రామాల్లో అవగాహన,శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తారని చెప్పారు.రెండేళ్ల పాటు ఈ వలస సహాయ కేంద్రం సేవలు అందుతాయని చెప్పారు. గత ఫిబ్రవరి లో జిల్లాలో వలసల గురించి తెలుసుకునేందుకు జపాన్ కు చెందిన ఓ సంస్థ సభ్యులు నారాయణపేట కు వచ్చారని ఆమె గుర్తు చేశారు.జిల్లాలో వలసల నివారణకు ఇలాంటి పెద్ద పెద్ద ప్రాజెక్టులు మరెన్నో రావాలని తద్వారా వలసలు లేని జిల్లాగా నారాయణపేట మారాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ వార్ల విజయకుమార్, డీఆర్ డీ ఏ మొగులప్ప,తహసిల్దార్ బక్క శ్రీనివాస్, ఎంపీడీఓ శ్రీధర్, మున్సిపల్ కమిషనర్ నాగరాజు మాట్లాడుతూ.. ఇలాంటి ప్రాజెక్టులు జిల్లాకు ఎన్నో రావాలని, వాటి ద్వారా జిల్లాలో వలసలు పూర్తిగా నివారించబడాలని అన్నారు. వలస సహాయ కేంద్రం టోల్ ఫ్రీ నంబర్ ను విస్తృతంగా ప్రచారం చేయాలని నిర్వాహకులను కోరారు. కేంద్రానికి తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తామని వారు తెలిపారు. ఐ ఓ ఎం రాష్ట్ర సమన్వయకర్త జలజ, సహాయ సమన్వయకర్త మార్ష్ ఆశీర్, సంస్థ ఫీల్డ్ ఫెసిలిటెటవర్స్ పాల్గొన్నారు.

# రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు

**కొడంగల్, ఆగస్టు 26:(సమయం న్యూస్) :** ఎస్ ఎం ఎ ఎం పథకం 2025-26 లో భాగంగా రైతులకు సబ్సిడీపై వివిధ రకాల వ్యవసాయ పనిముట్లు అందించడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి జి.తులసి తెలిపారు. SC, ST, మహిళా, చిన్న మరియు సన్నకారు రైతుల (5 ఎకరాల లోపు భూమి కలిగిన వారు)కు 50% సబ్సిడీ లభిస్తుంది. పెద్ద కారు రైతులకు 40% సబ్సిడీ ఉంటుందాన్నారు వ్యవసాయం చేస్తూ ఇప్పటి వరకు యాంత్రీకరణ పథకంలో లబ్ధి పొందని రైతులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది అని తెలిపారు. ఇందులో బ్యాటరీ స్ప్రేయర్లు - 250, పవర్ స్ప్రేయర్లు - 42, రోటావేటర్లు - 13, సీడ్ కమ్ ఫర్టిలైజర్ డ్రిల్ (విత్తనాల-ఎరువుల డ్రిల్ యంత్రం) - 03, డిస్క్ హారో, కల్టివేటర్లు, %వీదీ% ప్లౌ, కేజ్ వీల్స్ % రోటో పడ్లర్ - 20, బండ్ ఫార్మర్ - 01, బండ్ ఫార్మర్ (PTO ఆధారిత) - 01, పవర్ వీడర్ - 02, బ్రష్ కట్టర్ %-% 03, పవర్ టిల్లర్లు - 02, స్ట్రా బాలర్స్ - 01అందించనున్నారు. దరఖాస్తు చేసుకునే వారు అప్లికేషన్ ఫారం, పట్టాదారు పాస్‌బుక్ (జిరాక్స్), ఆధార్ కార్డు (జిరాక్స్), ట్రాక్టర్ RC (జిరాక్స్) (అవసరమైతే), భూసార పరీక్ష కార్డు ఈ నెల 30వ తేదీ వరకు ధరకాస్తూ చేసుకోవచ్చు. లబ్ధిదారుల ఎంపిక సంబంధిత పరికరం సరఫరా చేసే కంపెనీ పేరున Demand Draft (DD) తీసుకురావాల్సి ఉంటుంది అని మండల వ్యవసాయ అధికారి జి. తులసి తెలిపారు.

# ప్రకృతి హితుడు..ఏకోదంతుడు

- ప్రకృతిలో లభించే వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపే వినాయక చవితి.
- మట్టి విగ్రహానికి వివిధ ఆకులతో పూజలు చేయడం సాంప్రదాయం.
- నేడు కొలువుదీరనున్న ఉత్సవ గణపతులు.



**రాయపోల్,ఆగస్టు26:** గణేష్ నవరాత్రులు వచ్చాయంటే చాలు భారీ గణనాథులు... ఆకట్టుకునే మండపాలు... రంగురంగుల విద్యుత్ దీపాలతో చిన్నా, పెద్ద అనే తేడా లేకుండా అందరూ ఈ ఉత్సవాల్లో నిమగ్నమవుతారు. పల్లెలు,పట్టణాలు అనే తేడా లేకుండా మండల వ్యాప్తంగా రేపు వినాయక చవితి ఉత్సవాలకు ముస్తాబయ్యాయి. ఇంట్లోనే కాకుండా దేవాలయాలు వివిధ యువజన సంఘాలు ఏర్పాటుచేసిన మండపాలు గణనాథులు నేడు కొలువుదీరనున్నారు. నవరాత్రి ఉత్సవాలకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. నాలుగు రోజులుగా వివిధ విగ్రహ దుకాణాల్లో భక్తుల కొలహలంతో కిక్కిరిసిపోయాయి. వివిధ రకాలైన ముహూర్తులు అందుబాటులో ఉండడంతో వారి అభిరుచికి నచ్చినట్లు కొనుగోలు చేస్తున్నారు.సనాతన ధర్మంలో ప్రతి పండుగా ప్రకృతి తో ముడిపడి ఉంటుంది. పంచభూతాలతో ఎలా నడుచుకోవాలో ప్రకృతిని ఏ విధంగా సద్వినియోగం చేసుకోవాలో పండుగలు తెలియజేస్తాయి. సంక్రాంతి రైతుల పండుగ గా, విజయదశమి ఆయుధపూజ పండుగగా, బతుకమ్మ పూల పండుగగా, ఉగాది షుద్రుషుల (జీవితంలో సుఖదుఃఖాలకు ప్రతీక) పండుగగా, రాఖీ అన్నా, చెల్లెళ్ల అనుబంధానికి గుర్తుగా జరుపుకుంటారు. ఇక తొలి పూజ అందుకునే గణనాథుడికి ఏకదంతుడిగా మరో పేరుంది. ఏకదంతుడి పండుగను సాంప్రదాయ, నియమనిష్ఠలను పాటిస్తూ నవరాత్రి ఉత్సవాలను నిర్వహించుకోవాలని పెద్దలు, పండితులు సూచిస్తున్నారు. మానవాళికి ఆయుర్వేదంలో ఔషధంగా ఉపయోగపడే జీవరాసులకు మేలు చేసే పత్రాలతో నవరాత్రి పూజలు చేయడం ఆనవాయితీగా వస్తుంది. పురాణాల్లో సంస్కృత పేరుతో ఉన్న ఈ పత్రాలు (ఆకులు) అన్ని చోట్లా లభిస్తాయి. ప్రకృతిలో లభించే వీటన్నింటిని కాపాడుకోవాలని చెప్పేదే ఈ వినాయక చవితి పండుగ.నేడు మండల వ్యాప్తంగా వాడవాడలా వినాయకుడి విగ్రహాలు ఆయా మండపంలలో కొలువుదీరనున్నాయి. పత్రాలను సంస్కృతం లోమాచి పత్రం-చేమంతి ఆకు, దుర్వ పత్రం-గరిక,ఆపామార్గ పత్రం -ఉత్తరేణి ఆకు,దత్తూర పత్రం - ఉమ్మెంత ఆకు,బిల్వ పత్రం - మారేడు దళం,బదరీ పత్రం - రేగుచెట్టు ఆకు, చూత పత్రం - మామిడి ఆకు,కరవీరపత్రం - గన్నేరు ఆకు,మరువక పత్రం - దవనం, శమీ పత్రం - జమ్మి చెట్టు ఆకు,సిందూర పత్రం - వావిలి ఆకు (నీళ్లలో మరిగించి ఆ నీళ్లతో స్నానం చేస్తే ఒళ్ళు నొప్పులు తగ్గించే వావిలి ఆకు) అశ్వర్థ పత్రం - రావి చెట్టు ఆకు, దాడిమి పత్రం - దానిమ్మ చెట్టు ఆకు,జాజి పత్రం - మల్లె ఆకు, అర్జున పత్రం - మద్ది చెట్టు ఆకు, అర్క పత్రం - జిల్లేడు ఆకు.

**మట్టి విగ్రహాలు పర్యావరణ హితం.**

మట్టి విగ్రహాలకు ఈ పత్రాలతో పూజలు చేసి శాస్త్రబద్ధంగా నిమజ్జనం చేస్తే తగిన ఫలితం లభిస్తుందని పురాణాలు చెబుతున్నాయి. ఆ విధంగా పర్యావరణానికి మేలు కలుగుతుందని దీంతో మానవాళి మనవడకు ఇబ్బంది ఉండదని శాస్త్రాలు చెబుతున్నాయి. ఈ దిశగా రాను రాను అన్ని ప్రాంతాల్లో మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకుంటే పర్యావరణానికి హాని లేకుండా ఉంటుంది.

# మట్టి గణపతులను పూజిద్దాం-పర్యావరణాన్ని కాపాడుదాం

- మట్టి వినాయకులని పూజించాలని ఎమ్మెల్యే నాయిని పిలుపు
- క్యాంపు కార్యాలయం వేదికగా నగరవాసులకు మట్టి గణపతులను పంపిణీ
- ఎమ్మెల్యే క్యాంపు/బాల సముద్రం



**సమయం న్యూస్ వరంగల్ జిల్లా రిపోర్టర్ :** పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు పిలుపునిచ్చారు.ఈ మేరకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నగరంలోని భక్తులకు,ప్రజలకు స్వచ్ఛందంగా మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు.పంపిణీ అనంతరం వారు మాట్లాడుతూ హనుమకొండ జిల్లా ప్రజలందరికీ ముందుగా వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.ఈ వినాయక నవరాత్రి ఉత్సవాలు పర్యావరణ హితంగా ఉండాలని కోరుతూ నగరంలో 30000 విగ్రహాలకు అందిస్తున్నామని తెలిపారు.ప్రభుత్వం వినాయక మండపాలకు ఉచిత విద్యుత్తు సరఫరా అందిస్తున్నదని వెల్లడించారు.మా వంతుగా చేపట్టిన ఈ కార్యక్రమంలో ప్రజలందరూ స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని కోరారు.ఈ మట్టి గణపతుల పూజతో పాటుగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని అన్నారు.ఇప్పటికే అధికారులకు కచ్చితమైన ఆదేశాలను ఇచ్చామని నవరాత్రి వేడుకలలో ఎటువంటి ఆటంకాలు లేకుండా చూడాలని,నగరంలో ఏర్పాటు చేసిన మండలాలలో పర్యవేక్షణను చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,భక్తులు పాల్గొన్నారు.

# నిజమైన సెక్యులర్ పార్టీ బీజేపీ

- సంస్థాగతం గా బలంగా ఉన్నది మేమే
- స్థానిక ఎన్నికల లో ముస్లింలకు అవకాశం
- బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు
- ( సమయం ఇంటర్వ్యూ లో....)



**ఖమ్మం, ఆగస్టు 26 : ( సమయం న్యూస్ )** దేశంలో నిజమైన సెక్యులర్ పార్టీ బిజెపి మాత్రమే , ఖమ్మం జిల్లాలో తమ పార్టీ సంస్థాగతాపరంగా బలంగా ఉన్నది , రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ముస్లిం మైనార్టీలకు అవకాశం కల్పిస్తామని భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు పేర్కొన్నారు. సమయం ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి యం డి. షఫీ యు జమ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అనేక అంశాలపై పార్టీ పరంగా తన అభిప్రాయాలను ప్రకటించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా గతంలో కమ్యూనిస్టు కోటా గా పేరుగాంచిందని ఇదే సమయంలో ఇతర పార్టీలకు కూడా అసెంబ్లీలో ప్రాతినిధ్యం కల్పించిందని తెలిపారు. ప్రస్తుతం జిల్లా ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని అన్నారు. జిల్లా నుండి ఎన్నికైన వివిధ పార్టీల ప్రజా ప్రతినిధులు ఖమ్మం జిల్లా సమగ్ర అభివృద్ధికి పాటుపడలేదని ఆరోపించారు. మతతత్వ పార్టీ బిజెపి ఎంత మాత్రం కాదని నిజమైన సెక్యులరిజం... పార్టీ ఇజం, హిందుత్వం అంటే ఒక జీవన విధానం అని స్పష్టం చేశారు. రానున్న స్థానిక సంస్థలను దృష్టిలో పెట్టుకొని బూత్ కమిటీలు , పన్నా ప్రముక్ లు , శక్తి కేంద్ర ఇన్చార్జిలతో మరింత నిర్మాణాత్మక బలోపేతంకై కృషి చేస్తున్నామన్నారు. ఒక ప్రశ్నకు సమాధానంగా స్థానిక ఎన్నికలలో ముస్లిం అభ్యర్థులకు అవకాశం కల్పిస్తామని తెలిపారు. సీనియర్లను పట్టించుకోవడంలేదని అపవాదు పై జవాబిస్తూ తాను అందరిని కలిసి వారి అనుభవాన్ని , నైపుణ్యాన్ని వినియోగించుకునే దిశగా అందరి సహాయ సహకారాలను కోరుతూ ముందుకు వెళుతున్నాను అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర నిధులను ఖర్చు పెడుతూ రాష్ట్ర ప్రభుత్వ నిధులను ఖర్చు చేస్తున్నట్లు ప్రకటిస్తోందని ఈ సందర్భంగా నిధుల వినియోగంపై కాంగ్రెస్ ప్రభుత్వం శ్వేత పత్రాన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో రెండు ఎంపీటీసీలు 10 ఉపసర్పంచ్ లు , 1 కార్పొరేటర్ , ముగ్గురు సర్పంచులు తమ పార్టీ కు ఉన్నారని , ఈ సంఖ్య రానున్న ఎన్నికలలో మరింత పెరుగుతుందన్నారు. బీఆర్ఎస్ బి కాంగ్రెస్ పార్టీలు ప్రజల విశ్వసనీయతను , వామపక్షాలు తమ ప్రాబల్యాన్ని కోల్పోయాయని వెల్లడించారు. ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ ఒక పరిశ్రమను తీసుకుని రాలేకపోయారని విమర్శించారు. త్వరలో జిల్లా కమిటీ ప్రకటిస్తామని అనంతరం ఒక నిర్దిష్టమైన కార్యాచరణతో పార్టీ బలోపేతంపై పనిచేస్తామన్నారు. స్థానిక ఎన్నికలలో 10 జడ్పిటిసి స్థానాలను సునాయాసంగా కైవసం చేసుకుంటామని , ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ లో కూడా మెజార్టీ సీట్లను దక్కించుకుంటామని , మరిన్ని సీట్లను , జడ్పిటిసి స్థానాలను పొందేందుకు దృష్టి సారిస్తామన్నారు.

# ముందస్తు వినాయక చవితి వేడుకలు



**సమయం న్యూస్ వరంగల్ జిల్లా రిపోర్టర్:** ఈరోజు స్థానిక పర్వతగిరి మండల కేంద్రంలోని ఎంపీపీ ఎస్ పాఠశాలలో ముందస్తు వినాయక చవితి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో మట్టి వినాయకుని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం అనే అంశం మీద ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి గాయపులింగారెడ్డి గారు మాట్లాడుతూ పర్యావరణానికి హాని లేకుండా వినాయక చవితి వేడుకలు జరుపుకోవాలని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ నవీన్ కుమార్ మాట్లాడుతూ వినాయక చవితి పండుగకు ప్రకృతికి ఉన్న అనుబంధాన్ని వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వలన కృత్రిమ రంగుల వలన జరిగే ప్రమాదం గురించి వివరించడం జరిగింది. మట్టితో విగ్రహాలను తయారుచేసిన విద్యార్థులను అభినందించడం జరిగింది ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ మాజీ హెడ్మాస్టర్ రమేష్ బాబు గారికి మరియు నూతన స్కూల్ కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ నవీన్ కుమార్ గారికి ఘనంగా సన్మానించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాలAAPC చైర్ పర్సన్ నీరటి జ్యోతి గారు ఉపాధ్యాయులు సుభాషిని రామస్వామి నవీన్ కుమార్ కిషన్ పాల్గొన్నారు

# గణపతి మండపం ఏర్పాటులో అపశృతి



**సమయం న్యూస్ వరంగల్ జిల్లా రిపోర్టర్..** వరంగల్ జిల్లా: నెక్కొండ మండలంలోని నెక్కొండ తండా గ్రామంలో గణపతి మండపం ఏర్పాటులో అపశృతి చోటుచేసుకుంది. మండడం ఏర్పాటు కోసం కర్రను మిషన్ తో కట్ చేస్తున్న క్రమంలో బాణోతు పవన్ కు తీవ్ర గాయాలు, తెగిన చేయి, ఆసుపత్రికి తరలింపు....

# SBH కాలనీలో అభివృద్ధి పనులను శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని





**సమయం న్యూస్ వరంగా జిల్లా రిపోర్టర్..** వడ్డేపల్లి,హనుమకొండ.వరంగల్ పశ్చిమ అభివృద్ధిలో భాగంగా ఈ రోజు ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు 60 వ డివిజన్ లోని SBH కాలనీలో మరియు మసీద్ లైన్ లో అంతర్గత రోడ్ల నిర్మాణం కోసం శంకుస్థాపన చేసిన కొబ్బరికాయ కొట్టారు.నిర్ణీత వ్యవధిలో నిర్మాణ పనులను పూర్తిచేసి ప్రజలకు ప్రజా రవాణాకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.నాణ్యత పరమైన ప్రమాణాలను పాటించాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అభినవ్,మాజీ కార్పొరేటర్ నాగరాజు,డివిజన్ అధ్యక్షులు పున్నం చందర్ మరియు నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మదర్ థెరీసా జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన ఎమ్మెల్యే నాయిని.



**సమయం న్యూస్ వరంగల్ జిల్లా రిపోర్టర్..:** వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మదర్ థెరీసా జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ –"మదర్ తెరిసా తన జీవితాన్ని సేవకే అంకితం చేసిన మహానీయురాలు. పేదలు, నిరుపేదలు, అనాథలు, రోగులు ఎవరికైనా తల్లిలా తోడుగా నిలిచి, మానవత్వానికి ప్రతీకగా నిలిచారు. ఇలాంటి మహనీయుల ఆలోచనలు మనందరికీ ప్రేరణగా నిలవాలి. సేవా మార్గంలో మదర్ తెరిసా చూపిన దారిలో నడుస్తూ సమాజానికి అండగా ఉండాలి అని అన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థినిలు అన్ని రంగాల్లో ముందుండాలి

- స్వేరోస్ నిర్వహించిన కార్యక్రమంలో వక్తలు.



**సమయం న్యూస్ వరంగల్ జిల్లా రిపోర్టర్..:** పర్వతగిరి: పర్వతగిరి కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో స్వేరోస్ పర్వతగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో మహిళా సమానత్వ దినోత్సవం మరియు మధర్ థెరీస జన్మదినం సందర్భంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి స్వేరోస్ పర్వతగిరి మండల అధ్యక్షుడు ఎద్దు రాహుల్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా స్వేరోస్ పర్వతగిరి మండల కమిటీ వారు ఎం ఎల్ టి (మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్) విద్యార్థులకు ఉచితంగా 80 నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొందరు మహిళా సి ఆర్ టి లకు సత్కారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి గాయపు లింగారెడ్డి మరియు పర్వతగిరి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ నవీన్ కుమార్ లు మాట్లాడుతూ అమ్మాయిలు అన్ని రంగాల్లో ముందుండాలని అన్నారు. పురుషులతో సమానంగా సమాజంలో ఉన్నత స్థాయిలో స్థిరపడాలనీ మరియు ఎన్ని అవరోధాలు ఎదురైనా ఎదుర్కొంటూ నిలబడి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. స్వేరోస్ నాయకులు మాట్లాడుతూ చదువు ఒకటే జీవితాన్ని మార్చే ఏకైక ఆయుధమని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి స్పెషల్ ఆఫీసర్ నాజియా సల్మా జడ్.పి.హెచ్.ఎస్ పర్వతగిరి సీనియర్ ఉపాధ్యాయులు పాక రమేష్ బాబు స్వేరోస్ వరంగల్ జిల్లా కార్యదర్శి కందికట్ల ప్రవీణ్, అధికార ప్రతినిధి గారే జయరాజ్ జిల్లా నాయకులు బానోత్ రమేష్ మండల నాయకులు జయపాల్, నవీన్, విజయ్, వినోద్ కుమార్ అల్తాఫ్, గౌతమ్ పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదం యువకుడి మృతి



**కొడంగల్,ఆగస్టు 26-(సమయం న్యూస్) :** కొడంగల్ పట్టణంలోని రాయల్ కేఫ్ ముందర TS 34 K 7493 పల్సర్ బైక్ నడుపుతున్న వ్యక్తి తలారి వినోద్ (21) బొంరస్ పేట మండలం ఎనికే పల్లి గ్రామనికి చెందిన యువకుడు కొడంగల్ నుంచి పరిగి రోడ్డు వైపు వెళుతూ ఉండగా పరిగీ నుండి కొడంగల్ కు వస్తున్న ఆర్టీసీ బస్సు నెంబరు TS34 0020 గల ఆర్టీసీ బస్సుకు రాంగ్ రూట్లో వచ్చి ఢీకొనడంతో స్పాట్ లోనే మృతి చెందాడు. మృతుడి బాబాయ్ రామచందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు కొడంగల్ ఎస్సై సత్యనారాయణ తెలిపారు.

# స్టేషన్ రోడ్ లో ఘనంగా జావిద్ జన్మదినోత్సవ వేడుకలు



**ఖమ్మం , ఆగస్టు 26 :( సమయం న్యూస్ )** ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు , ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ జావిద్ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జన్మదిన సందర్భంగా ఖమ్మం రైల్వే స్టేషన్ రోడ్ లో కేక్ కట్ చేసి , వేడుకలు నిర్వహించారు. కాంగ్రెస్ మైనార్టీ నాయకుడు మహమ్మద్ మహబూబ్, నగర కాంగ్రెస్ నాయకుడు ముజాహిద్ , సిటీ కాంగ్రెస్ మైనార్టీ ప్రెసిడెంట్ అబ్బాస్ బా య్ , విక్రమ్ భూపతి రెడ్డి ,ఇర్ఫాన్, రియాజ్ ,జావిద్, ఆసిఫ్ ,ముజామిల్ ,ముక్తార్ పాల్గొన్నారు

# మహిళలకు స్వయం ఉపాధి శిక్షణలు అందించాలి.

● జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్




**నిర్మల్ ఆగస్టు 26( సమయం న్యూస్) :** మహిళలు విభిన్న రంగాల్లో స్వయం ఉపాధి పొందేలా శిక్షణలు అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సారంగాపూర్ మండలం చించోలి సమీపంలోని మహిళా ప్రాంగణంలో జరుగుతున్న శిక్షణా కార్యక్రమాలపై సంబంధిత శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇప్పటివరకు ప్రాంగణంలో సర్పంచ్‌లు, పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులు, మహిళా సంఘాలు, కిశోర బాలికలు తదితరులకు అనేక శిక్షణా కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయని, అలాగే పీఎం విశ్వకర్మ పథకం కింద బ్యూటీషియన్, కంప్యూటర్, కుట్టు రంగాల్లో శిక్షణలు పూర్తయ్యాయని మహిళా ప్రాంగణ జిల్లా మేనేజర్ విజయలక్ష్మి వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో స్వయం ఉపాధి కల్పించేలా మహిళలకు కుట్టుమిషన్, అల్లికలు, టైలరింగ్, బ్యూటీ పార్లర్, పేపర్ బ్యాగ్ తయారీ, ఎంబ్రాయిడరీ, పెయింటింగ్ వంటి రంగాల్లో శిక్షణలు ఇవ్వాలని ఆదేశించారు. మండలాల వారీగా ఆసక్తి గల మహిళలను గుర్తించేందుకు ప్రత్యేక సర్వే చేపట్టాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖలు సమన్వయంతో పనిచేసి, అధిక సంఖ్యలో మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, వివిధ శాఖల అధికారులు విజయలక్ష్మి, మోహన్ సింగ్, నరసింహారెడ్డి, శంకర్, సిడిపిఓ సరిత, మహిళా ప్రాంగణ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణాలను కాపాడేందుకు కలిసి శ్రమిద్దాం

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 26 :( సమయం న్యూస్)** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశించారు. ఐ డి ఓ సి కార్యాలయం లో మంగళవారం జిల్లాస్థాయి రోడ్డు భద్రత కమిటీ సమీక్షా సమావేశం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా ముందుగా రోడ్డు భద్రతకు సంబంధించి, తీసుకుంటున్న చర్యల గురించి సంబంధిత శాఖ అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మోటారు వాహనాలు వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో రహదారి ప్రమాదాలు నానాటికి అధికమవుతున్నా యన్నారు. వాహనాలు కండిషన్ గా లేకపోవడం, అతివేగం, డ్రైవర్ల నిర్లక్ష్యం, ట్రాఫిక్ సిగ్నల్ పాటించకపో వడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నా యన్నారు. ప్రమాదాల భారిన పడిన వారి కుటుంబ సభ్యులు అనాథలవుతున్నారన్నారు. రోడ్డు ప్రమాదాల్లో మరణాల సంఖ్య తగ్గించడానికి పోలీసులు, ఆర్అండ్‌బీ, వైద్యశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయా లన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై కేసులు నమోదు చేసి, జైలు శిక్ష పడేలా చర్యలు చేపట్టాలన్నారు. తరచూ ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి, వాటి నివారణకు జాగ్రత్తలు తీసుకోవాల న్నారు. ప్రతి ద్విచక్రవాహనదారుడు హెల్మెట్ ధరించేలా చూడాలన్నారు. వీటిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని పోలీసు శాఖను ఆదేశించారు. జాతీయ రహదారిలో ప్రమాదాల నివారణకు రబ్బరు వేగ నియంత్రికలు, ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలని రవాణాశాఖను ఆదేశించారు. రహదారుల కూడళ్లు, ధాబాలు, రెస్టారెంట్లలో సీసీ కెమెరాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు అన్ని శాఖలు కలిసి సమన్వయంతో శ్రమిద్దామని అన్నారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, ట్రైబల్ వెల్ఫేర్ ఈ ఈ భద్రాచలం చంద్రశేఖర్, ఆర్ అండ్ బి ఈ ఈ కొత్తగూడెం వెంకటేశ్వర్లు, డిఈ నాగేశ్వరావు, ఎన్ పి డిసి ఎల్ ఎస్. ఇ, మహేందర్, పంచాయతీరాజ్ ఈ ఈ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ ఇల్లందు శ్రీకాంత్, కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ సుజాత, ఆర్డీవో వెంకటరమణ, కొత్తగూడెం నేషనల్ హైవే డి ఈ శైలజ, మెడికల్ డిపార్ట్మెంట్ వీరబాబు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 26 :( సమయం న్యూస్ )** వివిధ సమస్యలతో ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయం అందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ వైద్యులను ఆదేశించారు. మంగళవారం పాల్వంచ మండలం శేఖరం బంజర గ్రామంలోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా కలెక్టర్ ఆరోగ్య కేంద్రంలోని అన్ని విభాగాలను పర్యవేక్షించి, రోగుల రికార్డులు, రిజిస్టర్లు, ఔషధ నిల్వలు, వ్యాక్సిన్ భద్రత, ల్యాబ్ సదుపాయాలను నిశితంగా పరిశీలించారు. తనిఖీ సందర్భంగా వైద్యులు,నర్సింగ్ సిబ్బందితో మాట్లాడిన కలెక్టర్ , ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించి, సమయానికి మంచి వైద్యం అందించాలని ఆదేశించారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించి, విధుల్లో నిర్లక్ష్యం చేయకుండా క్రమశిక్షణతో వ్యవహరించాలని ఆయన ప్రత్యేకంగా సూచించారు. గర్భిణీలు, చిన్న పిల్లలు, వృద్ధులకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, సేవలలో



ఎలాంటి లోపం జరగరాదని ఆయన స్పష్టం చేశారు.

ఆరోగ్య కేంద్రంలో పరిశుభ్రత, మందుల పంపిణీ, హాజరు రికార్డులపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించారు. వ్యాక్సిన్ నిల్వ ఫ్రీజర్‌ను స్వయంగా పరిశీలించి కోల్డ్‌చెయిన్ సక్రమంగా నిర్వహించబడుతోందో లేదో తనిఖీ చేశారు. టీకా భద్రత విషయంలో ఎలాంటి లోపాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా భవనంలోని పైకప్పు స్లాబ్ లీకేజీ సమస్యను గమనించిన కలెక్టర్ సంబంధిత అధికారులకు తక్షణ మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సదుపాయాలను కల్పించాలన్నారు.

జిల్లాలో ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రజలకు నమ్మకమైన వైద్యసేవల కేంద్రంగా మారాలని, వైద్య సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీ లో కలెక్టర్ వెంట డాక్టర్ కృష్ణకుమారి, పి హెచ్ ఓ శ్రీనివాస్, ఎల్ టి శృతి, స్టాఫ్ నర్స్ రాములమ్మ, ఫార్మాసిస్ట్ లలిత, మెడికల్ అసిస్టెంట్ సుధాకర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గర్భస్థ లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకం

- జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి



**ఖమ్మం, ఆగస్టు 26:( సమయం న్యూస్ )** గర్భస్థ లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకమని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ బి. కళావతి బాయి అన్నారు. కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి కార్యాలయంలో మంగళవారం గర్భస్థ పూర్వ, గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం పరిధి జిల్లా అడ్వైజరి కమిటి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఉన్న స్కానింగ్ కేంద్రాలలో జరిగే ప్రతి స్కానింగ్ కు సంబంధించి ఫారం ఎఫ్ రూపొందించి ఆన్ లైన్ లో నమోదు చేయాల్సి ఉంటుందని అన్నారు. ఖమ్మం జిల్లాలో జరిగే ప్రసవాలలో వెయ్యి మంది మగ పిల్లలకు 988 మంది ఆడ పిల్లలు జన్మిస్తున్నారని, గర్భస్థ శిశువుగా ఉన్నప్పుడు స్త్రీ, పురుష లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే పరీక్షలు చేసిన వారికి, చేయించుకున్న వారికి, అందుకు ప్రోత్సహించిన వారికి చట్టప్రకారం మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష, పది వేలు జరిమాన విధించబడుతుందని,అలాగే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. లింగ నిర్ధారణ అరికట్టుటకు ప్రతి నెల స్కానింగ్ సెంటర్లను కార్యాలయ సిబ్బంది, బృందంతో తనిఖీ నిర్వస్తున్నామని అన్నారు. జిల్లాలోని ఆసుపత్రులలో జరుగుతున్న అబార్షన్ కేసులను సైతం స్టడీ చేసి ఎక్కడైనా లింగ నిర్ధారణ కారణంగా అబార్షన్ జరిగిందా అని పరిశీలించాలని డిఎంహెచ్ఓ తెలిపారు. అధికంగా అబార్షన్ జరిగే ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులకు లింగ నిర్ధారణ చేయకుండా ఉండే విధంగా చట్టం పై పూర్తి అవగాహన కల్పించాలని, లింగ నిష్పత్తి సమానమయ్యే దిశగా కృషి చేయాలని, ఏ స్కానింగ్ కేంద్రంలో అధికంగా స్కానింగ్ లు అవుతున్నాయో పరిశీలించి ఆకస్మిక తనిఖీలు చేయాలని అన్నారు. జిల్లా సంక్షేమ శాఖ ద్వారా ప్రజల్లో ఆడపిల్ల అదృష్టమనే అవగాహనతో పాటు ప్రజల్లో చైతన్యం తేవాలన్నారు. పోస్టర్లు, కరపత్రాల ద్వారా చట్టం పై అవగాహన, ఆడపిల్లలు మగపిల్లలతో సమానమేనని, అవకాశం ఇస్తే అన్ని రంగాల్లో రాణిస్తారనే విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. గర్భిణీ లపై అంగన్వాడీ, ఆశా లు ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఎక్కువగా 5, 6 వ నెలల్లో అబార్షన్ లకు అవకాశం ఉంటుందని, వీరు పరీక్షలకు వచ్చేలా ఫాలో అప్ చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, పీవో ఎంసిహెచ్ డా. చందు నాయక్, పీవో ఎన్సివి డా. పి. వెంకట రమణ, ఏడి కె. శ్రీనివాసరావు, డిఎంసి ఎస్డీ. సమ్రీన్, జాగృతి ఎన్జిఓ ఎం. కుముదిని, అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

# ప్రజల ప్రాణాలను కాపాడేందుకు కలిసి శ్రమిద్దాం

● జిల్లాస్థాయి రోడ్డు భద్రత కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు26( సమయం న్యూస్).:** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశించారు. ఐ డి ఓ సి కార్యాలయం సమావేశం మందిరంలో మంగళవారం జిల్లాస్థాయి రోడ్డు భద్రత కమిటీ సమీక్షా సమావేశం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా ముందుగా రోడ్డు భద్రతకు సంబంధించి, తీసుకుంటున్న చర్యల గురించి సంబంధిత శాఖ అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో మోటారు వాహనాలు వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో రహదారి ప్రమాదాలు నానాటికి అధికమవుతున్నాయన్నారు. వాహనాలు కండిషన్ గా లేకపోవడం, అతివేగం, డ్రైవర్ల నిర్లక్ష్యం, ట్రాఫిక్ సిగ్నల్ పాటించకపోవడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. ప్రమాదాల భారిన పడిన వారి కుటుంబ సభ్యులు అనాథలవుతున్నారన్నారు. రోడ్డు ప్రమాదాల్లో మరణాల సంఖ్య తగ్గించడానికి పోలీసులు, ఆర్అండ్‌బీ, వైద్యశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై కేసులు నమోదు చేసి, జైలు శిక్ష పడేలా చర్యలు చేపట్టాలన్నారు. తరచూ ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి, వాటి నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి ద్విచక్రవాహనదారుడు హెల్మెట్ ధరించేలా చూడాలన్నారు. వీటిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని పోలీసు శాఖను ఆదేశించారు. జాతీయ రహదారిలో ప్రమాదాల నివారణకు రబ్బరు వేగ నియంత్రికలు, ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలని రవాణాశాఖను ఆదేశించారు. రహదారుల కూడళ్లు, ధాబాలు, రెస్టారెంట్లలో సీసీ కెమెరాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు అన్ని శాఖలు కలిసి సమన్వయంతో శ్రమిద్దామని కలెక్టర్ అన్నారు.

ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, ట్రైబల్ వెల్ఫేర్ ఈ ఈ భద్రాచలం చంద్రశేఖర్, ఆర్ అండ్ బి ఈ ఈ కొత్తగూడెం వెంకటేశ్వర్లు, డిఈ నాగేశ్వరావు, ఎన్ పి డిసి ఎల్ ఎస్. ఇ, మహేందర్, పంచాయతీరాజ్ ఈ ఈ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ ఇల్లందు శ్రీకాంత్, కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ సుజాత, ఆర్డీవో వెంకటరమణ, కొత్తగూడెం నేషనల్ హైవే డి ఈ శైలజ, మెడికల్ డిపార్ట్మెంట్ వీరబాబు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# సిరికొండ మండలంలో జిల్లా కలెక్టర్ అకస్మిక పర్యటన

- వర్షాలకు దెబ్బ తున్న పంటల పరిశీలన.
- జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ ఆగస్ట్26( సమయం న్యూస్). :** మంగళవారం సిరికొండ మండలం కొండాపూర్ గ్రామ శివారులో ఇటీవలే కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పత్తి పంట, మొక్క జొన్న పంటలను , సిరికొండ మండలం లో ప్రాధమిక సహకార వ్యవసాయ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి స్టాక్ వివరాలు, epaas యంత్రం,నానో యూరియా పై ఆరా అనంతరం KGBV విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి స్టోర్ రూం, వంటగది, హాజరు రిజిష్టర్, FRS, విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్న తీరును పరిశీలించిన జిల్లా పాలనాధికారి రాజర్షి షా.మంగళవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా సిరికొండ మండలలో పర్యటించారు.ఇటీవలే ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పత్తి, మొక్క జొన్న పంటలను పరిశీలించారు.దాదాపుగా 7,8 ఎకరాలలో నష్టపోయిన పంట వివరాలను అడిగి తెలుసుకున్నారు.చిక్ మాన్ ప్రాజెక్ట్ నుండి వస్తున్న నీటిప్రవహానికి గేటు లేకపోవడం తో నీరు పంటలోకి చేరుతున్నదని, గేటు ఏర్పాటు చేయాలని రైతులు కోరారు .తదుపరి సిరికొండ లోని ప్రాధమిక సహకార వ్యవసాయ కేంద్రాన్ని సందర్శించి యూరియా స్టాక్, epaas యంత్రాల పనితీరు, నానో యూరియా వాడే విధంగా అవగాహన పై సంబధిత అధికారులను అడిగి తెలుసుకొని, రైతులు క్యూ లైన్ కట్టకుండా జాగ్రత్తలు పాటించాలని, ఒకేసారి ఎక్కువ మొత్తం లో యూరియా కొనకుండా అవసరమైనంత వరకు మాత్రమే తీసుకోవాలని, సరిపడినంత యూరియా ఉందని, యూరియా కొరత లేదని తెలిపారు.అనంతరం కేజీబీవీ సిరికొండ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు మధ్యాహ్న భోజన సమయంలో పిల్లలతో మాట్లాడి మెనూ ప్రకారం భోజనం ఉంటుందా లేదా అని తెలుసుకోవడం జరిగింది . మెనూ ప్రకారం ఉన్నటువంటి భోజనం పిల్లలు చేస్తున్నట్టు గమనించి సంతృప్తి వ్యక్తం చేశారు.

పాఠశాలలో పిల్లల హాజరు శాతం ఎక్కువగా ఉండే విధంగా చూడవలసిందిగా అదేశించారు. .Inter admissions లో పిల్లల సంఖ్య ను పెంచాలని అదేశించారు .యూనిఫామ్ ,ల్యాబ్ మెటీరియల్స్,IFP గురించి అడిగి తెలుసు కున్నారు. విద్యార్థినుల , STAFF యొక్క డైలీ FRS Attendence qT check చెయ్యడం జరిగింది. పిల్లలతో మాట్లాడుతూ ఇంటర్ పిల్లలకు కెరీర్ గైడెన్స్ దిశగా కొన్ని సలహాలను ఇవ్వడం జరిగింది.

పాఠశాలలోని sick room, డార్మెటరి ను సందర్శించి మెడిసిన్స్ గురించి ఏఎన్ఎం ద్వారా సమాచారాన్ని తెలుసుకున్నారు. సిరికొండ కేజీబీవీ లోని సమస్యల గురించి నీరు, కోతులు, అడవి పందుల , పాముల వస్తున్నాయని వీటి వల్ల ఇబ్బంది పడుతున్నామని, పాఠశాల తరపున రోడ్డు సమస్యను కలెక్టర్ దృష్టి కి తీసుకు వెళ్ళగా సానుకూలంగా స్పందించి ఒక్కొక్కటిగా అన్ని పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.కలెక్టర్ వెంట MRO తుకారాం, ఎంపీడీవో, ప్రిన్సిపల్ సంధ్యారాణి, DAO శ్రీధర్ స్వామి, AE, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు

# హైకోర్టు న్యాయమూర్తులకు మట్టి గణేశ్ ప్రతిమల పంపిణీ





**హైదరాబాద్, ఆగస్టు 26( సమయం న్యూస్).** పర్యావరణ పరిరక్షణలో భాగంగా, మట్టి గణపతి ప్రతిమల వాడకాన్ని ప్రోత్సహించడానికి జీహెచ్ఎంసీ (GHMC) కమిషనర్ ఆర్.వి. కర్ణన్ గారు మంగళవారం తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులకు మట్టి గణేశ్ విగ్రహాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా, కమిషనర్ కర్ణన్ గౌరవ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసి, జీహెచ్ఎంసీ తరఫున మట్టి గణపతి ప్రతిమను అందజేశారు. పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి జీహెచ్ఎంసీ చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని గౌరవ ప్రధాన న్యాయమూర్తి అభినందించారు. అనంతరం, ఆయన కమిషనర్‌ను శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణకు భక్తులు మట్టి వినాయక ప్రతిమలను వినియోగించుకొని పూజలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ చర్య పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా, జీహెచ్ఎంసీ కమిషనర్ హైకోర్టులో పనిచేస్తున్న ఇతర గౌరవ న్యాయమూర్తులకు కూడా మట్టి గణేశ్ ప్రతిమలను అందజేశారు. జీహెచ్ఎంసీ ప్రజలందరినీ మట్టి గణపతి ప్రతిమలను వాడి పర్యావరణ పరిరక్షణలో భాగం కావాలని కోరారు. తదనంతరం సోమాజి గూడ ప్రెస్ క్లబ్ లో కూడా అడిషనల్ కమీషనర్ రఘు ప్రసాద్, చీఫ్ మెడికల్ అధికారి డాక్టర్ పద్మజ, సి పి ఆర్ ఓ ముర్తుజా తో కలిసి ఆయన మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. నగర వ్యాప్తంగా ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా 2 లక్షల మట్టి విగ్రహాల ప్రతిమలను పంపిణీ చేశారు. అందులో ఒక ఫీట్, ఫీటున్నారా, 8 ఇంచుల సైజు గల విగ్రహాలు ఉన్నాయి.

# నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే జిఎంఆర్



**పటాన్ చెరు, ఆగస్టు 26,(సమయం) :**వినాయక చవితి పురస్కరించుకొని పటాన్ చెరు పట్టణంలోని సాకి చెరువులో చేపడుతున్న నిమజ్జన ఏర్పాట్లను పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మంగళవారం ఉదయం పరిశీలించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్తు, గజ ఈతగాళ్లు, క్రేన్లు ఏర్పాటు చేయడంతో పాటు అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో చేసే విగ్రహాలను చెరువులలో నిమజ్జనం చేస్తే జల కాలుష్యం ఏర్పడే ప్రమాదం ఉండటంతో, గత కొన్ని సంవత్సరాలుగా సాకి చెరువు కట్టపై తాత్కాలికంగా గుంతలు తీసి నిమజ్జన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. వినాయక మండపాలు ఏర్పాటు చేసి భక్తులు ఇందుకు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ శివ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి ఎన్జీటి లో ఎదురుదెబ్బ.

నారాయణ పేట లిఫ్ట్ ఇరిగేషన్ పనులను వెంటనే నిలిపివేయాలని ఆదేశం.ఎన్విరాన్మెంటల్ క్లియరెన్స్ లేకుండా పనులు చేపట్టారాదు ఎన్విరాన్మెంటల్ క్లియరెన్స్ వచ్చేవరకు పనులు చేపట్టారాదని నారాయణ పేట లిఫ్ట్ ఇరిగేషన్ చేస్తున్న రాఘావ,మెగా ఇంజనీరింగ్ కంపనీ లకు ఎన్జీటి ఆదేశం.

# పర్యావరణహితంగా మట్టి గణపతులను పూజించాలి

- భారతినగర్ డివిజన్ లో మట్టి వినాయకుల పంపిణీ
- భారతి నగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ రెడ్డి



**పటాన్ చెరు, ఆగస్టు 26,(సమయం) :**సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం భారతినగర్ డివిజన్ వార్డ్ కార్యాలయం లో జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరూ మట్టి వినాయకుని పూజ చేయాలని కోరారు. అందరూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు బదులుగా మట్టి విగ్రహాలను ఉపయోగించాలని ప్రజలకు సూచించారు. ఎల్.ఐ.జీ కాలనీలో వైష్ణవి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన గణేష్ మండపాన్ని కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమాలలో డివిజన్ బి.ఆర్.ఎస్ నాయకులు, స్థానిక నాయకులు, యువత మరియు కాలనీ వాసూలు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని పరిరక్షించేందుకు మట్టి వినాయక విగ్రహాలనే పూజించాలి



**హైదరాబాద్, ఆగస్టు 26 :** పర్యావరణాన్ని పరిరక్షించేందుకు మట్టి వినాయక విగ్రహాలనే పూజించాలని సమాచార పౌరసంబంధాలశాఖ ప్రత్యేక కమిషనర్ సిహెచ్.ప్రియాంక సూచించారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం ప్రాంగణంలోని మీడియా సెంటర్‌లో సుమారు 150 మట్టి వినాయక విగ్రహాలను జర్నలిస్టు సోదరులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణానికి నష్టం జరగకుండా మట్టి వినాయకులనే పూజించాలని, పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని కోరుకుంటూ ప్రజలకు వినాయక చవిత హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు సంచాలకులు డిఎస్ జగన్, జాయింట్ డైరెక్టర్లు కె. వెంకటరమణ, సమాచారశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# యూరియా కొరకు రోడ్డెక్కి ధర్నా చేస్తున్న శివంపేట మండల రైతన్నలు!!



**శివంపేట్ ఆగస్టు 26 (సమయం న్యూస్ ) :** యూరియా కోసం తెల్లవారుజాము నుంచే రైతులు, మహిళా రైతులు వందల సంఖ్యలో బారులు తీరారు. యూరియా రాదని తెలుసుకున్న రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ మెదక్ జిల్లా మండల కేంద్రమైన శివ్వంపేట వ్యవసాయ సహకార సంఘం ముందు ఆందోళన చేసి నర్సాపూర్ తూప్రాన్ ప్రధాన రహదారిపై రాస్తారోకో చేశారు. 40 నిమిషాల పాటు చేసిన రాస్తారోకోతో వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

అక్కడ ఉన్న పోలీస్ సిబ్బంది నచ్చజెప్పిన రైతులు వినకపోవడంతో స్థానిక ఎస్ఐ మధు కర్ రెడ్డి చేరుకుని అధికారులతో మాట్లాడి రేపు యూరియా వస్తాదని రైతులకు తెలపడంతో రైతులు రాస్తారోకోను విరమింపజేశారు. ఈ సందర్భంగా రైతులు, మహిళా రైతులు మాట్లాడుతూ.. వేసిన పంటలకు సమయానికి యూరియా వెయ్యకపోతే దిగబడితో పాటు పంట నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పనులన్నీ వదులుకొని యూ రియా కోసం గంటలకు కొద్ది సమయం కేటాయించి క్యూ లైన్ లో నిలుచుండి మేము పడే బాధ ప్రభుత్వం అధికారులకు కనిపియడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం, అధికారులు స్పందించి యూరియా సరఫరా చేయాలని రైతులు డిమాండ్ చేశారు.

# బిజెపి పార్టీ మెదక్ జిల్లా కార్యదర్శి అశోక్ సాదుల ను ఘనంగా సన్మానించిన ఎంపీ రఘునందన్ రావు!!



**శివంపేట్ ఆగస్టు 26 (సమయం న్యూస్ ):** భారతీయ జనతాపార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో నూతనంగా బీజేపీ మెదక్ జిల్లా కార్యదర్శిగా అశోక్ సాదుల ఎన్నికైన సందర్భంగా మొదటిసారిగా మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు ను బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్డాస్ రాధా మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం రఘునందన్ రావు గారు అశోక్ సాదుల ను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ మెదక్ జిల్లాలో భారతీయ జనతాపార్టీని బలోపేతం చేయాలని అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో భారతీయ జనతాపార్టీ జెండాను ఎగరవేయాలని తెలియజేశారు. అనంతరం మెదక్ జిల్లా కార్యదర్శి అశోక్ సాదుల మాట్లాడుతూ నాపై నమ్మకంతో బాధ్యత ఇచ్చినందుకు పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని, నాకు బాధ్యతను అప్పజెప్పిన రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు గారికి, మెదక్ ఎంపీ రఘునందన్ రావుకు మరియు మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్డాస్ రాధా మల్లేష్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా బీజేపీ నూతన కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్, సంఘసాని సురేష్, రంజిత్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బుచ్చేష్ యాదవ్, నారాయణ రెడ్డి, రాజేందర్, శంకర్ గౌడ్, జిల్లా కార్యదర్శిలు భిక్షపతి, సత్యనారాయణ, జిల్లా కోశాధికారి ఆంజనేయులు గౌడ్, సోషల్ మీడియా ఇంచార్జ్ సంగీత, కార్యాలయ కార్యదర్శి సాయి ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ రమేష్ యాదవ్, మండల అధ్యక్షుడు నీలి నాగేష్ బీజేపీ నాయకులు నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ తూర్పు నియోజకవర్గ ప్రజలకువినాయక చవితి శుభాకాంక్షలు



వరంగల్ తూర్పు నియోజకవర్గ ప్రజలకు,మరియు గణపతి భక్తులందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. విఘ్నేశ్వరుడు ప్రతి ఇంటిలో సుఖశాంతులు, ఐశ్వర్యం నింపాలని, రాష్ట్రానికి అభివృద్ధి, ప్రజలకు ఆనందం కలగాలని కోరుకుంటు న్నాను.గణనాథుడు మన అందరి కష్టాలను తొలగించి, సమృద్ధిని ప్రసాదించాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను. పర్యావరణానికి హాని కలగకుండా, పర్యావరణహిత విగ్రహాలను ప్రతిష్టించి, ఉత్సవాలను సద్భావనతో జరుపుకుందాం

ఇట్లు

నన్నపునేని నరేందర్ గారు

గ్రేటర్ వరంగల్ తొలి మేయర్

వరంగల్ తూర్పుమాజీ శాసనసభ్యులు

# రహదారి విస్తరణ పనుల పరిశీలన

- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు, ఆగస్టు 26,(సమయం):** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు డివిజన్ పరిధిలోని గాంధీ సర్కిల్ నుండి గోనెమ్మ దేవాలయం వరకు చేపడుతున్న రహదారి విస్తరణ, సిసి రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం ఉదయం పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి గారు స్వయంగా పరిశీలించారు. 1.40 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో సిసి రోడ్డు నిర్మిస్తున్నట్లు తెలిపారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా రహదారిని విస్తరిస్తున్నట్లు తెలిపారు. డివిజన్ పరిధిలోని పాత కాలనీలో నూతన సీసీ రోడ్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ప్రజలందరూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. త్వరితగతిన పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

# ఇందిరమ్మ ఇండ్లను నాణ్యత ప్రమాణాలతో నిర్మించుకోవాలి .

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట ఆగస్టు26( సమయం న్యూస్).:** మంగళవారం ఆయన చివ్వేముల మండలం, గుంపుల తిరుమలగిరిలో పందిరి నవ్య నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇల్లు ను పరిశీలించారు. లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లను ఖచ్చితమైన కొలతలతో, ప్రభుత్వం నిర్దేశించిన స్థలములోనే నిర్మించుకోవాలని, స్థానిక మేస్త్రీల తో ఇంటి నిర్మాణాలు చేపట్టాలని, ముందుగా అగ్రిమెంట్ చేసుకోవాలని, ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని, దానిని సద్వినియోగం చేసుకొని త్వరగా ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ గుంపుల తిరుమలగిరి లోని ఉన్నత పాఠశాలను, ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. 9 వ తరగతి కి వెళ్లి విద్యార్థులతో తెలుగు చదివించారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదవాలని, అప్పుడే మంచి ఫలితం వస్తుందని, కష్టపడే మనస్తత్వాన్ని విద్యార్థి దశ నుండే అలవాటు చేసుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. కష్టపడి చదివితేనే భవిష్యత్తు ఉంటుందని, ఎంత కష్టపడి చదివితే, మనకు అంత ప్రతిఫలం వస్తుందని కావున ప్రతి ఒక్క విద్యార్థి కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించి, తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకుని రావాలని అన్నారు. ప్రైమరీ స్కూల్ లో 4,5 తరగతులకు వెళ్లి విద్యార్థులతో ఎక్కాలు చదివించారు, ఇంగ్లీషు, లెక్కలు చేయించారు. పిల్లలు బాగా చదివడం పై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. వంట గదిని పరిశీలించారు. వంట గదిలో వెలుతురు ఉండే విధంగా చూసుకోవాలని, పరిశుభ్రత పాటించాలని కలెక్టర్ అన్నారు. తహసిల్దార్ సంతోష్, ఎంపీడీవో ప్రకాష్ రావు, , ఎంఈఓ కళా రాణి, హెడ్మాస్టర్ బి. శైలజ, హౌసింగ్ ఏఈ ప్రేమలత, పంచాయతీ సెక్రెటరీ పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణంలో పండుగలు నిర్వహించుకోవాలి

- జిన్నారం సిఐ నయీముద్దీన్




**పటాన్ చెరు,జిన్నారం, ఆగస్టు 26,(సమయం) :** శాంతియుత ప్రశాంత వాతావరణం జరుపుకోవాలని జిన్నారం సర్కిల్ ఇన్స్పెక్టర్ నయీముద్దీన్ తెలిపారు. జిన్నారం గుమ్మడిదలలో మంగళవారం ఏర్పాటు చేసిన శాంతి కమిటీ సమావేశం లో ఆయన మాట్లాడుతూ రాబోవు వినాయక చవితి మిలాద్ ఉన్ నబి పండుగల సందర్భంగా మండలాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను, సూచనలను ఇచ్చారు. వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేశారు మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు తెలియజేశారు మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు వినాయక నవరాత్రి ఉత్సవాలు చేసే నిర్వాహకులు తమ వివరాలతో తప్పనిసరిగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మండపాల వద్ద ఉపయోగించే విద్యుత్ ను ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తున్నారని తెలిపారు. విద్యుత్ సిబ్బందికి వినాయక మండప నిర్వాహకులు తమ వివరాలను తెలియజేయాలని సూచించారు . వినాయక ఊరేగింపు కార్యక్రమాలలో డీజే సౌండ్ కు అనుమతులు లేవని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల ఎంపీడీవో ఉమాదేవి, ఎమ్మార్వో పరమేశం, విద్యుత్ ఎడి దుర్గాప్రసాద్, ఏఈ రవీందర్ రెడ్డి,జిన్నారం ఎస్ఐ హనుమంతు,గుమ్మడిదల ఎస్ఐ లక్ష్మీకాంత్ రెడ్డి, అన్ని మతాలకు సంబంధించిన నిర్వాహకులు,తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు రెవెన్యూ ఉద్యోగుల కృషి

- 16 ఏళ్లుగా మట్టి వినాయకుల పంపిణీ.



**నిజామాబాద్ ఆగస్టు26( సమయం న్యూస్).:** పదహారు సంవత్సరములుగా మట్టి వినాయకులను జిల్లాకు తెప్పించి పంపిణీ చేస్తున్నారు. పీ వో పీ వినాయకులు, రంగు రంగుల వినాయకులను మత్రమే ఎంపిక చేసిన తరుణంలోమట్టి వినాయకులను కూడా రంగు రంగులుగా ఎంతో అందంగా ఉన్నావని తెలియజేస్తూ తమ వంతుగా మట్టి వినాయకుల ద్వారా ప్రజలను జాగృతం చేసింది వీరే. ' హెల్పింగ్ హర్ట్స్ ఫౌండేషన్' ఈపేరు బహుశా ఎప్పుడో ఒకసారి ఏదో ఒక చోట విని ఉంటారు. దీని వ్యవస్థాపక అధ్యక్షుడు రమణ్‌రెడ్డి. మరియు కొంతమంది రెవెన్యూ ఉద్యోగులు కలిసి దీన్ని ఏర్పాటు చేశారు . రెవెన్యూ శాఖలో ఎంతో బిజీబిజీగా ఉన్నా.. ఓ వైపు పర్యావరణ పరిరక్షణ.. మరోవైపు సామాజిక సేవ, పేదలకు అండగా నిలిచేందుకు ఈ హెల్పింగ్ హర్ట్స్ ఫౌండేషన్ వేదికగా తమ వంతు సహాయాన్ని అందిస్తున్నారు. ఈరోజు IDOC MLAసుదర్శన్ రెడ్డి మరియు జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణ రెడ్డి చేతుల మీదుగా మట్టి వినాయకులను ఉచితంగా పంపిణీ చేశారు. అంతే కాదు తమ అసోసియేషన్ తరుపున పేద విద్యార్థులకు ఎంబీబీఎస్ పూర్తి చేసేందుకు ఆర్థికంగా సాయపడుతూ వారికి అండగా నిలుస్తున్నారు. రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు రక్తదానం చేసేందుకు విరివిగా క్యాంపులు పెట్టి పలువురి చేత ప్రశంసలు అందుకుంటున్నారు. ఒక మంచి ఆలోచనతో ప్రారంభమైన ఈ మట్టి వినాయకుల వితరణ కార్యక్రమం ఇప్పుడు విస్తరించింది. చాలా మంది ముందుకు వచ్చి తాము కూడా మట్టి వినాయకులను ఉచితంగా పంపిణీ చేయడం ప్రారంభించారు. రెవెన్యూ ఉద్యోగులు ఎంతో బిజీగా ఉన్న ఇలా సామాజిక సేవలో మమేకం కావడం పట్ల ఉద్యోగులు ఎంతో సంతోషముగా ఉన్నారు. ఇట్టి కార్యక్రమంలో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ కిరణ్ కుమార్ నిజామాబాద్ ఆర్డీవో రాజేంద్రకుమార్ కలెక్టరేట్ ఏవో జిల్లా కార్యదర్శి ప్రశాంత్ కుమార్ కోశాధికారి విజయ్ కాంత్ రావు ఉపాధ్యక్షులు భూపతి ప్రభు కలెక్టరేట్ సూపర్నెంట్ శ్రీనివాసరావు డిచ్పల్లి తహసిల్దార్ సతీష్ రెడ్డి కలెక్టరేట్ ఉద్యోగులు రవీందర్ రెడ్డి సంతోష్ ప్రవీణ్ కుమార్ సహచర ఉద్యోగులందరు పాల్గొన్నారు.

# గ్రామాలలో పారిశుధ్య నిర్వహణకు పట్టిష్ట చర్యలు

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- పంచాయతీ శాఖ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి ఆగస్టు 26( సమయం న్యూస్).:** గ్రామాలలో పారిశుధ్య నిర్వహణకు పట్టిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పంచాయతీ శాఖ పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, గ్రామ పంచాయతీలలో చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. కోర్టు కేసులు అటెండ్ అవుతూ ప్రభుత్వానికి సానుకూలంగా తీర్పు వచ్చేలా అవసరమైన డాక్యుమెంట్ సమర్పించాలని అన్నారు. గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతి రోజూ గ్రామాల్లో పారిశుధ్య చర్యలు జరగాలని అన్నారు. గ్రామాలలో ఎక్కడ అక్రమ నిర్మాణాలు జరగకుండా పర్యవేక్షించాలని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి నిర్ణిత షెడ్యూల్ ప్రకారం ఓటర్ లిస్ట్ అప్ డేట్ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, డి ఎల్ పి ఓ లు, ఎంపీ ఓలు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# చెత్త తరలింపు వాహనాల మరమ్మత్తు లో జాప్యాన్ని ఉపేక్షించేది లేదు

- నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి
- కమిషనర్ తో కలిసి వాహన షెడ్,ట్రాన్స్ ఫర్ స్టేషన్ పనితీరు పరిశీలన

**వరంగల్ ఆగస్టు26( సమయం న్యూస్). :** చెత్త తరలింపు వాహనాల మరమ్మత్తు లో జాప్యాన్ని ఉపేక్షించేది లేదని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అన్నారు. బల్దియా హన్మకొండ లో ఏర్పాటు చేసిన వెహికల్ షెడ్ ను మంగళవారం కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి సందర్శించి వాహన షెడ్,ట్రాన్స్ ఫర్ స్టేషన్ పనితీరు ను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ ట్రాన్స్ఫర్ స్టేషన్ పనితీరు వాహనాలు మరమ్మత్తుల పురోగతిని అడిగి తెలుసుకున్న మేయర్ వెహికల్ షెడ్ ప్రాంతంలో గతం లో ఉన్న గుడిసె వాసులకు రెండు పడకల గదులు కేటాయించిన నేపథ్యంలో ఖాళీ ఐన అప్రాంతం లో వెంటనే కాంపౌండ్ వాల్ నిర్మించి ఆవరణలో గ్రీనరీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, షెడ్ లో నల్లరేగడి మట్టి వల్ల బురద అయి వాహనాల రాకపోకలకు ఇబ్బంది గా ఉందని, ఈ ప్రాంతం లో మెటల్ రోడ్ వేయాలని, సులువుగా వాహనాలు సాగేలా ర్యాంప్ ఏర్పాటు చేయాలని, వాహనాలు మరమత్తులు చేయడానికి అన్ని రకాల పనిముట్లు అందుబాటు లో ఉంచి, జాప్యాన్ని నివారించి ఎప్పటికపుడు శానిటేషన్ ఇంజనీరింగ్ సమన్వయం తో పనిచేస్తూ వాహనాల మరమత్తులో ఆలస్యం లేకుండా, చెత్త తరలింపులో జాప్యం జరగకుండా చూడాలని, షెడ్ లో పనిచేసే మెకానిక్ లు సిబ్బందికి కనీస మౌలిక సదుపాయాలైన మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని అన్నారు. సి సి కెమెరా లను పరిశీలించిన మేయర్ మరిన్ని.సి సి కెమెరాలు ఏర్పాటు.చేసి షెడ్ లో భద్రతను మరింత బలోపేతం చేయాలన్నారు. రామ్ పూర్ డంపు సైట్ వద్ద ఇద్దరు పంక్చర్ మెకానిక్ లను ఏర్పాటు చేసి చెత్త తరలింపు వాహనాలు నిలిచిపోకుండా చూడాలన్నారు. వెహికల్ షెడ్ లో నిలిపి ఉన్న వాహనాల నుండి బ్యాటరీలు ఎత్తుకెళుతున్నారని తమ దృష్టికి వచ్చిందని వెంటనే పోలీస్ లకు ఫిర్యాదు చేసి కేసు నమోదు చేసేవిధం గా చూడాలని, బ్యాటరీ లకు లాక్ సిస్టం ఏర్పాటు చేయాలని మేయర్ తెలిపారు.

ఈ కార్యక్రమం లో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి సి హెచ్ ఓ రమేష్ ఇంచార్జి ఎస్ ఈ ,సిటీ ప్లానర్ మహేందర్ రవీందర్ రాడేకర్ ఈ ఈ లు రవికుమార్ మాధవి లత ఏ సి పి ప్రశాంత్ డి ఈ శివానంద్ సానిటరీ సూపర్ వైజర్ నరేందర్ ఏ ఈ లు సంతోష్ కుమార్ ఫణి తదితరులు పాల్గొన్నారు.

# ఐసిసిసి లోని అన్ని మాడ్యూల్స్ సమర్ధవంతంగా పని చేయాలి

- నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి
- కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి ఐసిసిసి లో వివిధ మాడ్యూల్స్ పరిశీలన



**వరంగల్ ఆగస్టు26( సమయం న్యూస్). :** ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్ (ఐసిసిసి) లోని అన్ని మాడ్యూల్స్ సమర్ధవంతంగా పని చేయాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అన్నారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయం లో గల ఐ సి సి సి కేంద్రం లో సిటీ లెవెల్ బెనిఫిట్స్ లో భాగం గా వివిధ మాడ్యూల్స్ పై దృశ్య మాధ్యమం ద్వారా నిర్వాహకులు వివరించిన సమావేశంలో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి మేయర్ పాల్గొన్నారు. ఈ సందర్భం గా ఐసిసిసి లో ఉన్న అన్ని మాడ్యూల్స్ పెలికాన్ సిస్టమ్స్ వి ఎం డి లు, వెహికల్ ట్రాకింగ్ సిస్టం , జిఐఎస్ సిస్టం అన్నింటి పనితీరును దృశ్య మాధ్యమం ద్వారా పరిశీలించిన మేయర్, ఐ సి సి సి పనితీరును మెరుగుపరచడానికి తగు సూచనలు చేస్తూ ఐసిసిసి లో ఉన్న డేటాను జీడబ్ల్యూఎంసి ఏ విధంగా ఉపయోగించుకోవాలో, మరింత సమర్ధంగా డేటాను ఏ విధంగా సేకరించాలో పలు అంశాలపై తగు సూచనలు చేశారు. సమయానుకూలంగా వివిధ అంశాలను అప్డేట్ చేయాలని, కొన్ని కాంపోనెంట్స్ సరిగా లేవని, వాటిని సవరించాలని, జి ఐ ఎస్ కు సంబంధించిన అన్ని మ్యాపులను అప్డేట్ చేయాలని, నీటి సరఫరా, డ్రైనేజీ నెట్ వర్క్ కు సంబంధించిన జీ ఐ ఎస్ లేయర్స్ ను పరిశీలించిన మేయర్, కమిషనర్ సమర్థవంతంగా నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి సి హెచ్ ఓ రమేష్ ఇంచార్జి.ఎస్ ఈ,సిటీ ప్లానర్ మహేందర్,రవీందర్ రాడేకర్ ఏం హెచ్ ఓ డా.రాజేష్ ఈ ఈ మాధవి లత డి ఈ కార్తీక్ రెడ్డి ఐసిసిసి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# జిజ్ఞాస హైస్కూల్లో ముందస్తుగా వినాయక చవితి వేడుకలు.

**రాయపోల్,ఆగస్టు26:** జిజ్ఞాస హైస్కూల్ గజ్వేల్ లో మంగళవారం ముందస్తుగా వినాయక చవితి వేడుకలు సంబరంగా నిర్వహించారు. దీనిలో భాగంగా పర్యావరణహితమైన మట్టి వినాయకులకు విద్యార్థులు పూజలు చేసారు. దీని ద్వారా మట్టి వినాయకులనే పూజించాలని సాంకేతికం ఇచ్చారు. గణేషుడి ఆకృతిలో విద్యార్థుల ప్రదర్శన చూపరులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయినీలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# టీమ్ఇండియా ఫ్యాన్స్‌కు బంపర్ ఆఫర్

## ఆసియా కప్ మ్యాచ్‌లకు 'ఫ్రీ ఎంట్రీ'




టీమ్ఇండియా ఫ్యాన్స్‌కు గుడ్‌న్యూస్. 2025 హాకీ ఆసియా కప్ టోర్నమెంట్‌కు ఉచితంగా పాసులు పొందే అవకాశం దక్కనుంది. ఈ ప్రతిష్ఠాత్మకమైన టోర్నీకి ఈసారి భారత్ ఆతిథ్యం ఇస్తోంది. ఆగస్టు 29న ప్రారంభం కానున్న టోర్నీ సెప్టెంబర్ 7న ఫైనల్ మ్యాచ్‌తో ముగుస్తుంది. ఈ మ్యాచ్‌లన్నీ బిహార్ వేదికగా జరగనున్నాయి. ఈ నేపథ్యంలో టోర్నీకి అభిమానులకు ఉచిత ప్రవేశం కల్పించాలని హాకీ ఇండియా నిర్ణయించింది. బిహార్‌లోని రాజ్‌గిర్ హాకీ స్టేడియంలో ఆసియా కప్ మ్యాచ్‌లు జరుగుతాయి. దేశంలో హాకీకి మరింత ప్రాధాన్యం కల్పించాలన్న ఉద్దేశంతో హాకీ ఇండియా ఫ్రీ ఎంట్రీ కల్పించనుంది. ఈ మేరకు అభిమానులు వెబ్‌సైట్ ద్వారా ఆసియా మ్యాచ్‌లకు ఉచిత పాసులు పొందవచ్చని హాకీ ఇండియా పత్రికా ప్రకటనలో తెలిపింది. ఈ ప్రాసెస్ ముగిసిన తర్వాత, ఎంట్రీ లభించిన అభిమానులకు వర్చువల్ టికెట్ ఇవ్వనున్నట్లు పేర్కొంది. అభిమానులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఈ ప్రక్రియను అందించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపింది. పురుషుల ఆసియా కప్ టోర్నీని రాజ్‌గిర్‌లో నిర్వహించడం భారత హాకీకి ఒక చరిత్రాత్మకం అని హాకీ ఇండియా అధ్యక్షుడు దిలీప్ తుర్కి అన్నారు. అలాగే ప్రతి అభిమాని ఈ జర్నీలో భాగం కావాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. కుటుంబాలు, విద్యార్థులు, యువ ఆటగాళ్లు ప్రపంచ స్థాయి హాకీని ప్రోత్సహించడానికే ఫ్రీ ఎంట్రీ కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. దీని ముఖ్య అదే అని చెప్పారు. అలాగే దేశంలో హాకీ క్రీడను ప్రోత్సహించడానికి తామెంతో కృషి చేస్తామని అన్నారు. ఇది ఒక ఆట మాత్రమే కాదని, ఇది ఒక క్రీడా సంబరం అని పేర్కొన్నారు. 2026 హాకీ వరల్డ్?కప్? టోర్నమెంట్ కూడా క్వాలిఫయర్ రౌండ్?లోనే జరుగుతుంది. ఈ నేపథ్యంలో ఆసియా కప్?లో విజేతగా నిలిచిన జట్టుకు 2026 వరల్డ్?కప్?నకు నేరుగా అర్హత లభిస్తుంది. ఈ టోర్నీలో మె-ుత్తం 8 జట్లు పాల్గొననున్నాయి. ఈ ఎనిమిది జట్లను రెండు గ్రూపులుగా విభజించి పోటీలు నిర్వహిస్తారు. అయితే ఈ టోర్నీలో పాకిస్థాన్, ఒమన్ జట్లు కూడా పాల్గొనాల్సి ఉంది. అయితే ఇటీవల భారత్- పాక్ దేశాల మధ్య ఉద్రిక్తతల వల్ల పాకిస్థాన్ టోర్నీ నుంచి వైదొలిగింది. పాకిస్థాన్ జట్టు భారత్?కు వచ్చి ఇక్కడ ఆడేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చినప్పటికీ, పాక్ భద్రతా కారణాలు సాకుగా చూపించి టోర్నీ నుంచి స్వయంగా వైదొలిగింది. భారత్ వాళ్లను ఎప్పుడూ తిరస్కరించకపోయినా, పాకిస్థాన్ ఇలాంటి నిర్ణయం తీసుకుందని రీసెంట్?గా హాకీ ఇండియా అధ్యక్షుడు దిలీప్ కుమార్ టిర్కీ తెలిపారు. ఆసియా కప్ కోసం 18 మంది సభ్యుల జట్టును భారత్ ప్రకటించింది. స్టార్ ప్లేయర్ హర్మన్‌ప్రీత్ సింగ్ జట్టుకు కెప్టెన్సీన్‌గా వ్యవహరించనున్నాడు.



## బంగారు పతకం కైవసం చేసుకున్న మీరాబాయి


టోక్యో ఒలింపిక్స్ రజత పతక విజేత మీరాబాయి చాను కామన్ వెల్త్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్స్‌లో బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది. అహ్మదాబాద్ వేదికగా జరుగుతున్న ఈ పోటీల్లో భాగంగా ఆమె సోమవారం మొత్తం 193 కిలోల (84 కిలోలు ం 109 కిలోలు) బరువును ఎత్తింది. టోటల్, స్నాచ్, క్లీన్ అండ్ జెర్క్ రికార్డులను మీరాబాయి చాను బద్దలు కొట్టింది. మహిళల 48 కిలోల విభాగంలో ఆమె ప్రథమ స్థానంలో నిలిచింది. 84 కిలోల తన ప్రారంభ స్నాచ్ ప్రయత్నంలో మీరాబాయి కాస్త అసౌకర్యానికి గురైంది. ఆమె కుడి మోకాలిలో నొప్పి రావడంతో ఇబ్బందిపడింది. కానీ ఆమె తన పట్టువిడవకుండా రెండో ప్రయత్నంలో దీన్ని క్లియర్ చేసింది. అయితే 89 కిలోల మూడో ప్రయత్నంలో ఆమె విఫలమైంది. తదుపరి ప్రయత్నంలో ఆమె క్లీన్ అండ్ జెర్క్‌లో ఏకంగా 105 కిలోల బరువును ఎత్తింది. తరువాత దాన్ని109 కిలోలకు పెంచింది. అయితే 113 కిలోల చివరి ప్రయత్నాన్ని ఆమె పూర్తి చేయలేకపోయింది. అయితే టోటల్, స్నాచ్, క్లీన్ అండ్ జెర్క్ రికార్డులను బద్దలుగొట్టిన ఆమె గోల్డ్?ను కైవసం చేసుకుంది. మలేషియా క్రీడాకారిణి ఐరీన్ హెన్రీ 161 కిలోలు (73 కిలోలు ం 88 కిలోలు) ఎత్తి రజతం గెలుచుకుంది. వేల్స్? క్రీడాకారిణి నికోల్ రాబర్ట్స్150 కిలోలు ఎత్తి (70 కిలోలు ం 80 కిలోలు) కాంస్యం సాధించింది. 31 ఏళ్ల మీరాబాయి పారిస్ ఒలింపిక్స్‌లో ఆడిన తర్వాత 49 కిలోల విభాగం నుంచి దిగువకు వచ్చింది. అయితే ఇకపై ఈ విభాగం ఒలింపిక్స్‌లో కనిపించదు. మీరాబాయి చాను గత ఆగస్టులో పారిస్ ఒలింపిక్స్‌లో 4వ స్థానంలో నిలిచింది. ఆ తర్వాత ఆమె మళ్లీ పోటీపడటం ఇదే మొదటిసారి కావడం గమనార్హం. 48 కిలోల వెయిట్?లిఫ్ట్? విభాగంలో ఆమె ప్రపంచ ఛాంపియన్‌షిప్ టైటిల్ సహా 2 కామన్వెల్త్ గేమ్స్ పతకాలు గెలుచుకుంది. అయితే ఆమె 2018 నుంచి ఈ విభాగంలో పోటీ పడలేదు. ఇంగ్లాండ్ వేదికగా 2022 ఆగస్టులో జరిగిన కామన్వెల్త్ క్రీడల్లో వెయిట్ లిఫ్టర్ మీరాబాయి చాను భారత్‌కు బంగారు పతకం అందించింది. 49 కిలోల విభాగంలో స్టార్ వెయిట్ లిఫ్టర్ 201 కేజీల బరువు ఎత్తి అగ్రస్థానంలో నిలిచి స్వర్ణం సాధించింది. కాగా చానుపై హాలీవుడ్ స్టార్, 'థోర్' సినిమాతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన క్రిస్ హేమ్స్‌వర్త్ ప్రశంసలు కురిపించారు. ఇందుకు ఆమె యోగ్యురాలు అంటూ కొనియాడారు. పసిడి పతకం సాధించిన అనంతరం చాను ఇందుకు సంబంధించిన ఫొటోలను తన ట్విటర్ ఖాతాలో పంచుకుంటూ ఆనందం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో బరువులు ఎత్తడాన్ని ఉద్దేశిస్తూ సౌరభ్ సిన్హా అనే యూజర్ ఆమె ట్వీట్‌ను ట్యాగ్ చేస్తూ, 'థోర్ తన సుత్తిని వదులుకునే సమయం వచ్చింది' అంటూ ట్వీట్ చేశాడు. దాన్ని క్రిస్ హేమ్స్‌వర్త్ ట్విటర్ ఖాతాకు ట్యాగ్ చేశాడు. కాగా దీనిపై హాలీవుడ్ స్టార్ స్పందిస్తూ, సిక్కింకు చెందిన చానును ప్రశంసించారు. 'ఆమె యోగ్యురాలు. కంగ్రాట్స్ సైఖోమ్. నువ్వో లెజెండ్' అంటూ ట్వీట్ చేశారు. థోర్ సినిమాల్లో ప్రత్యేకమైన సుత్తితో హేమ్స్‌వర్త్ కనిపించిన విషయం తెలిసిందే. ఆ సుత్తిని ఎత్తగల ప్రత్యేక శక్తులు అతడికే ఉంటాయి.

## ఇద్దరిని రిలీజ్ చేయనున్న బెంగళూరు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ సీజన్ 18 ఛాంపియన్స్ అయిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వచ్చే సీజన్‌కు ముందు తమ ఆటగాళ్లలో చాలా మందిని నిలుపుకోవడం ఖాయం. అయితే, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఇద్దరు ఆటగాళ్లను నిలుపుకోలేకపోతుంది. ఐపీఎల్ నిబంధనల ప్రకారం, ప్రత్యామ్నాయంగా వచ్చే ఆటగాళ్లను తదుపరి సీజన్ కోసం నిలుపుకోవచ్చు. అయితే, తాత్కాలిక ప్రత్యామ్నాయంగా ఎంపికైన ఆటగాళ్లను జట్టులో నిలుపుకోలేరు. ఆర్సీబీ ఇద్దరు తాత్కాలిక ప్రత్యామ్నాయాలను తీసుకువచ్చింది. భారత్, పాకిస్తాన్ మధ్య యుద్ధ ముప్పు కారణంగా ఐపీఎల్ 2025 కొన్ని వారాల పాటు వాయిదా పడింది. ఫలితంగా, జాకబ్ బెథెల్, లుంగి న్గిడి ఫైనల్ మ్యాచ్‌లకు అందుబాటులో లేరు. ఇంతలో, ఆర్సీబీ ఇద్దరు తాత్కాలిక ప్రత్యామ్నాయాలను ఎంపిక చేసింది. ఐపీఎల్‌లో చివరి రెండు మ్యాచ్‌లలో ఆర్సీబీ తరపున ఆడిన జింబాబ్వే పేసర్ బ్లెస్సింగ్ ముజ్జరబానీని కూడా జట్టు నుంచి తొలగించనున్నారు. ఎందుకంటే, ముజ్జరబానీని తాత్కాలిక ప్రత్యామ్నాయంగా ఎంపిక చేశారు. అతన్ని నిలుపుకోలేరు. స్వదేశానికి తిరిగి వచ్చిన జాకబ్ బెథెల్ స్థానంలో న్యూజిలాండ్ వికెట్ కీపర్ టిమ్ సీఫెర్ట్‌ను ఆర్సీబీ ఎంపిక చేసింది. అయి-ుతే, తాత్కాలిక ప్రత్యామ్నాయంగా ఎంపికైన సీఫెర్ట్‌ను జట్టులో నిలుపుకోలేరు. అందువల్ల, ఆర్సీబీ వచ్చే సీజన్‌కు బ్లెస్సింగ్ ముజారబాని, టిమ్ సీఫెర్ట్‌లను నిలుపుకోలేకపోతుంది.

## ఒక్కసారి కాదు, రెండుసార్లు భారత్‌ను చిత్తుగా ఓడిస్తాం

### పాకిస్తాన్ పేసర్ హారిస్ రవూఫ్ సంచలన ప్రకటన



హారిస్ రవూఫ్ పేరు వినగానే క్రికెట్ ఫ్యాన్స్‌కు గుర్తుకు వచ్చేది ఫాస్ట్ బౌలింగ్‌తో మైదానంలో అతను చేసే హల్చల్. 2025 ఆసియా కప్‌నకు ముందు భారత్, పాకిస్తాన్ మధ్య జరిగే బిగ్ మ్యాచ్ కోసం ప్రపంచం అంతా ఎదురుచూస్తోన్న సమయంలో.. రవూఫ్ సంచలన ప్రకటన చేశాడు. దీంతో భారత్, పాక్ మ్యాచ్ ఉత్సాహాన్ని మరింత హీటెక్కించిందని ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు. మరోవైపు మాత్రం నెటిజన్లు తీవ్రంగా ఈ బౌలర్‌పై మండిపడుతున్నారు. ఇదిలా ఉండగా, సెప్టెంబర్ 14న జరిగే మ్యాచ్‌కు ముందు, పాకిస్తాన్ పేసర్ హారిస్ రవూఫ్ మాటల యుద్ధానికి దిగాడు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఒక వీడియోలో, ఆసియా కప్ సమయంలో భారత్‌పై పాకిస్తాన్ రెండు మ్యాచ్‌లలో (ఒకటి గ్రూప్ దశలో, మరొకటి నాకౌట్ దశలో) ఆడగల అవకాశాల గురించి ఒక అభిమాని రవూఫ్‌ను అడిగాడు. ఏమాత్రం సంకోచించకుండా, అతను " రెండూ మావే, ఇన్షా అల్లాహ్" అని బదులిచ్చాడు. రవూఫ్ స్పందించిన తీరు చూస్తే, భారత్‌తో రెండు మ్యాచ్‌ల్లో తలపడితే మ్యాచ్‌ను సులభంగా గెలుస్తామని అతను భావిస్తున్నాడని స్పష్టంగా తెలుస్తుంది. కానీ చరిత్ర ఎవరికీ అందరికీ తెలిసిందే. గత కొన్ని పెద్ద టోర్నమెంట్లలో, పాకిస్తాన్ పరిస్థితి చాలా దారుణంగా ఉంది. ప్రతి సందర్భంలోనూ జట్టు అవమానానికి గురైంది. ఇటువంటి పరిస్థితిలో, భారతదేశంపై హారిస్ రవూఫ్ ఆత్మవిశ్వాసం కాదు, హారిస్ రవూఫ్ ఆటతీరు ఫలితాన్ని నిర్ణయిస్తుంది. బంగ్లాదేశ్ జట్టుపై ఇటీవల నిరాశపరిచిన సిరీస్ ఓటమి తర్వాత ఈ టోర్నమెంట్‌లోకి పాక్ ప్రవేశిస్తోంది. దీని కారణంగా వారి నైతికత తక్కువగా ఉంది. మరోవైపు, భారత జట్టు శుభ్‌మాన్ గిల్, సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా, జస్‌ప్రీత్ బుమ్రా, కుల్దీప్ యాదవ్ వంటి స్టార్లతో కూడిన బలమైన జట్టుతో వస్తోంది. ఇటువంటి పరిస్థితిలో, టీమ్ ఇండియాను ఓడించడం పాకిస్తాన్‌కు అంత సులభం కాదు. దీని కోసం వారికి మొత్తం జట్టు ఆటగాళ్ల నుంచి 100 శాతం ప్రయత్నాలు అవసరం. 2025 ఆసియా కప్ గ్రూప్ దశలో, భారతదేశం సెప్టెంబర్ 10న ఆతిథ్య యూఏఈతో తన మొదటి మ్యాచ్ ఆడనుంది. ఆ తర్వాత సెప్టెంబర్ 14న భారత్ వర్సెస్ పాకిస్తాన్ జట్లు, సెప్టెంబర్ 19న ఒమన్‌తో తలపడనున్నాయి. ప్రతి గ్రూప్ నుంచి 2 జట్లు సూపర్ 4 కి అర్హత సాధిస్తాయి. కాబట్టి భారత్ వర్సెస్ పాకిస్తాన్ మళ్ళీ ఆడటం చూసే అవకాశం ఉంది. రెండు జట్లు బాగా రాణిస్తే, ఈ రెండు జట్లు సెప్టెంబర్ 28 న జరిగే ఫైనల్లో కూడా ఒకదానితో ఒకటి తలపడవచ్చు. చారిత్రాత్మకంగా ప్రపంచ కప్‌లు, ఆసియా కప్‌లలో పాకిస్తాన్‌పై భారత జట్టు మెరుగైన జట్టుగా నిలిచింది. బహుళ-జాతీయ టోర్నమెంట్లలో చాలా మెరుగైన రికార్డును కలిగి ఉంది. ఆసియా కప్‌లో భారత్ 19 మ్యాచ్‌లలో 10 గెలిచింది. పాకిస్తాన్ 6 గెలిచింది. 3 మ్యాచ్‌లు రద్దు అయ్యాయి. కాబట్టి, ఈసారి బలమైన భారత జట్టును సవాలు చేయడానికి పాకిస్తాన్‌కు ఆత్మవిశ్వాసం కంటే ఎక్కువ ప్రదర్శన అవసరం. గత ఏడాది కాలంగా భారత్ అద్భుతంగా ఆడింది. కాబట్టి, భారత జట్టు పూర్తి విశ్వాసంతో మైదానంలోకి దిగుతుందని గమనించాలి. ఇటీవల వెస్టిండీస్‌తో జరిగిన టీ20 సిరీస్ గెలిచిన తర్వాత పాకిస్తాన్ జట్టు నైతికత చాలా ఎక్కువగా ఉంటుంది. ఇటువంటి పరిస్థితిలో, హారిస్ రౌఫ్ ప్రకటన సరైనదో కాదో మ్యాచ్ తర్వాతే తెలుస్తుంది.

## లేడీ పోలీస్ ఆఫీసర్‌కి ఫుల్ ఫ్యాన్ ఫాలోయింగ్



జైపూర్ క్రీడాకారులు క్రీడా పోటీలలో నిరంతరం బంగారు పతకాలు సాధిస్తున్నారు. జైపూర్‌కు చెందిన కచ్నార్ చౌదరి రీసెంట్‌గా చెన్నైలో జరుగుతున్న సీనియర్ నేషనల్ ఇంటర్ స్టేట్ ఛాంపియన్‌షిప్‌లో 15.75 మీటర్ల దూరంతో షాట్‌పుట్‌లో బంగారు పతకాన్ని గెలుచుకుంది. అంతకుముందు ఆమె రాష్ట్ర ఛాంపియన్‌షిప్‌లో 14.98 మీటర్లతో స్వర్ణం గెలుచుకుంది. సీనియర్ నేషనల్ ఇంటర్ స్టేట్ ఛాంపియన్‌షిప్‌లో ఆమె ఆట మరింత మెరుగుపడింది. అయితే, ఆమె ఇంకా తన అత్యుత్తమ ప్రతిభను సాధించలేకపోయింది. ఇది ఆమెను ఒలింపిక్స్ రేసులో ఉంచుతుంది. కాచ్నార్ కాకుండా రాజస్థాన్‌కు చెందిన నలుగురు క్రీడాకారులు సీనియర్ నేషనల్ ఇంటర్ స్టేట్ ఛాంపియన్‌షిప్‌లో టాప్-10లో చోటు దక్కించుకున్నారు. అమెరికాలో జరిగిన ప్రపంచ పోలీస్ క్రీడలలో, కచ్నార్ చౌదరి షాట్‌పుట్‌లో 14.98 మీటర్లతో స్వర్ణం , డిస్కస్ త్రోలో రజత పతకాన్ని గెలుచుకున్నారు. రాష్ట్ర అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌లో కచ్నార్ 18.41 మీటర్ల జాతీయ రికార్డు కంటే కేవలం 3.5 మీటర్ల వెనుకబడి బంగారు పతకాన్ని కూడా గెలుచుకుంది. కచ్నార్ వరుసగా రెండుసార్లు ప్రపంచ పోలీస్ క్రీడలలో పతకాలు సాధించింది. ప్రపంచ పోలీస్ క్రీడల్లో 70 దేశాల నుండి క్రీడాకారులు పాల్గొన్నారు. దీనితో పాటు అమెరికాలోని అలబామాలోని బర్మింగ్‌హామ్‌లో జరిగిన ప్రపంచ పోలీస్ , ఫైర్ గేమ్స్‌లో కచ్నార్ చౌదరి బంగారు పతకం గెలుచుకున్నారు. కచ్నార్ చౌదరి తన షాట్‌పుట్ ఆటను 9 సంవత్సరాల క్రితం ప్రారంభించారు, అప్పటి నుండి ఆమె అనేక పోటీలలో బంగారు , వెండి పతకాలను గెలుచుకుంది. కచ్నార్ చౌదరి తండ్రి పరేష్ చౌదరి కూడా షాట్‌పుట్ , డిస్కస్ త్రోయర్. చెన్నైలో జరిగిన సీనియర్ నేషనల్ ఇంటర్ స్టేట్ ఛాంపియన్‌షిప్‌లో మహిళల షాట్‌పుట్ ఈవెంట్‌లో సీనియర్ విభాగంలో కచ్నార్ చౌదరికి ఇది మొదటి బంగారు పతకం. ఈ పోటీలో ఆమె తన రెండవ ప్రయత్నంలో 15.41 మీటర్లు నాల్గవ ప్రయత్నంలో 15.75 మీటర్ల దూరం ప్రయాణించి బంగారు పతకాన్ని గెలుచుకుంది. ఆమె ముంబైలోని రిలయన్స్ స్పోర్ట్స్ ఫౌండేషన్‌లో ప్రాక్టీస్ చేస్తోంది. కచ్నార్ చౌదరికి 19 సంవత్సరాల వయసులో రైల్వేస్‌లో ఉద్యోగం వచ్చింది. దీని తర్వాత ఆమె రాజస్థాన్ పోలీస్‌లో చేరింది. ప్రస్తుతం ఆమె రాజస్థాన్ పోలీస్‌లో సబ్-ఇన్‌స్పెక్టర్‌గా ఉన్నారు. భారతదేశంలో వివిధ దేశాలలో జరిగిన పోలీస్ గేమ్స్ వంటి అనేక పోటీలలో ఆమె అనేక పతకాలు గెలుచుకుంది. కచ్నార్ చౌదరి ఆల్ ఇండియా పోలీస్ గేమ్స్‌లో కూడా బంగారు పతకం గెలుచుకున్నారు. వివిధ పోటీలలో నిరంతరం పతకాలు సాధించడం ద్వారా, కచ్నార్ రాజస్థాన్ పోలీస్ పేరును ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిస్తోంది. ఆమెను అనేకసార్లు సత్కరించారు. క్రీడలతో పాటు, కచ్నార్ చౌదరి చదువులో కూడా టాపర్‌గా నిలిచింది. ఆమె 12వ తరగతిలో 90% మార్కులు సాధించి బిఎ, ఎంఎ (ఇంగ్లీష్)లో ఫస్ట్ డివిజన్ సాధించింది. ప్రస్తుతం కచ్నార్ ఎల్‌ఎల్‌బి చదువుతోంది. క్రీడలను చదువుతో సమతుల్యం చేసుకోవడం చాలా కష్టమని కచ్నార్ చౌదరి అంటున్నారు. క్రీడలు , చదువు రెండింటిలోనూ విజయం సాధించాలంటే నిరంతరం కష్టపడి పనిచేయాలి. 1999 మే 17న చురు జిల్లాలోని సుజన్‌గఢ్ పట్టణంలో జన్మించారు. కచ్నార్ చౌదరి తల్లి అనితా సింగ్ తండ్రి పరేష్ చౌదరి రాజస్థాన్ విద్యా శాఖలో పనిచేస్తున్నారు. కచ్నార్‌కు ఇన్‌స్టాగ్రామ్‌లో 1.76 లక్షల మంది, యూట్యూబ్‌లో 1 లక్ష మంది. ఫేస్‌బుక్‌లో 3.09 లక్షల మంది ఫాలోవర్లు ఉన్నారు. తన తొలి అంతర్జాతీయ క్రీడను 19 సంవత్సరాల వయసులో ఆడింది, అక్కడ ఆమె రాజస్థాన్ నుండి షాట్ పుట్‌లో అతి పిన్న వయస్కురాలైన అథ్లెట్. కచ్నర్ తన షాట్ పుట్ ఆట కోసం వివిధ ప్రదేశాలలో శిక్షణ పొందింది. ఆమె జైపూర్‌లోని సవాయ్ మాన్సింగ్ స్టేడియంలో ద్రోణాచార్య అవార్డు గ్రహీత కోచ్ వీరేంద్ర పూనియాతో కలిసి చాలా కాలం పాటు ప్రాక్టీస్ చేసింది. కచ్నర్ చౌదరి ఇప్పటివరకు 2024లో ఇంటర్-స్టేట్ నేషనల్‌లో షాట్‌పుట్‌లో 16.76 మీటర్లు చేసింది, ఇది ఆమె వ్యక్తిగత ఉత్తమ ప్రదర్శన. 18 సంవత్సరాల వయస్సు నుండి, కచ్నర్ చౌదరి అనేక టోర్నమెంట్లలో బంగారు పతకాలు గెలుచుకుంది. ఆమె ప్రపంచ విశ్వవిద్యాలయ క్రీడలు , ఓపెన్ నేషనల్ గేమ్స్‌లో బంగారు , వెండి పతకాలు గెలుచుకుంది. 2016లో జరిగిన జూనియర్ నేషనల్ యూత్ నేషనల్‌లో కచ్నర్ బంగారు పతకాలు గెలుచుకుంది. 2018లో గౌహతిలో జరిగిన జాతీయ అంతర్-రాష్ట్ర అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో రజత పతకం గెలుచుకుంది. ఆమె 2019లో దక్షిణాసియా క్రీడలలో కాంస్య పతకాన్ని, 32వ జాతీయ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో బంగారు పతకాన్ని గెలుచుకుంది. ఇది కాకుండా, కచ్నార్ అనేక ఓపెన్ టోర్నమెంట్లలో బంగారు , వెండి పతకాలను గెలుచుకున్నాడు.



# జీ స్టూడియోకు చిరు చిత్రం డిజిటల్ రైట్స్

అనిల్ రావిపూడి చివరిగా చేసిన సంక్రాంతికి వస్తున్నాం సినిమా ఎంత పెద్ద హిట్ అయిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఏకంగా 300 కోట్లు- కలెక్ట్ చేసి, ఫ్యామిలీ సినిమా సత్తా ఏంటో చాటింది. నామ్ థియేటర్ హక్కులను జీ స్టూడియోస్ సంస్థ భారీగానే దక్కించుకొని, గట్టిగానే లాభపడింది. ఇక ఇప్పుడు చిరంజీవి-అనిల్ రావిపూడి సినిమా విషయంలో కూడా హక్కులు జీ స్టూడియోస్ దక్కించుకున్నట్టు- తెలుస్తోంది. ఈ సినిమాకు మన శంకర వరప్రసాద్ గారు పండగకి వస్తున్నారు అనే టైటిల్‌ను అనిల్ రావిపూడి ఫిక్స్ చేశాడు. జీ స్టూడియోస్ సంస్థ డిజిటల్ రైట్స్‌తో పాటు- శాటిలైట్ రైట్స్‌ను కూడా ఫ్యాన్సీ ప్రైస్‌కి దక్కించుకునే ప్రయత్నం చేస్తున్నట్లు- సమాచారం. దాదాపుగా డీల్ క్లోజ్ అయినట్లేనని, చిరంజీవి-అనిల్ రావిపూడి కెరీర్‌లోనే అత్యధిక డబ్బులు రాబట్టిన ఓటీటీ- డీల్‌గా ఇది నిలిచే అవకాశం ఉందని తెలుస్తోంది.ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, జీ స్టూడియోస్ సంస్థ ఈ సినిమాకు సంబంధించిన హిందీ డిజిటల్ రైట్స్‌ను అమెజాన్ ప్రైమ్‌కు అమ్మేసింది. అయితే, సౌత్ శాటిలైట్, డిజిటల్ రైట్స్‌ను మాత్రం తన దగ్గరే ఉంచుకుంది. నిజానికి, నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ సంస్థలు ఈ సినిమా రైట్స్ దక్కించుకునే ప్రయత్నం చేశాయి. అయితే, అనిల్ రావిపూడితో ప్రస్తుతం షోస్ కూడా చేస్తున్న జీ స్టూడియోస్ సంస్థ ఫైనల్‌గా డీల్ క్రాక్ చేసింది. ఇప్పటికే ఇండస్ట్రీ సమ్మె పూర్తికావడంతో, సెప్టెంబర్‌లో కొత్త షెడ్యూల్ ప్రారంభం కానుంది. ఈ సినిమాను వచ్చే సంక్రాంతికి బరిలోకి దించబోతున్నారు. నయనతార హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాకు బీమ్స్ సంగీతం అందిస్తున్నాడు.




# యధావిధిగా 5న విడుదలవుతున్న ఘాటి

క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో అనుష్క, విక్రమ్ ప్రభు కీలక పాత్రల్లో నటిస్తున్న యాక్షన్ క్రైమ్ డ్రామా 'ఘాటీ-'. సెప్టెంబరు 5న ఈ మూవీ విడుదల కానుంది. ఇదే రోజున రావాల్సిన 'మిరాయ్' వాయిదా పడటం అనుష్క సినిమాకు కలిసొచ్చే అంశం. ఎక్కువ థియేటర్లు దొరికే అవకాశం ఉంది. అదే సమయంలో తమిళం నుంచి వస్తున్న శివకార్తికేయన్ 'మదరాశి' పైనా మంచి అంచనాలే ఉన్నాయి. ఏఆర్ మురుగదాస్ దర్శకత్వంలో ఈ చిత్రం రూపొందుతోంది. ప్రస్తుతం ఈ సినిమాలకే కాదు, దసరా కానుకగా రాబోతున్న చిత్రాల పైనా సమ్మె ప్రభావం పడినట్లు- తెలుస్తోంది. పవన్‌కల్యాణ్ కథానాయకుడి సుజీత్ దర్శకత్వంలో రూపొందుతున్న గ్యాంగ్‌స్టర్ డ్రామా 'ఓజీ'. డీవీవీ ఎంటర్-టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న ఈ మూవీని సెప్టెంబరు 25న విడుదల చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఇటీ-వల ఈ సినిమా విడుదల తేదీ విషయంలో కాస్త గందరగోళం నెలకొంది. ఇంకో నాలుగైదు రోజుల షూటింగ్, అది కూడా ప్యాచ్ వర్క్ మిగిలిఉందని టాక్ వినిపించింది. ఈక్రమంలో సినిమా విడుదల వాయిదా పడే అవకాశం ఉందన్నారు. కానీ, 'సువ్వి.. సువ్వి' సాంగ్ ప్రకటిస్తూ విడుదల తేదీలో ఎలాంటి మార్పూ లేదని చిత్ర బృందం స్పష్టం చేసింది. ఇంకా నెల రోజులే సమయం ఉండటంతో వీలైనంత త్వరగా ప్రమోషన్స్ మొదలు పెట్టాలని పవన్ అభిమానులు కోరుతున్నారు. బాలకృష్ణ కథానాయకుడిగా నటిస్తున్న 'అఖండ2: తాండవం' కూడా సెప్టెంబరు 25నే విడుదల కావాల్సిఉంది. ఈ విషయాన్ని కూడా చిత్ర బృందం ప్రకటించింది. ఇటీవల చోటుచేసుకున్న పరిస్థితుల వల్ల విడుదల తేదీపై స్పష్టమైన నిర్ణయం తీసుకోలేకపోతున్నారు. త్వరలోనే దీనికి సంబంధించిన స్పష్టత వచ్చే అవకాశం ఉంది. దసరా సీజన్ తప్పితే, 'అఖండ' వచ్చిన డిసెంబరులోనే 'అఖండ2' కూడా వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే బాలకృష్ణ డబ్బింగ్ కూడా పూర్తి చేశారు. పోస్ట్ ప్రొడక్షన్ పనులకు ఇంకాస్త సమయం పట్టే అవకాశం ఉందని టాక్.

# వెంకటేశ్‌తో మరో సినిమాకు వివి వినాయక్ యత్నం

టాలీవుడ్ సీనియర్ హీరో వెంకటేష్, తన తదుపరి సినిమాల ఎంపికలో చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు. 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో వచ్చిన విజయాన్ని కొనసాగించాలని భావిస్తున్న వెంకీ, ఎంతో ఆలోచించి తన తదుపరి ప్రాజెక్ట్‌ను మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో చేస్తున్నాడు. వెంకటేష్ – త్రివిక్రమ్ కాంబినేషన్‌లో రూపొందబోతున్న ఈ సినిమా పూజా కార్యక్రమాలతో ఇప్పటికే ప్రారంభమైంది. సెప్టెంబర్ నుంచి షూటింగ్ ప్రారంభం కానుందని సమాచారం. త్రివిక్రమ్ దర్శకత్వంలో వెంకీ చేస్తున్న తొలి సినిమా ఇదే కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇకపోతే త్రివిక్రమ్ సినిమా మాత్రమే కాకుండా, వెంకటేష్ ప్రస్తుతం ఇతర దర్శకులతో కూడా చర్చలు జరుపు తున్నారు. కొత్త కథలు వింటూ, తదుపరి ప్రాజెక్టుల కోసం పునరాలోచన చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఓ ఆసక్తికరమైన వార్త ఫిల్మ్ నగర్‌లో చక్కర్లు కొడుతోంది. గతంలో వెంకటేష్‌తో 'లక్ష్మి' అనే బ్లాక్‌బస్టర్ సినిమాను తెరకెక్కించిన వి.వి. వినాయక్, మళ్లీ వెంకీ కోసం ఓ మాస్ ఎంటర్‌టైనర్ స్క్రిప్ట్ రాయిస్తున్నట్లు- సమాచారం. త్వరలోనే ఆయన వెంకటేష్‌ను కలవాలని, కథ చెప్పాలని చూస్తున్నట్లు- ఇండస్ట్రీ వర్గాల్లో టాక్. 2006లో వచ్చిన 'లక్ష్మి' చిత్రం వెంకటేష్ కెరీర్‌లో ఓ మైలురాయిగా నిలిచింది. అప్పట్లో వీరిద్దరి కాంబినేషన్ మరోసారి రిపీట్ కానుందని వార్తలు వచ్చినా, ఆ ప్రాజెక్ట్ ఆగిపోయింది. ఇప్పుడు 19 ఏళ్ల గ్యాప్ తర్వాత, మళ్లీ అదే కాంబినేషన్ తెరపైకి వస్తుందన్న వార్తలు అభిమానుల్లో ఆసక్తిని కలిగిస్తున్నాయి. పైగా ఇది కూడా మాస్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ జానర్‌లో ఉండనున్నట్టు- సమాచారం. 'ఇంటెలిజెంట్' వంటి సినిమా బాక్సాఫీస్ వద్ద నిరాశపరిచిన తర్వాత వినాయక్ కొంతకాలం గ్యాప్ తీసుకున్నారు. హిందీలో 'ఛత్రపతి' రీమేక్ చేసినా, అది కూడా మిశ్రమ స్పందనే పొందింది. దాంతో కాస్త గ్యాప్ ఇచ్చాడు. ఇక ఇప్పుడు వెంకటేష్‌తో కాంబినేషన్ కుదిరితే, వినాయక్ తిరిగి హిట్ ట్రాక్‌లోకి వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు.





# మిరాయ్ సినిమా మరో వారం వాయిదా

హనుమాన్ సినిమాతో ఫ్యాన్ ఇండియా క్రేజ్ సంపాదించుకున్న తేజా, ఇప్పుడు మిరాయ్ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నాడు. కార్తీక్ ఘట్టమనేని డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై విశ్వప్రసాద్ అత్యంత ప్రతిష్మాత్మకంగా నిర్మిస్తున్నారు. నిజానికి, ఈ సినిమా సెప్టెంబర్ 5వ తేదీన ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉంది, కానీ ఈ సినిమా ఒక వారం వాయిదా పడే అవకాశం ఉందని అంటున్నారు. ఇంకా అధికారిక సమాచారం రాలేదు, కానీ సెప్టెంబర్ 12వ తేదీన సినిమా రిలీజ్ చేయబోతున్నారు. ఈ విషయాన్ని 28వ తేదీన రిలీజ్ చేయబోతున్న ట్రైలర్‌తో పాటు- ప్రకటించనున్నారు. ఈ సినిమా పూర్తిగా కంప్యూటర్ గ్రాఫిక్స్ బేస్డ్ సినిమా. సినిమాలో సింహభాగం కంప్యూటర్ గ్రాఫిక్స్‌పై ఆధారపడి ఉంటుంది. ఈ నేపథ్యంలో, ఈ సినిమా కంప్యూటర్ గ్రాఫిక్స్ అవుట్‌పుట్ సెప్టెంబర్ 1వ తేదీ నాటికి రెడీ అవుతుందని అంచనా వేసినప్పటికీ, ఒకవేళ వాటిలో ఏమైనా కరెక్షన్స్ చేయాల్సి వస్తే, అప్పటికప్పుడు చేసి 5వ తేదీ లోపు రిలీజ్ చేయడం కష్టం కాబట్టి, కాస్త సమయం తీసుకునేందుకు సెప్టెంబర్ 12వ తేదీన ఫిక్స్ చేసుకున్నట్లు సమాచారం.



## పరమ్ సుందరి...విమర్శలకు జాన్వీ చెక్ పెట్టిందలా!

సిద్దార్థ్ మల్హోత్రా-జాన్వీ కపూర్ జంటగా తుషార్ జలోటా దర్శకత్వంలో 'పరమ్ సుందరి' చిత్రం అన్ని పనులు పూర్తి చేసుకుని రిలీజ్ కు రెడీ అవుతోంది. మరికొన్ని గంటల్లోనే చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులో జాన్వీ కపూర్ మలయాళి యవతి పాత్రలో మెప్పించబోతుంది. దీక్షా పట్టా సుందరై దామోదరం పిళ్లై పాత్రలో జాన్వీ కనిపించనుంది. అయితే జాన్వీ కపూర్ ఇలా మలయాళ యువతి పాత్రలో నటించడంపై విమర్శలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఓ హిందీ నటి మాప్రాంతానికి చెందిన అమ్మాయి పాత్రలో నటించడం ఏంటని మాలీవుడ్ నుంచి కొంత వ్యతిరేకత వ్యక్తమవుతుంది. దీనిలో భాగంగా కొంతమంది మాలీవుడ్ నటీమణులు జాన్వీని విమర్శించారు. ఆ పాత్రలో నటించే అవకాశం తుషార్ తమకు ఇవ్వకుండా హిందీ యువతికి ఇవ్వడం ఏంటని సోషల్ మీడియా వేదికగా ప్రశ్నించారు. జాన్వీకంటే గొప్పగా తాము నటించగలమని..ఆ పాత్ర తమతోనే సాధ్యమవుతుందని ధీమా వ్యక్తం చేసారు. జాన్వీ లాంటి పెద్ద కుటుంబం నుంచి వచ్చిన నటీమణులు వల్ల తమ లాంటి వారికి అవకాశం రావడం లేదని ఆవేదన చెందారు. మొత్తంగా ఈ సినారే లో జాన్వీ ఎక్కువగా హైలైట్ అయింది. తాజాగా ఈ విమర్శలకు జాన్వీ తెలివిగా ఫుల్ స్టాప్ పెట్టే ప్రయత్నం చేసింది. పరమ్ సుందరి తాను కేవలం కేరళ యువతి పాత్రలో మాత్రమే కాకుండా తమిళ యువతిగాను కనిపిస్తానంది. తన మూలాలు కేరళలో లేవని...తనది కానీ, తన తల్లి శ్రీదేవి గాను మలయాళీలు కాదంది. కానీ అక్కడ సంస్కృతి, సంప్రదాయాలు తానుప్పుడూ గౌరవిస్తానని...అక్కడ వాతావరణం....క్రమశిక్షణ ఎంతో గొప్పగా ఉంటుందన్నారు. ఆ ప్రాంతానికి చెందిన అమ్మాయి పాత్రలో తాను నటించడం ఓ అదృష్టంగా పెర్కొంది.

Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. **98660 19778, 89789 60131**

# భూభారతి దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలి

● హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**సాయం పేట ఆగస్టు26( సమయం న్యూస్) :** శాయంపేట తహసీల్దార్ కార్యాలయంలో భూభారతి దరఖాస్తుల పరిష్కార ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్ హనుమకొండ: మండలంలోని వివిధ గ్రామాలలో భూ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన భూభారతి దరఖాస్తులను వేగవంతంగా పరిష్కార చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా శాయంపేట మండల తహసీల్దార్ జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలను స్థానిక తహసిల్దార్ సత్యనారాయణ, ఇతర అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మండల వ్యాప్తంగా భూభారతి దరఖాస్తులు ఎన్ని వచ్చాయని, అందులో ఎన్నిటిని ఆమోదించారని, ఎన్ని దరఖాస్తులు తిరస్కరణ అయ్యాయని తహసీల్దార్, అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వచ్చిన దరఖాస్తులలో ఏ ఏ కారణాల చేత తిరస్కరణ అయ్యాయని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. తిరస్కరణ అయిన దరఖాస్తులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో వచ్చిన దరఖాస్తులపై విచారణ చేయాలని, ఏయే ఆధారాలతో భూమిపై ఉన్నారనే వివరాలను విచారించాలన్నారు. భూభారతి దరఖాస్తుల పరిష్కార చర్యలను మరింత వేగవంతం చేయాలని, ప్రతిరోజు పురోగతి ఉండాలన్నారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బందితో మాట్లాడి వారు నిర్వర్తిస్తున్న విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసిల్దార్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.





# అంగన్వాడీ కేంద్రాలలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

- అంగన్వాడీ కేంద్రాలలో విద్యార్థుల సంఖ్య పెరగాలి
- లోప పోషణ కలిగిన పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి
- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**హన్మకొండ ఆగస్టు26( సమయం న్యూస్). :** హనుమకొండ జిల్లా కలెక్టరేట్లో అంగన్వాడీ కేంద్రాలలో అభివృద్ధి పనుల పురోగతి, చిన్నారుల విద్య ఆరోగ్యం పై అధికారులతో సమీక్షహనుమకొండ : అంగన్వాడీ కేంద్రాలలో మౌలిక వసతుల కల్పనకు చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు.మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల పురోగతి, ప్రస్తుత స్థితిగతులపై మహిళా శిశు సంక్షేమ, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంగన్వాడీ కేంద్రాలలో చేపట్టిన తాగునీరు, విద్యుత్, టాయిలెట్స్, తదితర పనుల గురించిన వివరాలను పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలలో మౌలిక వసతుల కల్పనకు పనులు మంజూరై ఇంకా మొదలు పెట్టని కేంద్రాలలో వెంటనే పనులు ప్రారంభించాలన్నారు. ఈజీఎస్ పథకం కింద కొత్త భవనాల నిర్మాణాలు మొదలుపెట్టనిచోట్ల వెంటనే పనులు మొదలు పెట్టాలన్నారు. వరద నష్టం కారణంగా అంగన్వాడి కేంద్రాల భవన మరమ్మత్తు పనులు మంజూరైన కేంద్రాలలో పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. అనంతరం మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి జయంతి, సీడీపీవోలు, అంగన్వాడీ సూపర్ వైజర్లతో అంగన్వాడీ కేంద్రాల్లో ఉన్న విద్యార్థులు, ఆయా సెక్టార్ల పరిధిలో ప్రయివేట్ పాఠశాలల్లో ప్రీ స్కూల్ చదువుతున్న విద్యార్థులు, అంగన్వాడీ కేంద్రాల పరిధిలో ఉండే చిన్నారులకు ఆరోగ్య సమస్యలు ఉన్న చిన్నారులు బరువు పెరగడానికి ఎలాంటి సదుపాయాలను కల్పిస్తున్నారు, తదితర వివరాలను డిడబ్ల్యువో, సిడిపిఓలు, అంగన్వాడి సూపర్వైజర్ లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలకు సంబంధించిన మూడు నెలల పూర్తి సమాచారంపై నివేదికను అందించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో అందిస్తున్న సేవల రికార్డుల నిర్వహణ సరిగ్గా నిర్వహించాలన్నారు. కమ్యూనిటీ బేస్డ్ ఈవెంట్స్ నిర్వహించాలన్నారు. ఈసీసీ ఈ విధానంలో సిలబస్, టైం టేబుల్ ను అంగన్వాడీ టీచర్లు తప్పనిసరిగా పాటించాలన్నారు. ప్రతినెల సామ్, మామ్ పరీక్షలు నిర్వహించాలన్నారు. బాలింతలకు ఆరు నెలల వరకు ఐరన్ పోలిక్ మాత్రాలను అంగన్వాడీ కేంద్రాల ద్వారా తప్పనిసరిగా అందించాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలని, అంగన్వాడి కేంద్రాల పనితీరును తెలియజేసే విధంగా గ్రేడింగ్ ఇవ్వాలన్నారు. లోప పోషణ కలిగిన పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పేర్కొన్నారు. పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్స్ తో వైద్య సేవలను అందించాలన్నారు. అంగన్వాడీ టీచర్ల ద్వారా ప్రీ స్కూల్ చిన్నారుల అభివృద్ధి పరిశీలన చేయాలని తెలియజేశారు. ఈ సమావేశంలో సిడిపిఓలు విశ్వజా, స్వాతి, స్వరూప, పోషన్ అభియాన్ అధికారులు, సిబ్బంది, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు పాల్గొన్నారు.



# విద్యార్థులు సృజనాత్మకంగా ఎదిగేందుకు కృషి చేయాలి

● జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయ శంకర్ భూపాల పల్లి ఆగస్టు26( సమయం న్యూస్).**

విద్యార్థులు ఆరోగ్యవంతంగా, ఉత్సాహభరితంగా, విద్యలో సృజనాత్మకంగా ముందుకు సాగేందుకు అందరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.

వసతి గృహాల విద్యార్థుల సంక్షేమం, సౌకర్యాల కల్పన పట్ల ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.సోమవారం నుండి ప్రత్యేక అధికారులు, పోలీస్, క్లస్టర్ అధికారులు వసతి గృహాలను తనిఖీ చేస్తూ వసతి గృహల్లో మెనూ అమలు, సౌకర్యాలను పరిశీలిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక, పోలీస్ అధికారులు విద్యార్థులతో కలిసి అల్పాహారం, మధ్యాహ్న భోజనం చేస్తూ విద్యార్థుల సమస్యలు, ఇబ్బందులను అడిగి తెలుసుకుంటున్నారని తెలిపారు.

ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ విద్యార్థులు మీరు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా నిర్భయంగా అధికారులకు తెలియజేయాలని సూచించారు. మీ సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. విద్యార్థులలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించి, వారి విద్యాభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. ఉపాధ్యాయులు, వార్డెన్లు విద్యార్థులతో స్నేహితుల వలే ఉండాలని, వారిపై కాఠిన్యం చూపిస్తే కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా అవసరమైతే పోలీస్ కేసులు నమోదుతో పాటు శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పేద విద్యార్థుల సంక్షేమానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నామని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ దీన్ని గమనించి, బాధ్యత తో విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. పిల్లలను మన పిల్లల వలే చూడాలని వారు ఏదేని సమస్య ఎదుర్కొంటున్నా సఖ్యతతో పరిష్కరించాలని అపుడే విద్యార్థులు ఎలాంటి భయం లేకుండా చక్కగా చదువుకోవడానికి ప్రశాంత వాతావరణం కల్పించినట్లు అవుతుందని తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులనే పూజిద్దాం.



**జనగాం ఆగస్టు 26( సమయం న్యూస్). :** వివిధ రంగులతో, విష రసాయనాలతో తయారు చేసిన వినాయక ప్రతిమలు జలజీవ రాశులకు కలిగిస్తున్నందున భక్తులు వినాయక చవితి పండుగ మట్టి ప్రతిమలను పూజకు వినియోగించి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ కోరారు.మంగళవారం పట్టణంలోని నెహ్రూ చౌక్ వద్ద మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సరఫరా చేసిన మట్టి విగ్రహాలను మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ భక్తులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ... పర్యావరణ హితం కోరేందుకు వివిధ ఆకర్షణీయమైన రంగులతో తయారు చేసిన వినాయక ప్రతిమలు పూజలకు వినియోగించరాదని తద్వారా పర్యావరణ పరిరక్షణకు నష్టం వాటిల్లుతుందని రంగు రంగుల విగ్రహాలు నిమజ్జనంలో విష రసాయనాలు వెదజల్లడం ద్వారా జల కాలుష్యాన్ని పెంచుతాయని, తద్వారా జల జీవరాశులు అంతరించిపోతాయి అన్నారు.మట్టి ప్రతిమ లను పూజించి సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షిస్తూ పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరం భాగస్వాములమవుదామన్నారు.కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డ్ 2025 కోసం MEO ల ద్వారా ప్రతిపాదనలు ఆహ్వానం

● జిల్లా విద్యాశాఖాధికారి డా. ఏ. రవీందర్ రెడ్డి

**మహబూబాబాద్, ఆగస్ట్.26( సమయం న్యూస్). :** మహబూబాబాద్ జిల్లా నుండి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక నిమిత్తం ఆసక్తి గల ప్రభుత్వ, జిల్లా పరిషత్, ఆదర్శ, కె.జి.బి.వి మరియు ఎయిడెడ్ పాఠశాలల్లో పని చేస్తున్న ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుల ప్రతి పాదనలు మండల విద్యాశాఖాధికారి ద్వారా కోరబడుచున్నవని మరియు అట్టి ప్రతి పాదనలు తగిన డాకుమెంట్స్ తో తేది:29.08.2025 సాయంత్రం 4.00 ల లోపు (02) ప్రతులు సమర్పించవలెనని మండల విద్యాశాఖాధికారి ప్రతిపాదనలతో పాటు వారిపై ఎలాంటి క్రమశిక్షణ చర్యలు పెండింగ్ లో లేవని, ఎలాంటి పెండింగ్ కోర్ట్ కేసులు లేవని ధృవీకరించి జిల్లా విద్యాశాఖా కార్యాలయం లో సమర్పించగలరని జిల్లా విద్యాశాఖాధికారి డా. ఏ. రవీందర్ రెడ్డి నేడు ఒక ప్రకటనలో తెలిపారు.

# మట్టి వినాయకులను పూజిద్దాం పర్యావరణాన్ని రక్షించుకుందాం

● వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్





**హన్మకొండ ఆగస్టు 26( సమయం న్యూస్) :** పర్యావరణ పరిరక్షణ కోసం పూజించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సిబ్బందికి సూచించారు. వినాయక చవితి పండుగ సందర్భంగా మట్టితో చేసిన గణపతి విగ్రహాలను వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా సిబ్బందికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషన్ మాట్లాడుతూ రసాయనలతోని తయారుచేసిన గణేష్ విగ్రహాల ద్వారా వాతావరణం కాలుష్యం అవడంతోపాటు ఆరోగ్య సమస్యలు కూడా తలెత్తే అవకాశం ఉందని. రాబోవు తరాల వారికి స్వచ్ఛమైన వాతావరణ అందించేందుకుగాను మనవ ప్రతి ఒక్కరూ మట్టి వినాయకుడిని ఏర్పాటు చేసి పూజలు చేద్దామని తెలపడంతో పాటు పోలీస్ కమిషనర్ సిబ్బందికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ డిసిపి అంకిత్ కుమార్, అదనపు డీసీపీలు ప్రభాకర్ రావు తో పాటు ఏసీపీలు జితేందర్ రెడ్డి, వెంకటేష్, నాగయ్య, సురేంద్ర, ఆర్ఐలు సతీష్ ,శ్రీధర్ ,స్వర్జన్ రాజు ఆర్ఎస్ఐ శ్రవణ్ తో పాటు పరిపాలన విభాగం సిబ్బంది ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.